RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ | 05 నవంబర్ 2025 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:131

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

వార్తా 2 లో




## శ్రీనగర్ కాలనీలో మంత్రి శ్రీధర్ బాబు ఎన్నికల ప్రచారం





హైదరాబాద్ మంగళవారం శ్రీనగర్ కాలనీ లోని జీహెచ్ఎంసీ పార్క్ లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఇతర ముఖ్య నేతలతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించారు. హైదరాబాద్ మహా నగరాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులు, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. రాబోయే రోజుల్లో నగరంలో మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా రవాణా వ్యవస్థ బలోపేతానికి అమలు చేయబోయే భవిష్యత్తు ప్రణాళికలను ఓటర్లకు వివరించారు. అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్, బీజేపీ మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు.ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి... నిరంతరం జూబ్లీహిల్స్ ఓటర్లకు అందుబాటులో ఉండే నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## మీనాక్షి నటరాజన్ తో కలిసి డోర్ టూ డోర్ ప్రచారం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా యూసుఫ్ గూడా డివిజన్ లోని ఐలంకాలని లో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో కలిసి డోర్ టూ డోర్ ప్రచారం చేస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్..
డోర్ టూ డోర్ ప్రచారం లో భాగంగా ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి ప్రజలకు వివరిస్తున్న ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,మంత్రి పొన్నం ప్రభాకర్.
నవీన్ యాదవ్ విద్యావంతుడు స్థానికుడు నిత్యం ప్రజల్లో ఉండే మనిషి జూబ్లీహిల్స్ అభివృద్ధికి పని చేస్తారని నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరిన ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ ,మంత్రి పొన్నం ప్రభాకర్
మహిళలను , వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్న మీనాక్షి నటరాజన్, మంత్రి పొన్నం ప్రభాకర్

## మంచి విద్యావంతులు, సంస్కారవంతులు రాజకీయాల్లోకి రావాలి

## బాధ్యతతో పాలన చేసే వారు ముందుకు రావాలి

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు . ఎన్. రాంచందర్ రావు



**ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ నవంబర్ 4 మంచి విద్యావంతులు, సంస్కారవంతులు రాజకీయాల్లోకి రావాలి. బాధ్యతతో పాలన చేసే వారు ముందుకు రావాలి. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపు నిచ్చారు . గారు ఎర్రగడ్డ డివిజన్‌లోని కల్పతరువు రెసిడెన్సీ క్లబ్ హౌస్, మల్టీపర్పస్ హాల్ లో సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు బుల్లెట్ కంటే శక్తివంతమైనది ౹ అందరూ ఓటు హక్కును వినియోగించాలి. ఎర్రగడ్డలో రెసిడెన్షియల్ కాలనీ మధ్యలో ప్రైవేట్ స్మశానం ఏర్పాటు చేయడం పూర్తిగా అవివేకపూరితమైన మరియు అమానుష చర్య.ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇలాంటి పనులు చేయడం ప్రజల భావోద్వేగాలను దుర్వినియోగం చేయడమే. మిలిటరీ భూముల మీద కూడా దృష్టి పెట్టకుండా అనుమతులు ఇవ్వడం తీవ్రమైన తప్పు.హైదరాబాద్ అభివృద్ధికి పునాదులు వాజ్పేయి గారు నేతృత్వంలోని %చీణూ% ప్రభుత్వం, అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సహకారంతో వేసారు. గచ్చిబౌలి స్టేడియం, సైబర్ సిటీ వంటి ప్రాజెక్టులు అప్పటి విజన్ ఫలితం.తరువాతి ప్రభుత్వాలు దాన్ని కొనసాగించినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వాలు ఆ క్రెడిట్ మొత్తం తమదేనని చెప్పడం తప్పుడు భావన.ఎర్రగడ్డ సహా అనేక కాలనీలు, బస్తీల్లో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, మాన్‌హోల్స్, స్ట్రీట్ లైట్స్ వంటి ప్రాథమిక సదుపాయాలు లేకుండా దారుణ స్థితిలో ఉన్నాయి. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాలు పడితే ఫ్లడింగ్, మాన్‌హోల్ మూతలు లేకపోవడం, దుర్వాసన వంటి సమస్యలు ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పుగా మారాయి.మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్లు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సమస్యలను పట్టించుకోకపోవడం విచారకరం.రాత్రి 9:30 తర్వాత లౌడ్ మ్యూజిక్, డీజే వంటి కార్యక్రమాలు నిషేధం ఉన్నప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో ఆ నియమాలు అమలు కావడం లేదు.పోలీసు శాఖ మరియు స్థానిక ప్రజాప్రతినిధులు ఈ అంశంపై జాగ్రత్తగా వ్యవహరించాలి.తెలంగాణలో కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండూ పాలనలో అవకాశాలు పొందినా, ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యాయి.ఇప్పుడు ప్రజలు బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలి.గత 12 సంవత్సరాలుగా మోదీ గారి నేతృత్వంలో అవినీతి రహిత, పారదర్శక ప్రభుత్వం కొనసాగుతోంది.యూపీఏ ప్రభుత్వ కాలంలో 2జీ, 3జీ, హెలికాప్టర్ %ంఙుఎం% వంటి భారీ అవినీతి జరిగినది.జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభ్యర్థి శ్రీ దీపక్ రెడ్డి సామాజిక, రాజకీయ మరియు ప్రజా జీవితంలో విశాల అనుభవం కలిగిన వ్యక్తి.ఆయన ప్రజలతో నేరుగా మమేకమై ఉండే నాయకుడు.ఎప్పుడైనా ప్రజలు పిలిస్తే వెంటనే స్పందించే స్వభావం కలిగిన అభ్యర్థి.మంచి విద్యావంతులు, సంస్కారవంతులు రాజకీయాల్లోకి రావాలి. బాధ్యతతో పాలన చేసే వారు ముందుకు రావాలి.మీ ఓటు బుల్లెట్ కంటే శక్తివంతమైనది ౹ అందరూ ఓటు హక్కును వినియోగించాలి."ముందు ఓటు అనే భావంతో ఓటు వేయండి. ఓటింగ్ శాతం పెంచి ప్రజాస్వామ్యాన్ని బలపరచండి.రెండు పార్టీల పాలనను ప్రజలు చూశారు. ఇప్పుడు మార్పు కోసం సమయం వచ్చింది.జూబ్లీహిల్స్ నుంచి ఆ మార్పు ప్రారంభమవ్వాలి.

## కాలేజీలు మూసివేస్తే కుడా ప్రభుత్వానికి పట్టింపు లేదా!.

### బి.సి.లు చదువుతుంటే ఓర్వలేక పోతున్నారు
### కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి బడ్జెటు ఉంటాది
### చదువుకునే పిల్లలకు ఇవ్వడానికి ఉండదా?

ముఖ్యమంత్రికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య లేఖ హైదరాబాద్ నవంబర్ 4 (ఎక్స్ ప్రెస్ న్యూస్ )బీబి.సి.లు చదువుతుంటే ఓర్వలేక పోతున్నారుకాంట్రాక్టర్లకు ఇవ్వడానికి బడ్జెటు ఉంటాది చదువుకునే పిల్లలకు ఇవ్వడానికి ఉండదా?అంటూ ముఖ్యమంత్రికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య లేఖ రాసారు.స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని 6 వేల కాలేజీలలో వివిధ కోర్సులు చదివే 14 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో రెండు రోజులుగా కాలేజీలు మూసివేస్తే ప్రభుత్వానికి పట్టింపులేదని కృష్ణయ్య ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. వెంటనే చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు.గతంలో రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాగే చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడంతో దిగివచ్చిన మొత్తం డబ్బులు విడుదల చేశారు ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే మొండి వైఖరి అవలంబిస్తుంది. అధికారంలోకి వచ్చి 24 నెలలు గడుస్తున్న చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. గత సంవత్సరం 16 సార్లు ధర్నాలు, ర్యాలీలు, కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలు చేశాం. అయినా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం. గత సంవత్సరం కాలేజి యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ జరిపారు. ఇప్పుడు కూడా నిరవధికంగా బంద్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం దిగిరావడం లేదు.ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు.పీజుల బకాయిలు చెల్లించాలని నిన్నటి నుంచి రాష్ట్రంలో 6వేల కాలేజీలు నిరవధికంగా మూసివేసి సమ్మె జరుగుతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదా అని ప్రశ్నించారు. బీసీలు ఉన్నత చదువు కొని అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక పోతున్నారు. ప్రతి దశలో ముఖ్యమంత్రులు మారినప్పుడల్లా ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. మూసి సుందరికరణ కు లక్షా 50 వేల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటించారు. ఫోర్త్ సిటీ కోసం లక్షల కోట్లు కేటాయిస్తామని సీఎం



ప్రకటనలు జారీ చేశారు. ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేవనడం విద్యాను నిర్లక్ష్యం చేయడమే కాదాయని విమర్శించారు. బిసిలు బలహీనవర్గాలు చదువు కోరదానే కుట్ర దాగి ఉంది. బీసీలు పేదవర్గాలు చదువు కుంటున్నారని అభివృద్ధి చెందరాదనే అసూయ ద్వేషం ఉంది. ఓర్వలేని తనమనే దుర్బుద్ధి దాగి ఉంది. ఫీజులు బడ్జెట్ ఇవ్వకపోతే రాష్ట్రంలో యుద్ధమే జరుగుతుందని హెచ్చరించారు.

## కాలేశ్వరం కమిషన్ల కోసం పూర్తి చేశారు
## మిగతా ప్రాజెక్టులు ఆగిపోయాయి: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార సభలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ, " కాలేశ్వరం ప్రాజెక్టును కమిషన్ల కోసం పూర్తి చేశారు, కానీ రాష్ట్రంలో మరో పెద్ద ప్రాజెక్టు కూడా పూర్తి కాలేదు" అని బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు.రహమత్‌నగర్‌లో జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ, "కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఈ మూడు సంవత్సరాలు కాదు, రాబోయే ఐదేళ్లు కూడా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు."పేరుకే జూబ్లీహిల్స్ కానీ ఇక్కడ ఎక్కువగా పేద ప్రజలే నివసిస్తున్నారు. వారందరికీ అభివృద్ధి ఫలాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోంది" అని చెప్పారు.అలాగే బీఆర్ఎస్ నాయకుల వ్యాఖ్యలను వ్యంగ్యంగా ఎత్తిచూపుతూ, "కేటీఆర్ చెబుతున్నట్లు రెండు సంవత్సరాల్లో ప్రభుత్వం మారుతుందట, కానీ కేసీఆర్ ఇప్పుడు ఫార్మ్‌హౌస్ లోకి వెళ్లి బయటకు రారు" అని వ్యాఖ్యానించారు.సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యే ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో ప్రజలు తరలివచ్చారని కోమటిరెడ్డి తెలిపారు.

## బస్ ప్రమాద ఘటన స్థలాన్ని పరిశీలించిన డీజీపీ శివధర్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని మీర్జాగూడ గేటు వద్ద నిన్న జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పరిశీలించారు. సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి అయనకు ఘటన వివరాలు వివరించారు.

# ప్రజాబలం

**05 నవంబర్ 2025 బుధవారం**


# బస్సుల ప్రమాదానికి కారణం ఏమిటీ

ఆర్థిక స్థిరత్వం ఉన్నవారు కార్లు కొనుగోలు చేస్తారు. సుదూర ప్రాంతాలలో ప్రయాణం చేయడానికి కార్ల మీదనే వెళుతుంటారు. మధ్యతరగతి, పేద వర్గాలకు చెందినవారు మాత్రం ఆర్టీసీ బస్సులోనే వెళ్తారు. నేటి కాలంలో కూడా పేదలకు, మధ్యతరగతి వారికి ఆర్టీసీ బస్సులు అనేది అత్యంత నమ్మకమైన ప్రయాణ సాధనాలుగా ఉన్నాయి. పైగా ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం వల్ల చాలామంది మహిళలు బస్సుల్లోనే ప్రయాణిస్తున్నారు. ఆర్టీసీ బస్సులను సుశిక్షితులైన డ్రైవర్లు నడుపుతారు. అందువల్లే చాలామంది ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయడానికి ఇష్టపడుతుంటారు. పైగా ఇటీవల కాలంలో ప్రైవేటు బస్సులలో ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్న నేపథ్యంలో చాలామంది ఆర్టీసీ బస్సులనే నమ్ముతున్నారు.ఆర్టీసీ బస్సులను డ్రైవర్లు సమర్థవంతంగానే తోలుతున్నప్పటికీ.. బిజీ రోడ్లమీద ఎదురుగా వచ్చే వాహనాల వల్ల ఆర్టీసీ బస్సులు ప్రమాదానికి గురవుతున్నాయి. సోమవారం మీర్జాగూడ ప్రాంతంలో జరిగిన ప్రమాదంలో ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురి కావడానికి ప్రధాన కారణం కంకరలోడుతో వస్తున్న టిప్పర్. ఈ రోడ్డు మీద ఉన్న గుంతను తప్పించబోయి కంకరలోడు టిప్పర్ డ్రైవర్ ఆర్టీసీ బస్సును ఢీకొట్టాడు. రెండు వాహనాలు కూడా విపరీతమైన వేగంతో ఉండడం.. టిప్పర్ బస్సును అత్యంత వేగంగా ఢీకొట్టడంతో ప్రమాద తీవ్రత అధికంగా ఉంది. టిప్పర్ ఢీ కొట్టిన నేపథ్యంలో ఆర్టీసీ బస్సును తోలుతున్న డ్రైవర్ అక్కడికక్కడే చనిపోయాడువారం రోజుల వ్యవధిలోనే రెం డు బస్సు ప్రమాదాలు రాష్ట్ర ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. కర్నూలు, చేవెళ్ల బస్సు ప్రమాదాలు.. ప్ర భుత్వాల నిర్లక్ష్యానికి పరాకాష్ఠగా నిలిచా యి. కర్నూలు అగ్నిప్రమాదంలో 19 మంది, చేవెళ్ల ఆర్టీసీ దుర్ఘటనలో 20కి పైగా మరణించడంగ్భ్రాంతి కలిగించే అంశం. ప్రజాకర్షక ఉద్దేశంతో ప్రవేశపెట్టిన పథకాలు, వాటికి అనుగుణంగా మౌలిక వస తులు, రవాణా వ్యవస్థను సిద్ధం చేయకపోవడం వల్లనే ఈ దుర్ఘటనలు సంభవిం చాయి.ఒకవైపు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అమలు చేస్తూ, మరోవైపు పెరిగిన రద్దీకి అనుగుణంగా అదనపు బస్సు సర్వీసులు నడపకపోవడం ఆర్టీసీ సంస్థ తీవ్ర వైఫల్యంగా పేర్కొనవచ్చు. సోమవారం చేవెళ్ల వద్ద జరిగిన రోడ్డ ప్ర మాదంలో మరణాల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం, ఆర్టీసీ బస్సులో ఓవర్‌లోడింగ్ ఉండటమే. ఉచిత ప్రయాణ పథకం ద్వారా బస్సులలో రద్దీ విపరీతంగా పెరిగినప్పటికీ, సంస్థ అదనపు సర్వీసులను నడ పడానికి బదులు, ఉన్న బస్సుల్లోనే సీటిం గ్ సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటుంది.ప్రజా రవాణా వ్యవ స్థ నిబంధనల ప్రకారం ఇది స్పష్టమైన ఉల్లంఘన. ప్రయాణికులకు భద్రత కల్పించడంలో ఆర్టీసీ విఫలమైంది. ఈ ఓవర్‌లో డింగ్‌కు బాధ్యులైన అధికారులపై, సిబ్బందిపై తక్షణమే నియమాలను అనుసరించి చర్యలు తీసుకోవాలి. ఆర్టీసీ బస్సు ప్రమాదానికి మరో కీలక కారణం.. జాతీయ రహదారి (ఎన్‌హెచ్) విస్తరణ పనులు ఏళ్ల తరబడి నిలిచిపోవడం.రద్దీగా ఉండే ఈ మార్గాన్ని ఇరుకుగా ఉంచడం, మౌలిక సదుపాయాల లోపాన్ని తెలియజేస్తోంది. స్థానిక రాజకీయ వివాదాలు, పర్యావరణ అనుమతుల సాకులతో రోడ్డు పనులను పెండింగ్‌లో ఉంచడం అనేది అధికారుల విధుల పట్ల నిర్లక్ష్యాన్ని స్పష్టం చేస్తోంది. ఓవర్‌లోడింగ్‌తో ప్రయాణిస్తున్న ఆర్టీసీ బస్సు, ఇరుకు రోడ్డుపై అతివేగంతో వచ్చి న లారీని ఢీకొనడం.. ఈ ప్రమాదం పాల నా వైఫల్యానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ గేటు వద్ద సోమవారం ఆర్టీసీ బస్సు ను టిప్పర్ ఢీకొట్టిన ఘటనలో 19 మంది మరణించారు. అయితే ఈ ప్రాంతంలో రోడ్డు ప్రమాదాలు కొత్తేమీ కాదు. ఇప్పటివరకు చేవేళ్ల రహదారిపై చోటుచేసుకున్న ప్రమాదాల్లో 200 మంది మృతి చెందగా.. 600 మంది గాయాలపాలయ్యారు. అసలు ఆ రోడ్డుపై ఎందుకిలా ప్రమాదాలు జరుగుతున్నాయనేది ప్రశ్నార్థకంగా మారిపోయింది.నిజానికి ఎన్ హెచ్ 163 అప్పా జంక్షన్ నుంచి కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు నిర్మాణం ప్రతిపాదన ఉంది. అయితే, ఈ రహదారికి ఇరు వైపులా చెట్లు ఎక్కువగా ఉండటంతో గ్రీన్ ట్రైబ్యునల్ అనుమతుల జాప్యంతో నిర్మాణాలకు బ్రేక్ పడుతోంది. హైదరాబా ద్-ఎన్‌హెచ్ 163 (చేవెళ్ల రోడ్డు)లో గత ఐదేళ్లలో మేజర్ యాక్సిడెంట్స్ చాలానే అయ్యాయి. ఇరుకైన రోడ్లు, షార్ప్ బెండ్స్, ఓవర్‌లోడ్ టిప్పర్లు, రాంగ్-సైడ్ డ్రైవింగ్ కారణంగా ప్రతి నెలా ఒకటి రెండు ఘోరాలు జరుగుతూనే వస్తున్నాయి.సోమవారం ప్రమాదానికి రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతివేగం కారణమైతే, గతేడాది డిసెంబర్ 2వ తేదీన ఆలూరు గేట్ దగ్గర వేగంగా వస్తున్న లారీ కూరగాయల వ్యాపారులపైకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో నలుగురు అక్కడికక్కడే చనిపోగా, పది మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఇలా 2018 నుంచి జరి గిన వివిధ ప్రమాదాల్లో ఇప్పటి వరకూ 200 మందికి పైగా చనిపోయారు. ఆరు వందల మందికి పైగా తీవ్ర గాయాలపాలయ్యారు. కర్నూలు బస్సు అగ్నిప్రమాదం వెనుక ప్రైవేటు రవాణా సంస్థల అక్రమ ధోరణి స్పష్టంగా ఉంది. అనుమతులు లేకుండా బస్సు రూపకల్పనను మార్చడం, అత్యంత మండే స్వభావం గల వస్తువులను తరలించడం అనేది చట్టపరంగా నిబంధనల ఉల్లంఘన మాత్రమే కాదు, నేరపూరితమైన చర్య. ప్రయాణికులకు భద్రత కల్పించే కనీస నిబంధనలను, అగ్ని నిరోధక ప్రమాణాలను విస్మరించినందుకు ఆ సంస్థలపై ఉక్కుపాదం మోపాలి. ఈ అక్రమాలకు పాల్పడే సంస్థలపై లైసెన్స్‌ల రద్దుతో పా టు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.చేవేళ్ల ఘటనలో ఉచిత బస్సు ప్రయాణం పేరుతో పథకం తీసుకొచ్చిన ప్రభుత్వానిపై నిందను వేయలేం. ఎందుకంటే ప్రయాణికుల భద్రతను చూసుకోవాల్సింది ఆర్టీసీ సంస్థ. కొత్త బస్సులు కొనుగోలు చేశామని ప్రభుత్వం పేర్కొన్నప్పటికీ ఆర్టీసీ మాత్రం రద్దీ ఎక్కువగా ఉండే రూట్లలో అదనంగా బస్సు సర్వీసులు పెంచడంలో మీనమేషా లు లెక్కిస్తున్నది. అయితే చేవేళ్ల ప్రమాదంలో బస్సు డ్రైవర్ తప్పు లేదని ఆర్టీసీ యాజమాన్యం పేర్కొనడం గమనార్హం. టిప్పర్ అతివేగంగా దూసుకురావడంతో బస్సు డ్రైవర్ నియంత్రణ కోల్పోయినట్లు వెల్లడించింది.ఆర్టీసీ సంస్థ తమకు అందుబాటులో ఉన్న తక్కువ బస్సులతోనే ఎక్కువ లాభాలు పొందాలనుకోవడం క్రూరమైన చర్య కిందకు వస్తుంది. ఈ రెండు దుర్ఘటనల విషయంలో ప్రభుత్వం తక్షణమే ఉన్నత స్థాయి విచారణ చేపట్టాలి. రద్దీని నియంత్రించడంలో విఫలమైన ఆర్టీసీ అధికారులపై, రోడ్డు విస్తరణ పనుల్లో జాప్యానికి కారణమైన ఇం జినీరింగ్ అధికారులపై చట్టపరమైన చ ర్యలు తీసుకోవాలి. ప్రైవేటు సంస్థల అక్రమాలను అరికట్టడంలో విఫలమైన రవా ణా శాఖ అధికారులపై కూడా జవాబుదారీతనం విధించాలి. కేవలం పరిహారాలు ప్రకటించడం కాకుండా, ప్రాణ నష్టానికి కారణమైన వారిపై కఠిన శిక్షలు విధించ డం ద్వారానే భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా నివారించగలం.ప్రభుత్వాలు త క్షణమే స్పందించి, చేవెళ్ల వద్ద నిలిచిపోయి న జాతీయ రహదారి విస్తరణ పనుల ను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలి. ఆర్టీసీ సంస్థ తమ సిబ్బందికి భద్రతా నిబంధనలపై శిక్షణ ఇవ్వాలి. అలాగే పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సులను కొనుగోలు చేసి, అదనపు సర్వీసులను నడపాలి. రోడ్డు భద్రతను అత్యంత ముఖ్యమైన పాలనా అంశంగా గుర్తించాలి. ఈ వి షాదాలు ప్రభుత్వాలకు ఒక తీవ్రమైన హెచ్చరిక. ప్రజల ప్రాణాలను రక్షించడంలో ఏమాత్రం విఫలమైనా, పాలక వర్గాలు ప్రజలకు జవాబు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రభుత్వ ప్రోత్సాహక విధానాలతోనే అంతర్జాతీయ క్రీడా పోటీలు

**తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్ 2025 బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన క్రీడా మంత్రి వాకిటి శ్రీహరి**






హైదరాబాద్, నవంబర్ 4:తెలంగాణ ప్రభుత్వ క్రీడా ప్రోత్సాహక విధానాల వల్లనే పలు జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ వేదికగా మారుతోందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన 'తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్ 2025' బ్యాడ్మింటన్ పోటీలను మంత్రి శ్రీహరి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహక విధానాన్ని అమలు చేస్తోంది. దాని ఫలితంగా హైదరాబాద్ మాత్రమే కాకుండా తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడా టోర్నమెంట్లు నిర్వహించే ప్రణాళిక ఉంది" అని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, "హైదరాబాద్ బ్యాడ్మింటన్ క్రీడకు హబ్ లాంటిదే. దేశానికి అనేక బ్యాడ్మింటన్ ఛాంపియన్లను అందించిన ఘనత తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి దక్కింది" అని అన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ విజయవంతంగా సాగేందుకు స్పోర్ట్స్ అథారిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, గత రెండేళ్లలో అనేక మెగా ఈవెంట్లను విజయవంతంగా నిర్వహించిన ఘనత సంస్థకు దక్కిందని తెలిపారు.

పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, "ఈ టోర్నమెంట్ నిర్వహణలో స్పోర్ట్స్ అథారిటీ అందిస్తున్న సహకారం ప్రశంసనీయం" అని అన్నారు.

కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డా. సోని బాలాదేవి, డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, డా. రవితేజ, అనిత, సుజాత, పద్మావతి, స్పెషల్ ఆఫీసర్ భాష పి ఆర్. ఓ కాలేరు సురేష్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులు యువిఎన్ బాబు, వంశీధర్, లక్ష్మణ్, కె. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్య మార్పిడితో ఉమ్మడి పురోగతికి అడుగులేద్దాం...

**ఐటీ, ఫార్మా, క్రీడల్లో సహకారానికి 'తెలంగాణ' సంసిద్ధం**
**స్టార్టప్స్ కు మార్గ నిర్దేశం... జీనోమ్ వ్యాలీని సందర్శించండి**
**క్యూబా రాయబారితో భేటీలో మంత్రి శ్రీధర్ బాబు పిలుపు**





ద్వైపాక్షిక సహకారం ద్వారా నైపుణ్యాలను పరస్పరం ఇచ్చిపుచ్చుకొని ఉమ్మడి పురోగతి వైపు కలిసి అడుగేద్దామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. 'తెలంగాణ %-% క్యూబా' మధ్య సత్సంబంధాలను పెంపొందించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగులేరా, ఫస్ట్ సెక్రటరీ మిక్కీ డియాజ్ పెరెజ్ తో ఆయన మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. బయో టెక్నాలజీ, ఫార్మా, హెల్త్ కేర్, ఐటీ, ఏఐ, ఇన్నోవేషన్, అగ్రికల్చర్, సస్టైనబుల్ ఫార్మింగ్, స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్, కల్చర్ తదితర అంశాల్లో ద్వైపాక్షిక సహకారం(Bilateral Cooperation), నైపుణ్య మార్పిడికి(Expertise Sharing) గల అవకాశాలపై చర్చించారు. అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున చేస్తున్న కృషిని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. టీ-హబ్, టీ-వర్క్స్, వీ-హబ్ ద్వారా క్యూబా స్టార్టప్స్ కు మార్గనిర్దేశం చేసేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు. ఏఐ ఆధారిత డయాగ్నోస్టిక్స్, ఫార్మా రీసెర్చ్, పబ్లిక్ హెల్త్ డేటా తదితర అంశాల్లో సహకారం అందిస్తామన్నారు. ప్రపంచంలోని టాప్- 7 లైఫ్ సైన్సెస్ క్లస్టర్లలో ఒకటిగా నిలిచిన 'జీనోమ్ వ్యాలీ'ని సందర్శించాలని క్యూబా ప్రతినిధులను ఆహ్వానించారు. బాక్సింగ్, అథ్లెటిక్స్ లో క్యూబా నైపుణ్యాన్ని తెలంగాణకు అందించాలని కోరారు. నూతన ఆవిష్కరణలు, ఇన్నోవేషన్ డ్రివెన్ ప్రోగ్రెసివ్ విధానాలను అవలంభిస్తున్న తెలంగాణ లాంటి రాష్ట్రాలతో కలిసి పని చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని క్యూబా రాయబారి జువాన్ కార్లోస్ మార్సన్ అగులేరా పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ఇన్వెస్ట్ మెంట్ అండ్ ప్రమోషన్ సెల్ డైరెక్టర్ మధుసూదన్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ ఫౌండేషన్ డైరెక్టర్ శక్తి నాగప్పన్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధుల భేటీ

**తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ సెంటర్లు, విస్తరణపై చర్చ**
**పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహకారం ఉంటుందని హామీ**
**ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ**

అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. తెలంగాణలో ఏడబ్ల్యూఎస్ ఆన్ గోయింగ్ సెంటర్లు, వాటి విస్తరణపై చర్చించింది. ఈ సమావేశానికి ఏడబ్ల్యూఎస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్, ఇన్‌ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, పెట్టుబడుల విషయంలో ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.

## ముఖ్యమంత్రితో జర్మనీ కాన్సుల్ జనరల్ బృందం భేటీ

జర్మనీ కాన్సుల్ జనరల్ మైఖేల్ హాస్పర్ బృందం కూడా ముఖ్యమంత్రితో సమావేశమైంది. హైదరాబాద్‌లో జీసీసీని ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి తెలిపింది. డ్యూయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో జీసీసీని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించింది. దీని ద్వారా రానున్న రెండేళ్లలో సుమారు వెయ్యి మంది ఐటీ నిపుణులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు దొరుకుతాయని వెల్లడించింది. పెట్టుబడులకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడానికి జర్మనీ సహకారం అవసరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులకు జర్మన్ భాష బోధించేందుకు ఉపాధ్యాయులను నియమించాలని ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ, జర్మనీ భాగస్వామ్యం మరింత బలపడాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్స్ రంగాల్లో జర్మనీ కంపెనీలను పెట్టుబడులు పెట్టమని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

# ఫిన్ టెక్ "గ్లోబల్ కమాండ్ సెంటర్"గా హైదరాబాద్

**రీసెర్చ్, బ్రేక్‌త్రూ ఐడియాలకు ప్లాట్‌ఫామ్‌గా "గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్"**
**"డాయిష్ బోర్స్ గ్రూప్" జీసీసీ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు**

హైదరాబాద్ ను గ్లోబల్ ఫైనాన్షియల్ టెక్నాలజీ(ఫిన్ టెక్)కి అత్యంత కీలకమైన గ్లోబల్ కమాండ్ సెంటర్ గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. మంగళవారం రాయదుర్గంలో అంతర్జాతీయ దిగ్గజ ఫైనాన్షియల్ మార్కెట్ సంస్థ "డాయిష్ బోర్స్ గ్రూప్" గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్(జీసీసీ)ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.... ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పిల్లర్‌గా ఉన్న డాయిష్ బోర్స్ గ్రూప్ హైదరాబాద్‌ను ఎంచుకోవడం రాష్ట్ర ప్రభుత్వ పటిష్ఠమైన పాలసీలు, స్థిరత్వం, ఇక్కడి టాలెంట్ పూల్‌పై గ్లోబల్ కంపెనీలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమన్నారు. ప్రపంచంలోని టాప్ టెన్ అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థలలో ఏడు ఇక్కడ నిర్వహిస్తుండటం మనకు గర్వకారణమన్నారు. డాయిష్ బోర్స్ రాకతో హైదరాబాద్ గ్లోబల్ క్యాపిటల్, సంపదకు శక్తినిచ్చే కేంద్రంగా అంతర్జాతీయ యవనికపై మరోసారి నిరూపించుకుందన్నారు. నగరాన్ని కేవలం ఇంక్యుబేషన్ హబ్‌గా మాత్రమే కాకుండా "గ్లోబల్ ఆవిష్కరణ పవర్‌హౌస్"గా మార్చేలా ఒక ప్రత్యేక గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించబోతున్నట్లుగా వెల్లడించారు. ఈ హబ్ రీసెర్చ్, బ్రేక్‌త్రూ ఐడియాలకు ప్లాట్‌ఫామ్‌గా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం పెట్టుబడులను ఆకర్షించడంపైనే కాకుండా, ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు మద్దతు ఇచ్చే వాల్యూను సృష్టించేందుకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ జీసీసీ షాంఘై స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి ప్రధాన ఎక్స్ఛేంజీలతో సహా 24 ట్రిలియన్ డాలర్లకు పైగా ఆస్తులను నిర్వహించే గ్లోబల్ మార్కెట్లకు అత్యున్నత సేవలు అందిస్తుందన్నారు. తొలిదశలో ఏఐ, సైబర్ సెక్యూరిటీ, క్లౌడ్ ఇంజనీరింగ్ వంటి డీప్ టెక్నాలజీ రంగాల్లో 1,000 మందికి హై స్కిల్డ్ ఉద్యోగాలు లభిస్తాయన్నారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య రెండింతలు అవుతుందన్నారు. కార్యక్రమంలో జర్మనీఅంటూ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డ్యుయిష్ బోర్స్ సీఐవో/ సీవోవో డాక్టర్ క్రిస్టోఫ్ బోమ్, డైరెక్టర్ డాక్టర్ లుడ్విగ్ హీన్సెల్‌మన్ తదితరులు పాల్గొన్నారు.

# డైవర్షన్ పాలిటిక్స్...

విజయవాడ, నవంబర్ 4, ఇటీవల డైవర్షన్ పాలిటిక్స్ అనే మాట ప్రధానంగా వినిపిస్తోంది. ప్రభుత్వంపై ఏవైనా విమర్శలు, పాలనా వైఫల్యాలు బయటపడినప్పుడు ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందన్నది ఒక వాదన. అయితే ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి అదే మాట వినిపిస్తోంది. ఏపీలో డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ జరిగిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే తరహా విమర్శలు చేసేది. ఇప్పుడు అవే విమర్శలు వైసీపీ నేతలు చేస్తుండడంతో డైవర్షన్ పాలిటిక్స్ అంటే ఏంటి అనే చర్చ ప్రజల్లో ఉంది. అయితే ఇప్పుడు డైవర్షన్ పాలిటిక్స్ చేసేందుకు కూటమి ప్రభుత్వానికి అంత అవసరం ఏమి వచ్చిందన్నది ఒక వాదన. దానికి వైసీపీ నుంచి వస్తున్న కారణాలు.. కాశీబుగ్గ తొక్కిసలాట, తుఫాన్ అని చెబుతున్నారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే ఈ తరహా ఆరోపణలు చేశారు.కాశీబుగ్గ ఆలయ తొక్కిసలాట ఘటన ప్రభుత్వ వైఫల్యంగా చెబుతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. భక్తులు భారీగా తరలి వస్తారని తెలిసి పోలీస్ శాఖ నిర్లక్ష్యం చేసింది అన్నది వైసిపి ఆరోపణ. అయితే అది ప్రముఖ దేవస్థానం కాదు. దేవాదాయ శాఖ పరిధిలో లేదు. ఆ శాఖ అధికారుల పర్యవేక్షణలో లేదు. ఆపై నిర్వాహకులు సైతం తాము పోలీసులకు సమాచారం ఇవ్వలేదని చెబుతున్నారు. అంత మంది భక్తులు వస్తారని కూడా అంచనా వేయలేకపోయామని చెప్పుకొస్తున్నారు. ప్రభుత్వం మాత్రం వెంటనే స్పందించింది. ఘటన జరిగిన 24 గంటల వ్యవధిలోనే మృతుల కుటుంబాలకు నష్టపరిహారం అందించింది. క్షతగాత్రులతోపాటు తీవ్రంగా గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తోంది. మంత్రి నారా లోకేష్ నుంచి మరో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వరకు అంత శ్రీకాకుళం వచ్చారు. ఆ జిల్లా మంత్రులతో పాటు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు. అలాంటప్పుడు తొక్కిసలాట ఘటన నేపథ్యంలో మాజీ మంత్రి అరెస్ట్ జరగడం అని వైసిపి చెప్పడం ఎంతవరకు కరెక్ట్.ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుందని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అది తీవ్ర వాయుగుండంగా, తీవ్ర తుఫానుగా మారి ఏపీ తీరంపై విరుచుకుపడుతుందని హెచ్చరించింది. అది మొదలు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమయింది. ప్రజలను అప్రమత్తం చేసింది. ముందస్తు హెచ్చరికలు పంపింది. తుఫాను ముందస్తు చర్యలు చేపట్టింది. యుద్ధ ప్రాతిపదికన పనులు కోసం కోటి రూపాయల చొప్పున ప్రతి జిల్లాకు కేటాయించింది. అర్ధరాత్రి వరకు సీఎం చంద్రబాబు తో పాటు మంత్రి లోకేష్ సచివాలయంలోనే గడిపారు. మంత్రి లోకేష్ అయితే రాత్రంతా సచివాలయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. తుఫాను సహాయ చర్యల్లో సైతం ప్రభుత్వం ముందు వరుసలో నిలిచింది. పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి మూడు లక్షల రూపాయల చొప్పున పరిహారం అందించింది. నిత్యవసరాలను పంపిణీ చేసింది. పంట నష్టం నివేదికను తయారు చేసింది. పరిహారం కూడా అందించేందుకు ప్రకటన చేసింది. కానీ తుఫాను సహాయ చర్యల్లో ప్రభుత్వం వెనుకబడిపోయిందని.. అందుకే జోగి రమేష్ అరెస్టు జరిగిందని వైసీపీ నేతలు చెబుతున్నారు.విపత్తులతో పాటు ప్రమాదాలు చెప్పి రావు. అవి సహజం కూడా. అయితే ఇప్పుడు ఈ రెండు విపత్తులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమయిందని.. అందుకే కల్తీ మద్యం కేసులో జోగి రమేష్ అరెస్టు జరిగిందని మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ చెప్పడం విశేషం. అధినేత జగన్మోహన్ రెడ్డి తుఫాను బాధితులను పరామర్శించలేదు. అంతెందుకు ప్రభుత్వ విధానాలపై వైసీపీ పోరాటాలు, ఆందోళనలు చేసిన సమయంలో అరెస్టు చేసి ఉంటే దానిని డైవర్షన్ పాలిటిక్స్ అంటారు. కానీ విపత్తులను ఎదుర్కోవడంలో ప్రభుత్వం చక్కగానే పనిచేస్తుంది. ఇటువంటి సమయంలో డైవర్షన్ పాలిటిక్స్ ప్రభుత్వానికి అవసరమా? అన్నది ప్రశ్న. కానీ ఇప్పుడు వైసీపీ లేనిపోని అంశాలపై పోరాడుతుందే తప్ప.. ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేయడం లేదన్నది హైలెట్ అవుతోంది. అది అంతిమంగా ఆ పార్టీకే నష్టం.

# మళ్లీ వేడెక్కిన రాజకీయాలు

విజయవాడ, నవంబర్ 4, వైసీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ తో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరోసారి హీటెక్కాయి. నకిలీ మద్యం తయారీ కేసులో జోగి రమేష్ ను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేస్తారని గత కొద్ది రోజుల నుంచి ప్రచారం జరుగుతుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లండన్ పర్యటనకు బయలుదేరి వెళ్లిన మరుసటి రోజు.. అదీ ఆదివారం జరగడంతో పాటు కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాట ఘటన ను డైవర్షన్ ను చేసేందుకు జోగి రమేష్ అరెస్ట్ జరిగిందని వైసీపీ నేతలు అంటున్నారు. కానీ ఈ కేసులో ప్రధాన నిందితుడైన జనార్ధనరావు ఇచ్చిన వాంగ్మూలం మేరకే జోగి రమేష్ ను అరెస్ట్ చేశారని, ఇందులో ప్రభుత్వ ప్రమేయం ఎందుకుంటుందని టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారునిజానికి మాజీ మంత్రి జోగి రమేష్ ను రెండు రోజుల క్రితమే ఈ కేసులో నిందితుడిగా చేర్చారు. అప్పటి నుంచే ఆయన అరెస్ట్ జరిగి తీరుతుందని అందరూ అంచనా వేసుకుంటున్నారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న జనార్ధనరావును విచారించిన సమయంలో తనకు మూడు కోట్ల సాయం చేస్తానని, ఆఫ్రికాలో డిస్టలరీని పెట్టుకోవచ్చని జోగి రమేష్ ఆశపెట్టడం వల్లనే తాను నకిలీ మద్యం తయారీకి ఉపక్రమించానని చెప్పాడు. చిత్తూరు జిల్లాలోని తంబళ్లపల్లి నేత జయచంద్రారెడ్డి సహకారం తీసుకుని ములకల చెరువులో నకిలీ మద్యం తయారీని ఏర్పాటు చేసుకోవాలని కూడా తనకు జోగి రమేష్ ససూచించినట్లు పోలీసుల విచారణలో జనార్ధనరావు వెల్లడించిన విషయాన్ని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు.. కానీ మూడు కోట్ల రూపాయలు జనార్ధన్ రావుకు ఇచ్చి నకిలీ మద్యం తయారు చేయించాల్సిన అవసరం జోగి రమేష్ కు ఎందుకుంటుందని వైసీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. జోగి రమేష్ కు, జనార్ధనరావుకు సంబంధం లేదని కేవలం రాజకీయ కక్షతోనే జోగి రమేష్ పై ప్రభుత్వం ఈ అక్రమ కేసు బనాయించిందన్నది వైసీపీ నేతల ప్రధాన ఆరోపణ. నాడు చంద్రబాబు నివాసం పై దాడికి వెళ్లినందుకు కక్ష కట్టి జోగి పై ఈ కేసును బనాయించారని వైసీపీ నేతలు తమ సోషల్ మీడియాలో ప్రధానంగా ప్రస్తావిస్తున్నారు. జోగి రమేష్ కూడా కొన్ని రోజుల నుంచి తనను ఈ కేసులో అరెస్ట్ చేస్తారని తెలిసి, ఈ కేసుతో తనకు ఏ సంబంధం లేదని కుటుంబ సభ్యులతో కలసి వచ్చిన కనకదుర్గ గుడిలోనూ ప్రమాణం చేసిన విషయాన్ని కూడా గుర్తు చేస్తున్నారు. మొత్తం మీద జోగి రమేష్ అరెస్ట్ తో రాజకీయ రగడ మాత్రం మొదలయింది.

# మారనున్న పులికాట్ సరస్సు

తిరుపతి, నవంబర్ 4, తిరుపతి జిల్లాలోని పులికాట్ సరస్సును ఎకో టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భావిస్తోంది. వేల కిలోమీటర్లు ప్రయాణించి వచ్చే సైబీరియన్ ఫ్లెమింగో పక్షులకు.. ఇది శాశ్వత నివాసంగా మారడానికి అనుకూలమైన పరిస్థితులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. ఈ నేపథ్యంలో మూడు రోజుల పాటు జరిగే ఫ్లెమింగో ఫెస్టివల్‌కు.. లక్షలాది మంది పక్షి ప్రేమికులు హాజరుకానున్నట్లు పవన్ కళ్యాణ్ తెలిపారు.తిరుపతి జిల్లాలోని పులికాట్ సరస్సు దశ మారనుంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేసేందుకు కసరత్తులు చేస్తోంది. ఈ సరస్సు ఉప్పునీటికే కాకుండా.. వేల కిలో మీటర్ల దూరం ప్రయాణించి వచ్చే సైబీరియన్ పక్షులకు చాలా ఫేమస్. ఏటా శీతకాలంలో పులికాట్ సరస్సుకు విదేశీ అతిథులు ఫ్లెమింగో పక్షులు రాకమొదలైంది. ఈ నేపథ్యంలో ఇక్కడ మూడు రోజుల పాటు ఫ్లెమింగో ఫెస్టివల్ జరగనుంది. మూడు రోజుల పాటు జరగనున్న ఈ ఫెస్టివల్‌కు.. లక్షలాది మంది పక్షి ప్రేమికులు హాజరుకానున్నారు. అయితే ఈ ఫ్లెమింగో పక్షులు కేవలం శీతకాలంలోనే కాదు.. ఇకపై ఏడాదంతా పక్షి ప్రేమికులకు కనువిందు చేయనున్నాయి. ఈ మేరకు పులికాట్ సరస్సును వాటికి శాశ్వత నివాసంగా మల్చడానికి అనుకూలమైన పరిస్థితులు కల్పిస్తామన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. ఈ ప్రాంతాన్ని ఎకో టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.పులికాట్ సరస్సుకు శీతకాలం అతిథుల రాక మొదలైందని.. వేల కిలోమీటర్లు ప్రయాణం చేసి వస్తున్న ఫ్లెమింగోలు మనందరికీ కనువిందు చేయడానికి సిద్ధమయ్యాయని పవన్ కళ్యాణ్ అన్నారు. ఆహారం, విశ్రాంతి నిమిత్తం ఆరు నెలలపాటు పులికాట్ పరిసరాల్లో ఈ ఫ్లెమింగో పక్షులు ఉంటాయని.. అందుకే ఏటా ఈ నీటి పక్షుల రాకను 'ఫ్లెమింగో ఫెస్టివల్' పేరిట వేడుక చేసుకుంటామన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుంచి 7-8 లక్షల మంది పక్షి ప్రేమికులు రానున్నట్లు తెలిపారు. ఇది ఫ్లెమింగోలతో ప్రజలకు ఉన్న అనుబంధానికి నిదర్శనమని పవన్ పేర్కొన్నారు. అందరూ ముద్దుగా రాజహంస అని పిలుచుకునే ఈ ఫ్లెమింగోలు.. జీవ వైవిధ్యానికి ప్రతీకలుగా నిలుస్తాయి. అక్టోబర్ మాసంలో వచ్చి మార్చిలో తిరిగి వెళ్లిపోయే ఈ విదేశీ అతిథులు.. మన ఆతిథ్యం నచ్చిందో ఏమో, ఈ మధ్య ఏడాది పొడుగునా కనువిందు చేస్తున్నాయి. ఎకో టూరిజాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమంలో భాగంగా.. ఫ్లెమింగోలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పాటు చేసుకునేందుకు వీలుగా అటవీ శాఖ ఆధ్వర్యంలో అనుకూల పరిస్థితులు కల్పిస్తున్నాం. ఫ్లెమింగోల ఆహారం, విశ్రాంతి, భద్రతకు ఇబ్బందులు కలగకుండా గత కొంత కాలంగా తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలనిస్తున్నాయి. ఈసారి మూడు రోజుల పండుగతో సరిపెట్టకుండా.. ఎకో టూరిజాన్ని విస్తరించే ప్రక్రియలో భాగంగా ఫొటోగ్రఫీ, బర్డ్ సీయింగ్, ఎకో క్లబ్ పేరిట వివిధ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం" అని పవన్ కళ్యాణ్ ప్రకటించారు.ఇటీవల మొంథా తుఫాన్ ఎంత విధ్వంసం సృష్టించిందో తెలిసిందే. అయితే ఈ తుఫాన్ ప్రారంభానికి ముందే ఫ్లెమింగోల రాక మొదలయ్యిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. పెను గాలులు, భారీ వర్షాలకు వాటి స్థావరాలకు ఇబ్బంది కలగకుండా.. అటవీ శాఖ ఆధ్వర్యంలో తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు వెల్లడించారు. రానున్న మూడు నెలలు ఫ్లెమింగోల రక్షణపై ప్రత్యేకంగా శ్రద్ధ పెట్టాలని అటవీ అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు చెప్పారు.

# అప్పులతో సాగేదెలా...

విజయవాడ, నవంబర్ 4, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఆదాయానికి, ఖర్చుల మధ్య పొంతన కుదరడం లేదు. ఓ వైపు అభివృద్ధి, మరో వైపు సంక్షేమం పేరుతో విపరీతంగా ఖర్చు కనిపిస్తోంది. ఆ ఖర్చుకు ఆదాయానికి పొంతన ఉండటంలేదు. ఎప్పటికప్పుడు ఆదాయం పెరుగుతున్నా ఖర్చులు అంత కంటే ఎక్కువే పెరుగుతున్నాయి. ఆర్బీఐ ఇచ్చే సెక్యూరిటీల వేలం కాకుండా.. ఇతర మార్గాల ద్వారానూ రుణాలు సేకరిస్తున్నారు. రాష్ట్రాలకు ప్రతి మంగళవారం రిజర్వ్‌బ్యాంకు సెక్యూరిటీలు వేలం వేసి రుణాలిస్తుంది. ఇలా ప్రభుత్వ సెక్యూరిటీలను వేలంపెట్టి తీసుకువస్తున్న రుణాలు సరిపోవడంలేదు. ఇప్పటికే ఈ రంగం ద్వారా 80 శాతం వరకు రుణాలను తీసుకున్న ఆర్థికశాఖ మరో 11,900 కోట్ల కోసం దరఖాస్తు చేసుకుంది. ఇప్పటికే బడ్జెట్ అంచనాల్లో 80 శాతం వరకు రుణాలను ఏపీ ప్రభుత్వం వినియోగించుకుంది. మూడో త్రైమాసికంలో వినియోగించుకునే రుణాలతో కలిపి 95 శాతానికి రుణం చేరుకుంటుందని ఆర్థిక శాఖ వర్గాలు చెబుతున్నాయి. వార్షిక బడ్జెట్‌లో రూ. 79,926 కోట్ల రుణాలను తీసుకోవాలని రాష్ట్ర ఆర్థికశాఖ ప్రతిపాదించింది. ఇందులో సెప్టెంబర్ వరకు 64,800 కోట్ల రుణాలను మార్కెట్ బారోయింగ్స్ ద్వారా సేకరించింది. ఇప్పుడు అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకు 11,900 కోట్లు సేకరించాలని ఇండెంట్ దాఖలు చేసింది. దీంతో మొత్తం రుణాలు 76,700 కోట్లకు చేరుకుంది. అంటే చివరి త్రైమాసికం జనవరి నురచి మార్చి వరకు లో కేవలం రూ. 3,226 కోట్లు మాత్రమే తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఏపీ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలకూ సొంత ఆదాయం నుంచి రూపాయి కూడా ఖర్చు పెట్టే పరిస్థితి లేదు. అప్పులతోనే అభివృద్ధి పనులు చేయాలి. అమరావతికి ప్రపంచబ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంకు రుణాలు ఇస్తున్నాయి కాబట్టి అమరావతి పనులు చురుకుగా సాగుతున్నాయి. పోలవరం పనులకు కావాల్సిన నిధులను కేంద్రం సమకూరుస్తోంది. కేంద్ర పథకాల ద్వారా వస్తున్న నిధులను సమర్థంగా వాడుకోవడంతో చాలా వరకూ పనులు సాగుతున్నాయి. రోడ్లు, మౌలిక సదుపాయాల పనులు అలా కొనసాగిస్తున్నారు. కానీ ఎప్పటికప్పుడు వచ్చి పడుతున్న అదనపు ఖర్చుల వల్ల.. లోటు పెరిగిపోతోంది. రుణాల చెల్లింపులకు తోడు... ఇతర మార్గాలలో తీసుకు వచ్చిన రుణాలకు చెల్లింపులు చేయాల్సి ఉండటంతో ఆ భారం పెరుగుతోంది. ఆదాయం పెంచుకోకపోతే సమస్యలు వస్తాయని ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ప్రతిపాదనలు ఇచ్చేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఈ ఏర్పడిన ఈ కమిటీలో ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్, హోంమంత్రి అనిత, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సభ్యులుగా ఉన్నారు. శాఖల వారీగా ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు, సంక్షేమ పథకాలకు నిధులను అందుబాటులో ఉంచడానికి అవసరమైన చర్యలను మంత్రి వర్గ ఉపసంఘం సిఫార్సు చేయాల్సి ఉంటుంది. ఆదాయాన్ని పెంచేందుకుగల మార్గాల అన్వేషణతో పాటు దానికి సంబంధించిన సమస్యల పరిష్కారానికి శాఖల మధ్య సమన్వయాన్ని పెంచేందుకు తీసుకోవాల్సి చర్యలను కూడా సూచించాల్సి ఉంటుంది.ప్రభుత్వానికి ఆదాయం పెరగడం అంటే ప్రధానంగా పన్నులు పెంచడమే ఉంటుంది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో పన్నులు ఏ రూపంలోనూ పెంచలేరు. కానీ పరోక్ష పద్దతిలో మాత్రం పన్నులు పెంచడం ద్వారా ప్రజలకు నొప్పి తెలియకుండా చేయవచ్చన్న అంచనాలు ఉన్నాయి.

ఆ పరోక్ష పన్నుల క్రియేటివిటీని చూపించేందుకు ప్రభుత్వం ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయని చెబుతున్నారు. రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఆర్థిక సమస్యలు ఉన్నాయి. ఎప్పటికప్పుడు.. అవి పెరుగుతూనే పోతున్నాయి.

# కర్నూలుకు క్లీన్ ఎనర్జీ ప్రాజెక్ట్...

కర్నూలు, నవంబర్ 4, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రానుంది. క్లీన్ ఎనర్జీ (శుద్ధ ఇంధనం) రంగంలో భారీగా పెట్టుబడులు ఆకర్షించాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది. ఈ రంగంలో ఏపీని హబ్‌గా మార్చాలని ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలోనే కీలక అడుగు పడింది. కర్నూలు జిల్లాలో బ్రూక్ ఫీల్డ్ చేపట్టనున్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టు కోసం రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఖీఇఅ) రూ.7,500 కోట్ల నిధులను మంజూరు చేసింది. రూ.9,9010 కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. 640 మెగావాట్ల పవన విద్యుత్, 400 మెగావాట్ల సౌర శక్తి.. మొత్తంగా 1040 మెగావాట్ల హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ ఉత్పత్తే లక్ష్యంగా ఈ ప్రాజెక్టు చేపడుతున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఆర్ఈసీ 7500 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ నేపథ్యంలో ఇప్పటివరకు ఒక ప్రైవేట్ రంగ ప్రాజెక్టుకు ఆర్ఈసీ ఈ స్థాయిలో నిధులు ఇవ్వడం ఇదే తొలిసారని అధికార వర్గాలు వెల్లడించాయి.ఈ ప్రాజెక్టును బ్రూక్‌ఫీల్డ్, యాక్సిస్ ఎనర్జీ సంయుక్తంగా ప్రారంభించిన ఎవ్రెన్ సంస్థ చేపట్టనుంది. మరోవైపు ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఇటీవల లండన్‌లో పర్యటించారు. ఆగస్టు నెలలో లండన్‌లో బ్రూక్‌ఫీల్డ్ గ్లోబల్ ప్రెసిడెంట్ కానర్ టెస్కీతోనారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై చర్చించారు. మరోవైపు బ్రూక్‌ఫీల్డ్ సంస్థ ప్రపంచంలోని అతిపెద్ద ఆల్టర్నేటివ్ ఇన్‌వెస్ట్‌మెంట్ మేనేజర్లలో ఒకటి. బ్రూక్ ఫీల్డ్ ప్రపంచవ్యాప్తంగా దాదాపు 46 ఉచి ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ, 200 ఉచి పైప్‌లైన్ సామర్థ్యం కలిగి ఉంది.మరోవైపు కర్నూలు జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యంగా ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయి. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో రిలయన్స్ వంటి సంస్థలు కూడా పెట్టుబడులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలో ఓర్వకల్లు స్మార్ట్ ఇండస్ట్రియల్ సిటీగా అభివృద్ధి చెందుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా అనేక ప్రాజెక్టులను ప్రతిపాదిస్తోంది. అలాగే కేంద్రం నుంచి కూడా సహకారం అందుతోంది.మరోవైపు క్లీన్ ఎనర్జీ రంగంలో వచ్చే ఐదేళ్లలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ పెట్టుబడుల ద్వారా సుమారుగా 7.5 లక్షల మందికి ఉపాధి కల్పించాలని భావిస్తోంది. అందులో భాగంగానే ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఇంధన పాలసీని ఏపీ ప్రభుత్వం ఖరారు చేసింది. 2025-2030 సంవత్సరాల మధ్య ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు ఈ పాలసీ వర్తించనుంది

# వైసీపీకి దూరంగా మేకపాటి

నెల్లూరు, నవంబర్ 4, జగన్మోహన్ రెడ్డికి మరో సీనియర్ షాక్ ఇవ్వబోతున్నారా? పార్టీకి గుడ్ బై చెబుతారా? పార్టీలో పరిస్థితులపై మనస్థాపంతో ఉన్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి నెల్లూరు జిల్లా వెన్నుదన్నుగా నిలుస్తూ వచ్చింది. 2024 ఎన్నికల కు ముందు చాలామంది సీనియర్లు పార్టీని వీడారు. ఎన్నికల అనంతరం అదే జిల్లాకు చెందిన వైసిపి కీలక నేత విజయసాయిరెడ్డి సైతం గుడ్ బై చెప్పారు. అప్పటినుంచి నెల్లూరులో పరిస్థితి మరింత తీసికట్టు గా మారింది. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని అనుభవించిన మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ జాడలేకుండా పోయింది. కాకాని గోవర్ధన్ రెడ్డి ఉన్న పరిస్థితుల్లో ఏమంత ఆశాజనకం కనిపించడం లేదు. ఇటువంటి తరుణంలో సీనియర్ నేత మేకపాటి రాజమోహన్ రెడ్డి ఈరోజు సంచలన వ్యాఖ్యలు చేశారు.వైయస్సార్ కుటుంబానికి అత్యంత విధేయుడు మేకపాటి రాజమోహన్ రెడ్డి . అటు తర్వాత జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచారు కూడా. ఎంపీగా కూడా ఆయనకు అవకాశం దక్కింది. ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డికి సన్నిహితంగా మెలిగారు.. ఎంతో 2019లో గెలిచిన మేకపాటి గౌతం రెడ్డికి మంత్రి పదవి ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. ఐటీతో పాటు పరిశ్రమల శాఖ మంత్రిగా అవకాశం ఇచ్చారు. గౌతమ్ రెడ్డి ఆ శాఖలో తనదైన మార్క్ చూపించారు. కానీ అకాల మరణంతో మేకపాటి కుటుంబంలో విషాదం అలముకుంది. మేకపాటి రెండో కుమారుడు ఎమ్మెల్యేగా ఉప ఎన్నికల్లో గెలిచారు. కానీ ఆయనకు మంత్రి పదవి ఇవ్వలేదు. మొన్నటి ఎన్నికల్లో రెండు చోట్ల మేకపాటి కుటుంబానికి అవకాశం ఇచ్చారు జగన్మోహన్ రెడ్డి. అయితే రెండింత ఆ కుటుంబ సభ్యులకు అపజయం ఎదురయింది. అయితే గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలతో మేకపాటి రాజమోహన్ రెడ్డి అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. ఒకానొక సమయంలో ఆయన తెలుగుదేశం పార్టీలో చేరతారని కూడా టాక్ నడిచింది. కానీ ఇన్నాళ్లకు ఆయన నోటి నుంచి అసంతృప్తి మాటలు రావడం హాట్ టాపిక్ అవుతోంది.తాజాగా మీడియా ముందు సంచలన వ్యాఖ్యలు చేశారు రాజమోహన్ రెడ్డి. జగన్ చుట్టూ భజన పరులు ఉన్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారే ఆయనను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆవేదనతో అన్నారు. జగన్ చుట్టూ కోటరీ ఉందన్నట్టు మాట్లాడారు. జగన్ సైతం భజన పరులకే నమ్ముతున్నారని అభిప్రాయంతో మాట్లాడారు. అయితే ఇదివరకే జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు, పార్టీలో నెంబర్ 2 గా ఎదిగిన విజయసాయిరెడ్డి సైతం ఇదే తరహా ఆరోపణలు చేశారు. ఇప్పుడు ఆయన మాదిరిగానే రాజమోహన్ రెడ్డి అలానే మాట్లాడుతుండడంతో చర్చకు దారితీస్తోంది. అయితే ఇప్పుడు భజనపరులు అన్న పదం మాజీమంత్రి అనిల్ కుమార్ యాదవ్ను ఉద్దేశించి చేసినదా అన్న అనుమానం కలుగుతోంది. నిన్ననే అనిల్ కుమార్ యాదవ్ మీడియా ముందుకు వచ్చి ఆరోపణలు చేశారు. మాజీమంత్రి జోగి రమేష్ అరెస్ట్ పై మాట్లాడారు. అయితే ఇప్పుడు రాజమోహన్ రెడ్డి బూతులు మాట్లాడవద్దు అంటూ వైసీపీ నేతలకు సూచించారు. ఈ పరిణామాలన్నీ చూస్తుంటే రాజమోహన్ రెడ్డి జగన్మోహన్ రెడ్డికి షాక్ ఇస్తారా అన్న అనుమానం కలుగుతోంది. దీనిపై భవిష్యత్తులో క్లారిటీ రానుంది.

# బైకు ను ఢీ కొన్న ప్రైవేటు బస్సు

## బోల్తాపడి ప్రయాణికులకు గాయాలు



ఏలూరు లింగపాలెం మండలం జూబిలి నగర్ గ్రామ శివారులో భారతి ట్రావెల్స్ ప్రవేట్ బస్సు బోల్తా పడింది. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామం నుంచి బస్సు హైదరాబాద్ బయలుదేరింది. ధర్మాజీగూడెం మరియు లింగపాలెం గ్రామాలలో 15 మంది ప్రయాణికులు ఎక్కినట్టు సమాచారం. బస్సు లింగపాలెం గ్రామ శివారులో ఉన్న వైన్ షాపు దగ్గరలో ఒక బైక్ ని ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోతున్న సమయంలో జూబిలి నగర్ గ్రామ శివారు టర్నింగ్ వద్ద బోల్తా పడింది. 15 మంది ప్రయాణికులలో ఒక వ్యక్తి బస్సు కిందే వుండిపోయాడు. మిగతావారిని ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స కోసం తరలించారు. బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు పరిస్థితి కూడా విషమంగా వుంది.

# దేవుడి సేవ చేశాను...

## ఎన్ని కావాలంటే అన్ని కేసులు పెట్టుకోండి

శ్రీకాకుళం, నవంబర్ 4, శ్రీకాకుళం జిల్లా పలాసలోని కాశీబుగ్గ వేంకటేశ్వరాలయంలో తొక్కిసలాట జరిగి 9మంది భక్తులు చనిపోయిన సంగతి తెలిసిందే. ఈ తొక్కిసలాట ఘటనపై ఆలయ నిర్వాహకులు, ఓనర్ హరి ముకుంద పండా స్పందించారు. దమ్ముంటే.. తనపై ఒకటి కాదు 10 కేసులు పెట్టుకోండి అని ఆయన ప్రభుత్వానికి సవాల్ విసిరారు. అంతా శ్రీనివాసుడు చూసుకుంటాడు అని అన్నారు. భక్తులు కోసం, మంచి జరుగుతుందని ఆలయం కట్టానని ఆయన చెప్పారు. ఆలయం కట్టడానికి ఎవరి అనుమతి తీసుకోవాల్సిన పని లేదన్నారు.నా సొంత స్థలంలో, నా సొంత డబ్బుతో దేవాలయం నిర్మించుకున్నానని ఆయన వివరించారు. పేదలకు సాయం చేయడానికి కార్యక్రమాలు చేస్తున్నా అని వెల్లడించారు. తొక్కిసలాట మరణాలతో నాకేం సంబంధం అని ఆయన ప్రశ్నించారు. అంతమంది భక్తులు వస్తారని నాకు కూడా తెలియదన్నారు హరి ముకుంద పండా. దేవుడి గుడికి పర్మిషన్ లేంటి? అని ఆయన ప్రశ్నించారు.నాకు 94ఏళ్లు. ఒక్కసారిగా జనం వచ్చేశారు. వారిని కంట్రోల్ చేయలేకపోయాను. నేను పక్కకి వెళ్లిపోయాను. నా మీద కేసు పెట్టుకోండి. టెంపుల్ కట్టానని కేసు పెట్టుకోండి. నా జాగాలో నా డబ్బుతో టెంపుల్ కట్టాను. ఎవరి పర్మిషన్ అవసరం లేదు. ఈ గుడిలో నాకు పైసా రాదు. రోజూ నేనే నా చేతి నుంచి డబ్బులు పెడతాను. బియ్యం బస్తాలు తెప్పించాను. ప్రసాదం చేయించి భక్తులకు పంచి పెడతాను. 9 మంది చనిపోయారో, 10 మంది చనిపోయారో, 50 మంది చనిపోయారో నాకు తెలీదు.నాకు తెలిసిందల్లా ఒక్కటే.. దేవుడి సేవ. ఉదయం లేచినప్పటి నుంచి శ్రీనివాసుడి సేవ చేసుకుంటాను. గుడికి వచ్చినోళ్లకు జాగ్రత్తగా వెళ్లండి అని చెబుతాను. దేవుడి ప్రసాదం ఇస్తారు తిని వెళ్లండి అని చెప్తాను. ప్రభుత్వానికి దమ్ముంటే నాపై 10 కేసులు పెట్టుకోమనండి. నేను ఏం తప్పు చేశాను? ఎవరినైనా కొట్టానా? తిట్టానా? నా ఇంట్లో డబ్బు తీసుకెళ్లి అన్నం వండి పేదలకు, భక్తులకు పెడుతున్నా. నాపై కేసు ఎందుకు పెడుతుంది?. దమ్ముంటే కేసు పెట్టండి. ఏం కేసు పెడతారోపెట్టుకోండి"అనికాశీబుగ్గ వేంకటేశ్వరాలయం ఓనర్ హరి ముకుంద పండా అన్నారు.

ఆలయానికి ఎంతో చరిత్ర

తిరుమల తిరుపతి శ్రీవారి దర్శనానికి ప్రతిరోజు వేలాది మంది భక్తులు వస్తుంటారు. కొన్ని గంటల పాటు క్యూలైన్లలో నిలబడినా తనివితీరా స్వామివారి దర్శనం కలగకపోవచ్చు. స్వామివారిని కనులారా దర్శించుకోవడానికి మళ్లీ మళ్లీ వెళ్లే భక్తులు కూడా ఉంటారు.ఏపీలోని పలాసకు చెందిన హరిముకుంద పండా పన్నెండేళ్ల క్రితం తిరుమలకు వెళ్లారు. స్వామివారి దర్శనం సంతృప్తికరంగా జరగలేదని బాధపడ్డారు. దీంతో ఆయన కుటుంబం తిరుమల లాంటి ఆలయాన్నే పలాసలో నిర్మించాలని సంకల్పించింది. ఏడేళ్ల క్రితం నిర్మాణం ప్రారంభించగా, 2023లో పూర్తయింది. ఇవాళ అదే కాశీబుగ్గలో తొక్కిసలాట జరగడం విషాదకరం. ముకుంద పండాకు ఇప్పుడు 97 ఏళ్లు దాటాయి. హిందువులందరిలాగే ఆయనకు కూడా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి అంటే విపరీతమైన భక్తి. ఒకరోజు స్వామిని దర్శించుకోవటానికి తిరుపతి వెళ్లారు. స్వామి వారిని దర్శించుకునే సమయంలో ఆలయ సిబ్బంది ఆయనకు ఇబ్బంది కలిగించారు.స్వామిని తనివితీరా దర్శించుకోనివ్వకుండా పక్కకు నెట్టేశారు. దాంతో వెంటనే అక్కడి నుంచి ముకుంద పండా పలాసా వచ్చేశారు. తీవ్ర మనోవేదనకు గురయ్యారు.

తల్లి ఇచ్చిన సూచనతో.. మహోన్నతమైన కార్యం.. తన స్వామిని కళ్లారా చూడలేకపోయానని మదనపడ్డారు. అదే విషయాన్ని తన తల్లికి చెప్పారు. వెంటనే తన తల్లి పలాసాలోనే అటువంటి ఆలయాన్ని నిర్మించమని చెప్పిందట. అదే తడవుగా ముకుంద పండా ఆలయ పనులు ప్రారంభించారు.అందుకు పలాసా నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతంలో 12 ఎకరాలు భూమిని వాడారు. ఐదేళ్లలో ఆలయాన్ని నిర్మించారు. తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ఎలా ఉంటుందో అదే విధంగా కోట్ల రూపాయల ఖర్చుతో ఈ ఆలయాన్ని నిర్మించారు.కొన్ని విషయాలు మనిషిని ఎంతవరకైనా తీసుకెళ్తాయో, అనుకున్నది సాధించేలా చేస్తాయో ముకుంద పండా ద్వారా అందరికి మరోసారి తెలిసింది. 97 ఏళ్ల వయసులో కూడా తానే గుడి పనులు అన్ని దగ్గరుండి చూసుకుంటున్నారు. ముకుంద పండా ఒడిశా రాజ కుటుంబానికి చెందిన వారు. ఆయన తల్లి నిత్యం అమ్మవారి ఉపాసన చేస్తూ తమ ఇంటికి వచ్చిన వారికి దానధర్మాలు చేస్తూ ఉంటారు. ఎవరితోనూ మాట్లాడరు.నిత్యం దైవ ధ్యాన నిమగ్నులై ఉంటారు. ఆమెకు ఒక్కగానొక్క కుమారుడు హరిముకుంద పండా. ఆయనే పగలనక, రాత్రనక ఐదేళ్లు కష్టపడి ఎవరి దగ్గరా ఒక్క రూపాయి కూడా ఆశించకుండా కొన్ని కోట్ల రూపాయలతో ఆలయ నిర్మాణాన్ని నిర్విరామంగా కొనసాగించారు. ఈ ఆలయ నిర్మాణానికి ఏ ఇంజనీర్ సహాయం కూడా తీసుకోలేదు.తన తల్లి విష్ణుప్రియ వాస్తు శాస్త్రంలో ప్రజ్ఞురాలు కావడంతో ఎక్కడ ఏ ఆలయ నిర్మాణం చేయాలి? ఏ విగ్రహం పెట్టాలి? శిల్పాలు ఏ విధంగా ఉండాలి? అనే వాటిలో తల్లి ఆదేశం ప్రకారం ముకుంద నిర్ణయాలు తీసుకున్నారు. ఆలయంలో శిల్పకళకు ప్రాధాన్యం ఇచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు జైపూర్ నుంచి అనేక ఏకశిల విగ్రహాలను తెప్పించి ప్రతిష్ఠించారు.

# ఆపరేషన్ సిందూర్ దెబ్బ

శ్రీనగర్, నవంబర్ 4, పహల్గాంలో పర్యాటకులపై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన దాడితో దేశం ఉలిక్కిపడింది. 26 మందిని ముష్కరులు పొట్టన పెట్టుకున్నారు. దీనిపై విచారణ జరిపిన భారత్ పాకిస్తాన్ హస్తం ఉన్నట్లు గుర్తించింది. దాడికి ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని 9 ఉగ్రస్థావరాలపై సర్జికల్ స్ట్రైక్ చేసింది. వంద మందికిపైగా ఉగ్రవాదులను చంపేసింది. అయినా ఇప్పటికీ ఆపరేషన్ సిందూర్‌పై మన దేశంల కాంగ్రెస్ నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. తాజాగా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు జాతీయ సైనిక గౌరవంపై చర్చకు దారితీసింది. భారత దళాలు చేసిన "ఆపరేషన్ సిందూర్"లో పేలుళ్లు జరగలేదన్నట్లు చెప్పిన ఆయన వ్యాఖ్య పార్టీ రేఖను దాటి దేశవ్యాప్తంగా వివాదానికి తావు ఇచ్చింది. ఇలాటి సమయంలో ఓ వీడియో తాగాజా వెలుగులోకి వచ్చింది..వ్యాఖ్యల తరువాత, సామాజిక మాధ్యమాల్లో భారత్ వైమానిక దళం శక్తిని చూపే ఆధారాలు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ఇండియన్ యూఏవీ(యూన్‌మ్యాన్డ్ ఏరియల్ వెహికల్) ద్వారా సేకరించబడిన ఒక వీడియోలో పాకిస్తాన్ ఆక్రమిత ప్రాంతంలోని మందాల నాలా వద్ద 20 మంది పాకిస్తాన్ బెటాలియన్ జావాన్ల శవాలను మోసుకెళ్తున్న దృశ్యాలు కనిపించాయి. ఈ వీడియో బయటకు రావడంతో "భారత్ కొట్టిన దెబ్బ ఎంత తీవ్రంగా ఉందో ఇదే సాక్ష్యం" అంటూ నెటిజన్లు విస్తృతంగా షేర్ చేస్తున్నారు.2025 మే 9న నిర్వహించిన "ఆపరేషన్ సిందూర్" భారత సైన్య వ్యూహాత్మక విజయం గా గుర్తింపు పొందింది. ఇది డ్రోన్ సమన్వయం, హైపర్ సరిగ్గా గైడ్ చేయబడ్డ పీజీఎం (ప్రీసియస్ గైడెడ్ ముటిషన్) దాడుల సమ్మేళనంతో అమలు కావడం విశిష్టత. లష్కర్, జైష్ ఏ మహ్మద్ కార్యాలయాలపై కచ్చితమైన దాడులు జరిగాయి. ఈ దాడుల తీవ్రత వల్లే పీఓకేలో పాకిస్తాన్ ఉగ్రవాదులతోపాటు సైనికులు చనిపోయారు. తాజా వీడియోనే ఇందుకు నిదర్శనం.సైనికుల త్యాగం ఎప్పటికీ సందేహానికి అతీతం. ఆపరేషన్ సిందూర్ పట్ల దేశవ్యాప్తంగా గర్వం వ్యక్తమవుతోంది. సోషల్ మీడియాలో ఇదే భారత శౌర్యం, బాంబులు కాదు, దెబ్బ మాట్లాడింది అనే హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండ్ అవుతున్నాయి. రేవంత్ వ్యాఖ్యలతో తాత్కాలికంగా రాజకీయ మంటలు చెలరేగినప్పటికీ, యూఏవీ దృశ్యాలతో ఆపరేషన్ సిందూర్ అసలైన విజయం మళ్లీ వెలుగులోకి వచ్చింది.

## పోలీసు రిజర్వ్ లైన్ అయ్యప్ప ఆలయ పునః ప్రారంభం

కాకినాడ పోలీస్ రిజర్వ్ లైన్ లో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయాన్ని పునః ప్రతిష్ఠించామని ఆలయ పునః ప్రతిష్ఠ కమిటీ చైర్మన్ పిల్లి కృష్ణకల్యాణ్, సభ్యులు శివరామకృష్ణ,సుబ్రహ్మణ్యం తెలిపారు.. కాకినాడలోని ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వక్తలు మాట్లాడుతూ గతంలో ఉన్న ఆలయాన్ని పూర్తిగా తొలగించి రాతితో కొత్త ఆలయం నిర్మిస్తున్నామని శబరిమల అయ్యప్పస్వామి ఆలయం నమూనాలో నిర్మాణం చేపట్టామన్నారు.ఆలయ ప్రాంగణంలో వారాహి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టిస్తున్నామని ఈనెల 7 వ తేదీన అయ్యప్ప స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠను శబరిమల ఆలయ తంత్రి రాజీవర్ చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలియజేశారు..

# కాంగ్రెస్ లో సీనియర్లు గుస్సా...

హైదరాబాద్, నవంబర్ 4, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. కానీ ఇప్పటికీ పూర్తిస్థాయి కేబినెట్ కొలువుదీరలేదు. మొత్తం 18 మంత్రి పదవులు ఉండగా.. మొదటగా 11 మందికి పదవులు ఇచ్చారు. ఆరు నెలల క్రితం మరో ముగ్గురు మంత్రులుగా ప్రమాణం చేశారు. తాజాగా అజారుద్దీన్‌కు మైనారిటీ కోటాలో మంత్రి పదవి దక్కింది. ఇక రెండు పోస్టులు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. ఆశావహులు మాత్రం ఎక్కువగా ఉన్నారు. దీంతో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కాని అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వడం ఇప్పుడు కాంగ్రెస్‌లో చిచ్చు పెట్టింది. జూబ్లీహిల్స్ ఎన్నికల నేపథ్యంలో అజార్‌ను కేబినెట్‌లోకి తీసుకున్నారు. వ్యూహాత్మక నిర్ణయంగా సమర్థించినా.. సీనియర్ నాయకులు మాత్రం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మంత్రి పదవి ఆశిస్తున్నవారిలో మాజీ ఎమ్మెల్సీ షబ్బీర్ అలీ, నేత ఫిరోజ్ ఖాన్ కూడా ఉన్నారు. వీరు కూడా మైనారిటీ కోటాలో పదవి ఆశించారు. కానీ ఆ ప్లేస్ భర్తీ కావడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇక అంజన్ కుమార్ యాదవ్ జూబ్లీహిల్స్ నుంచి రేసు తప్పుకున్నప్పటికీ, తన కష్టం మర్చిపోయారని అసంతృప్తిగా ఉన్నారు. మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దశాబ్దం పాటు పోరాడి కూడా పక్కనబెట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముందస్తు చర్చ లేకుండా అధిష్టానం నిర్ణయం తీసుకోవడంపై పార్టీలోని చాలా మంది గుర్రుగా ఉన్నారు.అధిష్టానం ప్రకారం, మైనారిటీ వర్గానికి రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వడం అవసరమని భావించి అజారుద్దీన్‌ను ఎంపిక చేసినట్టు తెలుస్తోంది. అయితే, పార్టీ అంతర్గత వర్గాలు ఈ సాకును ప్రశ్నిస్తున్నాయి. ప్రాతినిత్యం పేరుతో ఓటమి పొందిన అభ్యర్థికి పదవి ఇవ్వడం ప్రోత్సాహకమా, లేక పార్టీ క్రమశిక్షణకు భంగమా అన్న దానిపై చర్చ మొదలైంది. దీనినినే ఇప్పుడు నేతలంతా తప్పుపడుతున్నారు.ఇక నామినేటెడ్ పోస్టుల విషయంలోను సీనియర్లలో అసంతృప్తి వ్యక్తమవుతోంది. మధుయాష్కీ గౌడ్, జగ్గారెడ్డి వంటి నేతలు ఎమ్మెల్యేలను తప్ప ఇతరులకు నామినేటెడ్ పోస్టులు ఇవ్వడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కొంతమంది సీనియర్ సభ్యులు మీడియాకు ఆఫ్ ద రికార్డ్‌గా, పార్టీ జూబ్లీహిల్స్‌లో ఓడిపోవడం అజారుద్దీన్ వైరివిధానం అని గుసగుసలాడుతున్నారు. ఈ వివాదం రాష్ట్ర కాంగ్రెస్‌లో కొత్త శక్తి సమీకరణలకు తెరతీసే అవకాశముందని భావిస్తున్నారు.మొత్తంగా అజార్ మంత్రి పదవి మరోసారి కాంగ్రెస్‌లో సీనియర్?యువ వర్గాల మధ్య చిచ్చు పెట్టింది. అధిష్టానం ఎలాంటి సమీక్ష చేపట్టి అసంతృప్తులను చక్కదిద్దుతుందనే దానిపైనే పార్టీ అంతర్గత ఐక్యత ఆధారపడి ఉంటుంది.

# మరో వివాదంలో చిక్కుకున్న వైసిపి నాయకురాలు విడదల రజిని



గుంటూరు మాజీ మంత్రి, వైకాపా నాయకురాలు విడదల రజిని మరో వివాదంలో చిక్కుకున,?నారు. రజిని మంత్రిగా ఉన్నప్పుడు ఉద్యోగాలు ఇప్పిస్తామని తమ వద్ద సుమారు ఐదు కోట్లు తీసుకుని మోసం చేసిందని బాధితులు ఎస్పీకి ఫిర్యాదు చేసారు. రజిని పిఎలు శ్రీకాంత్ ,రామకృష్ణ, ఫణి,శ్రీ గణేష్ కి డబ్బులు ఇచ్చామని తెలిపారు. తాము డబ్బులు కట్టిన వివరాలతో సహా వచ్చి ఫిర్యాదు చేశారు. రజినిపై వరుస ఫిర్యాదులు వస్తున్న సంగతి తెలిసిందే.

# 895 కోట్ల బంగారం చోరీ

పారిస్, నవంబర్ 4, పారిస్‌లోని ప్రఖ్యాత లవ్రే మ్యూజియంలో అక్టోబరు 19న జరిగిన చోరీ ఘటన యావత్తు ప్రపంచాన్ని నివ్వేరపోయేలా చేసింది. కేవలం నిమిషాల వ్యవధిలో విలువైన ఆభరణాలు సహా రూ. 895 కోట్ల విలువైన వస్తువులను దొంగలు ఎత్తుకెళ్లారు. తాజాగా, ఈ కేసులో విస్తుపోయే విషయం వెలుగులోకి వచ్చింది. చిన్న చిన్న చోరీలు చేసే ఓ సాధారణ దొంగల ముఠా మ్యూజియంలో ఆభరణాలు ఎత్తుకెళ్లినట్టు పారిస్ ప్రాసిక్యూటర్ లారే బేకువా వెల్లడించారు. అత్యంత భద్రత కలిగిన లవ్రే మ్యూజియంలో దోపిడీని కరుడుగట్టిన నేరస్థుల ముఠా చేయలేదని చెప్పారు. సాధారణ నేరాలకు పాల్పడే ముఠాయే ఈ చోరీ చేసుంటుందని లారే బేకువా పేర్కొన్నారు. కాగా, దీని తర్వాత ఫ్రాన్స్‌లోని మరో మ్యూజియంలోనూ చోరీ జరిగిన సంగతి తెలిసిందే.మ్యూజియం చోరీ కేసులో నలుగురు అనుమానితుల్లో ఇప్పటి వరకూ ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. వ వారి నేర చరిత్రను పరిశీలిస్తే వ్యవస్థీకృత ముఠాకు చెందిన దొంగలుగా కనిపించడం లేదని ఆయన అన్నారు. గతంలో శివారు ప్రాంతాల్లో వారు చిన్న చిన్న నేరాలకు పాల్పడినట్లు అభియోగాలు ఉన్నాయని వివరించారు. అరెస్టయిన ముగ్గురూ స్థానికులేనని, వారిలో ఒక మహిళ కూడా ఉందని, ఆమె వీరిలో ఒకరికి గర్ల్ ఫ్రెండ్ అని ప్రాసిక్యూటర్ లారే బేకువా వెల్లడించారు.పరారీలో ఉన్న నాలుగో వ్యక్తి కోసం గాలిస్తున్నామని, దోపిడీకి ప్రధాని సూత్రధాని అతడే అయి ఉంటాడని ఫ్రాన్స్ హోం మంత్రి లారెన్ నిజ్ పేర్కొన్నారు. చోరీ అనంతరం వజ్రాలు, వైఢూర్యాలు పొదిగిన బంగారు కిరీటంతో పాటు వారు ఉపయోగించిన కొన్ని పరికరాలు, గ్లోవ్స్‌ను అక్కడే వదిలేసి పరారయ్యారని ఆయన చెప్పారు. ఘటనా స్థలిలో పరిస్థితులను చూస్తే ఇది వ్యవస్థీకృత నేరాల ముఠా పనిగా కనిపించడం లేదని ఆయన అభిప్రాయపడ్డారు.గత నెల 19న పట్టపగలే పారిస్‌లోని లవ్రే మ్యూజియంలో చోరీ జరిగింది. మ్యూజియం వెనుక భాగం నుంచి దుండగులు లోనికి ప్రవేశించారు. రెండో అంతస్తులోని నెపోలియన్ కాలం నాటి వస్తువులు, ఆభరణాలు ఉన్న గ్యాలరీలోకి చొరబడి అందులోని తొమ్మిది వస్తువులను ఎత్తుకెళ్లారు. వీటి విలువ 88 మిలియన్ యూరోలు (భారత కరెన్సీలో దాదాపు రూ. 895 కోట్లు)గా అంచనా వేశారు.

చోరీ జరిగిన వారం తర్వాత అనుమానితులుగా భావిస్తోన్న ఇద్దర్ని పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిలో ఒకరు 2010 నుంచి ఫ్రాన్స్‌లో నివసిస్తున్న అల్జీరియా పౌరుడు. అల్జీరియాకి విమానం ఎక్కే ప్రయత్నంలో అతడ్ని పారిస్ ఎయిర్‌పోర్ట్‌లోనే అరెస్ట్ చేశారు. అరెస్టైన ఈ ఇద్దరు అనుమానితులు ఉత్తర పారిస్‌లోని అబేరివిల్లిరీస్‌లోని ఓ ఇంట్లో ఉంటున్నట్టు చెప్పారు

# సెక్స్ స్కాంలో ఆంద్రూ...

లండన్, నవంబర్ 4, (న్యూస్ పల్స్) సమాజంలో ఒక స్థాయి ఉన్న వ్యక్తులు తమ గొప్పదనాన్ని కొనసాగించాలి. తమ స్థాయికి తగ్గట్టు పనులు చేయాలి.

అలాకాకుండా అడ్డగోలుగా వ్యవహరిస్తే.. పిచ్చి పిచ్చి పనులు చేస్తే పరువు పోగొట్టుకోవాల్సి వస్తుంది. చివరికి వీధిన కూడా పడాల్సి వస్తుంది. ఈ సంఘటన కూడా అటువంటిదే. కాకపోతే ఇందులో వ్యక్తులు చాలా గొప్ప వాళ్ళు. సమాజంలో ఒక స్థాయికి మించిన పేరు సంపాదించి.. సమాజాన్ని ప్రభావితం చేయగల స్థాయి ఉన్నవారు. ఇంతకీ ఏం జరిగిందంటే..ఇటీవల అగ్రరాజ్యం అమెరికాను సె×× కుంభకోణం ఓ కుదుపు కుదిపింది. ఈ కేసుకు సంబంధించిన పత్రాలలో రాజకీయ నాయకులు, ధనవంతులు ఉన్నారని ప్రచారం జరిగింది. అక్కడి మీడియా కూడా ఇదే స్థాయిలో వార్తలు రాసింది. అయితే ఇప్పుడు ఇందులో బ్రిటన్ యువరాజు అంద్రు ఉన్నారని తెలుస్తోంది. ఆయన పేరు కూడా బయటికి రావడం సంచలనం కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో బ్రిటన్ రాజు చార్లెస్ 111తన సోదరుడిపై కీలక నిర్ణయం తీసుకున్నాడు. అంద్రు కు ఉన్న అతను అర్హతలను మొత్తం తొలగించాడు. బలవంతంగా ఇంట్లో నుంచి గెంటించాడు. ఇదే విషయాన్ని బకింగ్ హం ప్యాలెస్ ఒక ప్రకటనలో పేర్కొంది.చార్లెస్ దివంగత రెండవ ఎలిజబెత్ కుమారుడు. చార్లెస్ తమ్ముడే ఆంద్రు. జెఫ్రీ ఎప్స్టె సె×× కుంభకోణంలో కీలక పత్రాలు వెలుగు చూశాయి.

అందులో ఆంద్రు పేరు బయటికి వచ్చింది. అప్పటినుంచి ఆయన తీవ్రమైన డిప్రెషన్లో ఉన్నారు. రాజకుటుంబంలో వ్యక్తి ఇలా చేయడంతో బ్రిటన్ మీడియా ప్రధానంగా కథనాలు రాసింది. తినే పద్యంలో ఆంద్రు తన రాయల్ టైటిల్ డ్యూక్ ఆఫ్ యార్క్ ను వదులుకోవాల్సి వచ్చింది. అంతేకాదు అతనికున్న అర్హతలు.. మర్యాదలు.. బిరుదులను చార్లెస్ తొలగించాడు. అంతేకాదు లండన్ ప్రాంతంలో ఉన్న విండ్సర్ ఎస్టేట్ మొత్తానికి ఖాళీ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆంద్రు తూర్పు ఇంగ్లాండ్ ప్రాంతంలోని సాండ్రింగ్ హోమ్ ప్రైవేట్ ఎస్టేట్లోకి వెళ్తారని తెలుస్తోంది.తనపై వస్తున్న అభియోగాలు కుట్రపూరితంగా చేర్చారని ఆంద్రు చెబుతున్నప్పటికీ చార్లెస్ వినిపించుకోలేదని ప్రచార జరుగుతోంది. రాజ కుటుంబం కావడంతో ప్రజల దృష్టిలో తప్పుడు పనులు చేసిన వారిగా ఉండకూడదనే ఉద్దేశంతో ఈ చర్యలు తీసుకుంటున్నట్టు చార్లెస్ పేర్కొన్నట్టు బ్రిటన్ మీడియా చెబుతోంది. చార్లెస్, ఆయన భార్య కెమిల్లా ఈ కుంభకోణంలో బాధితుల వైపు ఉంటారని ప్రచారం జరుగుతోంది. ఇక ఈ కుంభకోణంలో అగ్రరాజ్యం లో ఉన్న కొంతమంది పెద్దలు ఉన్నట్టు తెలుస్తోంది. ఇక అమెరికాకు చెందిన ఓ యువతి ఆంద్రు పై అనేక రకాలుగా ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తనకు 17 సంవత్సరాల వయసు ఉన్నప్పుడు ఆంద్రు తనపై మూడుసార్లు లైంగిక దాడికి పాల్పడినట్టు ఆమె ఆరోపించింది. ఇటీవల ఆ యువతి ఒక పుస్తకం రాసింది. ఆ పుస్తక విడుదల సమయంలో ఆంద్రు పేరు ప్రస్తావనకు వచ్చింది. ఆ తర్వాత అతని పేరు అటు అమెరికా నుంచి మొదలుపెడితే బ్రిటన్ మీడియా వరకు మారుమోగిపోయింద ?. అందువల్లే ప్రిన్స్ చార్లెస్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## టీడీపీ ఓట్లు ఎటూ...

హైదరాబాద్, నవంబర్ 4, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఉత్కంఠ రేపుతోంది. ప్రచార గడువు దగ్గరపడుతుండటంతో పాటు..పోలింగ్ డేట్ ముంచుకొస్తున్నా కొద్దీ..పార్టీలు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. జూబ్లీహిల్స్ బైపోల్‌లో అన్ని ప్రధాన పార్టీల నుంచి అభ్యర్థులు బరిలో ఉన్నారు. టీడీపీ, జనసేనలు ఎన్డీఏ కూటమిలో ఉండటంతో బీజేపీ సపోర్ట్ తమ అభ్యర్థికేనన్నది కమలనాథుల అంచనా.అయితే అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ కూడా కమ్మ ఓటర్లపై గట్టిగానే గురి పెట్టాయి. ఈ నేపథ్యంలో జూబ్లీహిల్స్‌లో ఉన్న టీడీపీ సానుభూతి పరులు, కమ్మ సామాజికవర్గం ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపుతారనేది ఆసక్తికరంగా మారింది. మూడు ప్రధాన పార్టీలు 22వేల కమ్మ ఓటర్లపై ఎవరికి వాళ్లే లెక్కలు వేసుకుంటున్నాయి.టీడీపీ సానుభూతి పరుతలతో పాటు, కమ్మ ఓటర్లు తమకే మద్దతు ఇస్తారని బీజేపీ చెప్పుకుంటోంది. అటు చంద్రబాబు, సీఎం రేవంత్ రెడ్డి ఇద్దరు సన్నిహితులు కావడంతో కమ్మం సామాజికవర్గం ఓటర్లతో పాటు టీడీపీ ఓట్లు కూడా తమకే పోలరైజ్ అవుతాయని కాంగ్రెస్ అంచనా వేస్తోంది. ఈ క్రమంలో ఎవరికి వారు ఆ రెండు పార్టీలు టీడీపీ, కమ్మ వర్గం ఓటర్ల కోసం తెరవెనుక ప్రయత్నాలు చేస్తున్నాయి.మాగంటి గోపినాథ్ రాజకీయ ప్రస్థానం టీడీపీలోనే స్టార్ట్ అయింది. ఆయన ఎన్టీఆర్ హయాం నుంచి టీడీపీలో పనిచేశారు. తెలుగు యువత అధ్యక్షుడిగా పనిచేసిన గోపినాథ్..మొదటిసారి 2014లో టీడీపీ ఎమ్మెల్యేగానే గెలిచారు. ఆ తర్వాత ఆయన బీఆర్ఎస్‌లో చేరి వరుసగా రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. టీడీపీ నుంచి బీఆర్ఎస్‌లో చేరినప్పటికీ..టీడీపీ సానుభూతిపరులు, కమ్మ ఓటర్లు మాగంటి గోపినాథ్‌కు ఆయన వెంటే నడిచారు.మాగంటి గోపినాథ్ మూడుసార్లు జూబ్లీహిల్స్ నుంచి గెలవడానికి టీడీపీ సానుభూతిపరుల ఓట్లు, కమ్మ సామాజికవర్గం మద్దతు కీలకంగా చెబుతున్నారు. మాగంటి గోపినాథ్‌ది కూడా కమ్మ సామాజికవర్గమే కావడంతో.. టీడీపీ సానుభూతి పరులు, కమ్మ ఓటర్లు తమవైపే ఉంటారని బీఆర్ఎస్ భావిస్తోంది. వాళ్లంతా మాగంటి గోపినాథ్‌కు మద్దతుగా నిలిచినట్లేగానే..సునీతమ్మకు అండగా నిలుస్తారన్న అంచనాల్లో కారు పార్టీ లీడర్లు ఉన్నారట.జూబ్లీహిల్స్‌లో డిసైడింగ్ ఫ్యాక్టర్‌గా..దాదాపు 22వేల మంది కమ్మం సామాజికవర్గం ఓటర్లు ఉన్నారని..వాళ్లను ఆకర్శించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నాయి. ఖమ్మం జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ తరఫున కమ్మ నేతలతో టచ్‌లోకి వెళ్లి తమవైపు తిప్పుకునేందుకు చక్రం తిప్పారట. ఆ తర్వాత నేతలంతా సీఎంను కలిశారు.ఆ సందర్భంలోనే అమీర్‌పేటలో మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యం ఇవ్వాలని కమ్మ నేతలు కోరినట్టు టాక్. ఈ నేపథ్యంలో రోడ్‌షోలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. వాస్తవానికి కమ్మ నేతలంతా తెలుగుదేశం పార్టీని తమ ఇంటి పార్టీగా చెప్పుకుంటారు. తెలంగాణలోనూ కమ్మ ఓటర్లు టీడీపీగా మద్దతుగా నిలుస్తుంటారు.కమ్మ నేతలంతా సీఎం రేవంత్‌ను కలవడంతో..బీఆర్ఎస్ నేతలు అలర్ట్ అయ్యారు. ఆ వెంటనే ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నేతలను రంగంలోకి దింపినట్టు తెలుస్తోంది. మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతమధుకు ఇంచార్జ్ బాధ్యతలు అప్పగించారని అంటున్నారు. దాంతో ఇద్దరు నాయకులు కమ్మ సామాజికవర్గం నాయకులకు టచ్‌లోకి వెళ్లారట. ఇలా కమ్మ ఓటర్ల మద్దతుపై ఎవరికి అంచనాలు..ఎవరి లెక్కలు వారికి ఉన్నాయి. టీడీపీ సానుభూతి పరులు, కమ్మ ఓటర్లు ఎటువైపు మొగ్గుచూపారో తెలియాలంటే మాత్రం ఈనెల 14వరకు వెయిట్ చేయాల్సిందే.

# కవిత ప్లాన్ మాములుగా లేదుగా



నిజామాబాద్, నవంబర్ 4,జాగృతి జనం బాటతో ప్రజల్లోకి వెళ్తున్నా ఎమ్మెల్సీ కవిత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. రాజకీయాల్లో కీరోల్ పోషించేలా సరికొత్త ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే సొంత కుంపటి కోసం గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్న కవిత..వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు జిల్లాల పర్యటన పెట్టుకున్నారు. వచ్చే ఏడాది మార్చి లేకపోతే ఏప్రిల్లో కవిత పార్టీ పెడుతారని..ఇప్పుడున్న తెలంగాణ జాగృతినే పార్టీగా మారుస్తారని ప్రచారం జరుగుతోంది.అయితే వచ్చే ఏప్రిల్లో తాను పార్టీ రిజిస్టర్ చేసి..ఎన్నికల గుర్తు వచ్చేలోపు చాలా ఎన్నికలు వస్తాయని లెక్కలు వేసుకుంటోందట కవిత. ఖైరతాబాద్ బైపోల్ రావొచ్చని అంచనా వేస్తున్నారట. అలాగే లోకల్ బాడీ పోల్స్..గ్రేటర్ ఎన్నికలు కూడా జరిగే అవకశాలున్నాయి. దీంతో ఈ అన్ని ఎన్నికల్లో కూడా పోటీ చేయాలని కవిత భావిస్తున్నారట. జాగృతి ఇంకా పార్టీగా ఆవిర్భవించకపోవడంతో పాటు పార్టీ గుర్తు కూడా లేకపోవడంతో ఆల్టర్నేట్ ఆప్షన్స్ మీద ఫోకస్ పెట్టారట కవిత. భవిష్యత్ జరిగే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ గుర్తుపై తన అభ్యర్థులను బరిలోకి దింపాలని చూస్తున్నారట కవిత.ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్ పార్టీ.. రాష్ట్రంలో రెబల్స్కు కేరాఫ్ గా ఉంటుంది. ప్రధాన రాజకీయ పార్టీల నుంచి టికెట్ దక్కని నేతలు ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం గుర్తుపై పోటీ చేసి..టికెట్ ఇవ్వని పార్టీలకు సవాల్ చేస్తుంటారు. భారీగా ఓట్లు చీల్చి తమ సత్తా చాటే ప్రయత్నం చేస్తుంటారు. గత ఎన్నికల్లో రామగుండం బీఆర్ఎస్ రెబల్గా పోటీ చేసిన మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సింహం గుర్తుపై పోటీ చేసి గెలుపొందారు.లోకల్ బాడీ ఎన్నికల్లోనూ ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులు సత్తా చాటారు. నేతాజి సుభాష్ చంద్రబోస్ ఐడియాలజీతో పురుడు పోసుకున్న పార్టీ కావడం..ఆ పార్టీ సింబల్ సింహం గుర్తు కావడంతో పోటీ చేయడానికి ఆసక్తి చూపుతుంటారు నేతలు. ఇప్పుడు బీఆర్ఎస్ టార్గెట్గా జనాల్లోకి వెళ్తున్న కవితకు సింహం తోడైతే రాజకీయాల్లో గర్జించడం ఇంకా ఈజీ అవుతుందని లెక్కలు వేస్తున్నారట జ్యోతిష్యులు.రెబల్స్ కు కేరాఫ్గా ఉన్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి కవిత లాంటి కరిజ్మా లీడర్ తోడైతే ఆ పార్టీకి జన బలం పెరిగే ఛాన్స్ ఉండగా..కవితకు కూడా ఆ పార్టీ సింబల్ కలిసి వస్తుందని భావిస్తున్నారట. అయితే సెంటిమెంట్, జాతకాలను విశ్వసించే కవితకు?సింహం గుర్తు పొలిటికల్ గా కలిసి వస్తుందని జ్యోతిష్యులు, పండితులు కూడా చెప్పారట.అందుకే సింహం సింబల్ తో ప్రచారం సాగించాలనుకుంటున్నారట. ఇప్పటికే ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నేతలు..ఓ సింగరేణి కార్మిక సంఘ నాయకుడి మధ్యవర్తిత్వంతో కవితతో భేటీ అయినట్లుగా ప్రచారం జరుగుతుంది. కవితకు మెజారిటీ సీట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తుండగా చర్చలు మాత్రం ఓ కొలిక్కి రాలేదట. అన్నీ అనుకున్నట్లు జరిగితే రానున్న స్థానిక ఎన్నికలే కవితకు తొలి టార్గెట్ అవడం ఖాయం.

# కోకాపేటలో మళ్లీ భూముల వేలం

హైదరాబాద్, నవంబర్ 4, హెచ్ఎండీఏ భూముల అమ్మకాలకు మంచి స్పందన వస్తోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరిన్ని స్థలాలను వేలం వేయడానికి సిద్ధమవుతోంది. కోకాపేట, కూకట్పల్లిలో 47 ఎకరాల భూమిని వేలం వేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. కోకాపేటలో ఎకరా ప్రారంభ ధర రూ.99 కోట్లు, కూకట్పల్లిలో రూ.75 కోట్లుగా నిర్ణయించినట్లు సమాచారం. ఈ వేలం ద్వారా ప్రభుత్వానికి రూ.4,000 కోట్లు సమకూరే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాల్సి ఉంది.హెచ్ఎండీఏ పరిధిలోని స్థలాల అమ్మకాలకు.. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. దీంతో మరిన్ని స్థలాలను వేలం వేయాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా కోకాపేట, కూకట్పల్లి ప్రాంతాల్లో హెచ్ఎండీఏ భూములు వేలం వేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. ఇంతకుమందు కోకాపేటలో భూముల వేలానికి అనూహ్య స్పందన వచ్చింది. ఎకరం రికార్డు స్థాయిలో ధర పలికిన విషయం తెలిసిందే. త్వరలో వేలం వేసే స్థలాలు ఎంత ధర పలుకుతాయి అన్న విషయంపై ఆసక్తి నెలకొంది.హైదరాబాద్లో అత్యంత కీలకమైన ప్రాంతాలైన కోకాపేటలోని నియోపోలీస్, కూకట్పల్లి పరిధిలో ఉన్న మూసాపేట వై జంక్షన్ వద్ద భూముల అమ్మకానికి హెచ్ఎండీఏ ప్రణాళికలు చేస్తున్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాంతాల్లో మొత్తం 47 ఎకరాల భూమిని వేలం వేయనున్నట్లు తెలుస్తోంది. కోకాపేట నియోపోలీస్లో 32 ఎకరాలు, కూకట్పల్లి వై జంక్షన్ వద్ద 15 ఎకరాల భూమి అమ్మకానికి సిద్ధమైనట్లు ప్రచారం జరుగుతోంది.కోకాపేట నియోపోలీస్లో ఎకరా ప్రారంభ ధర రూ. 99 కోట్లుగా నిర్ణయించినట్లు సమాచారం. ఇక కూకట్పల్లి వై జంక్షన్ వద్ద ఎకరా ప్రారంభ ధర రూ. 75 కోట్లుగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భూముల వేలం ద్వారా దాదాపు రూ. 4,000 కోట్లు వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం అంచనా వేస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. ఆన్లైన్లో జరిగే ఈ వేలం పాటను నవంబర్ 24, 28.. డిసెంబర్ 3, 5 తేదీల్లో నిర్వహించనున్నట్లు తెలుస్తోంది.కోకాపేటలోని నియోపోలిస్లో 25 ఎకరాల భూమిని వేలం వేయడానికి హెచ్ఎండీఏ సిద్ధమవుతున్నట్లు.. దీని ద్వారా రూ.3 వేల కోట్ల ఆదాయం పొందాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఇప్పుడు 32 ఎకరాలు వేలం వేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ విషయంపై హెచ్ఎండీఏ స్పష్టత ఇవ్వాల్సి ఉంది. 2022లో కోకాపేట నియోపోలీస్లో జరిగిన వేలంలో ఎకరా రూ.100.75 కోట్లు పలికి రికార్డు సృష్టించింది. ఒకవేళ ఈసారి వేలం జరిగితే కూడా భారీ స్పందన ఉంటుందని అంచనాలు ఉన్నాయి.మరోవైపు, గత నెలలో హైదరాబాద్ రియల్ ఎస్టేట్ చరిత్రలో సరికొత్త రికార్డు సృష్టించింది.

నగరంలోని అత్యంత ఖరీదైన ప్రాంతమైన రాయదుర్గంలో.. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (టీజీఐఐసీ) నిర్వహించిన వేలంలో ఎకరం భూమికి రికార్డు స్థాయిలో రూ.177 కోట్లకు అమ్ముడుపోయింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు నిర్వహించిన వేలాల్లోనే అత్యధిక ధర కావడం

## 9 నుంచి ఉద్యోగుల సమ్మెఆందోళన బాట

హైదరాబాద్, నవంబర్ 4, టీచర్లు, ప్రభుత్వ పెన్షనర్లు, సీపీఎస్ ఉద్యోగులు తమ హక్కులు, బకాయిలు, పీఆర్సీ సాధించుకునేందుకు పోరుకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రప్రభుత్వం తమకిచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, తమ డిమాండ్ల సాధనకు ఇక ఉద్యమ బాటే సరైనదని భావిస్తున్నారు. తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేదంటే పోరు తప్పదని ఉపాధ్యాయ సంఘాల్లో ఒకటైన తెలంగాణ పీఆర్టీయూ ఇప్పటికే అల్టిమేటం జారీ చేసింది.అందుకు డిసెంబర్ 9వ తేదీని డెడ్లైన్ విధించింది. ఈహెచ్ఎస్ స్కీం అమలు చేయాలనే డిమాం డ్తో తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఈనెల 11న అన్ని జిల్లాల్లో నిరాహార దీక్షలు చేపట్టనుంది. అలాగే పెన్ష నర్ల జేఏసీ సైతం తమ బెనిఫిట్స్ సాధ న కోసం పెన్షనర్లు, వారి కుటుంబ సభ్యులతో కలిసి 17న ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నది.కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం (ఎన్ఎంఓపీఎస్) 25న 'చలో ఢిల్లీ'కి పిలుపునిచ్చింది. అదే బాటలో మరికొన్ని టీచర్ సంఘాలు ఉద్యమ బాట పట్టనున్నాయి. వీరి నిరసనలు, దీక్షలతో నవంబర్, డిసెంబర్ మాసాలు హోరెత్తనున్నాయి.కేంద్ర ప్రభుత్వం ఒకవైపు 8వ పే కమిషన్ ప్రకటించి కేంద్ర ప్రభుత్వఉద్యోగులకు తీపికబురు అందిస్తుంటే, రాష్ట్రప్రభుత్వం మాత్రం తమకు మొండిచేయే చూపిస్తుందని ఉద్యోగులు, టీచర్లు వాపోతున్నారు. డీఏ బకాయిలు 2022 జూలై నుంచి (ఐదు డీఏలు) పెండింగ్లో ఉన్నాయని, అసలు పీఆర్సీ ఊసే ఎత్తడం లేదని మండిపడుతున్నారు. కనీసం దసరాకో, దీపావళికో ఒక డీఏ అయినా ఇవ్వాలని కోరినా స్పందన లేదని అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాము అధికారంలో కి వచ్చిన ఆరు నెలల్లో పీఆర్సీ ప్రకటిస్తామన్న కాంగ్రెస్ ఇప్పటివరకు దాని ఊసే ఎత్తడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పాత పీఆర్సీ గడువు ముగిసి రెండేళ్లవుతోంది. ఇప్పటివరకు కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి అప్పగించలేదు. ఉద్యోగుల డిమాండ్ మేరకు ప్రభుత్వం 50 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలంటే రూ.10 వేల కోట్లు అవసరం. అలాగే రెండు డీఏలు ఇవ్వాలంటే కనీసం రూ.300 కోట్లు సమీకరించాల్సి ఉంది. రాష్ట్రప్రభుత్వం గతనెలలో ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.721 కోట్ల పెండింగ్ బకాయిలు విడుదల చేసింది. ఈనెలలోనూ మరికొంత చెల్లించాల్సి ఉంది.అదెప్పుడు విడుదలవుతుందో తెలియదు. అలాగే ఈహెచ్ఎస్ పథకం కింద ఆరోగ్య కార్డుల జారీ ఎప్పుడు జారీ అవుతాయో తెలియడం లేదు. కార్డుల్లేకపోవడంతో ఉద్యోగులు, పెన్షనర్లు ప్రస్తుతం వైద్యఖర్చులు సొంతంగా పెట్టుకుంటున్నారు. అలాగే సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ స్కీంను అమలు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన ప్రభుత్వం, ఆ హామీని నెరవేర్చాలని కోరుతున్నారు. కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఈనెల 25న ఎన్ఓంపీఎస్ ఆధ్వర్యంలో బహిరంగ సభ జరుగనున్నది.

## బిచ్చగాళ్లు అప్డేట్ అయ్యారోచ్

నల్గోండ అడుక్కునే బిచ్చగాళ్లు అప్డేట్ అయ్యారు. ఇప్పుడు స్కానర్లు పెట్టుకొని.. దానం చేయండి బాబూ అంటున్నారు. ఈ దృశ్యం మచ్చ గిరి లక్ష్మీనరసింహస్వామి గుట్టపై చోటు చేసుకుంది. బిచ్చం అడిగితే అందరూ చిల్లర లేవు.. ఫోన్ పే, గూగుల్ పే ఉంది" అని చెప్తున్నారని ఒక బిచ్చగాడు ఫోన్ పే స్కానర్ పట్టుకొని అడుక్కుంటున్నాడు.

## నల్గోండలో అకాల వర్షంఅందోళను అన్నదాతలు

నల్లగొండ ఉమ్మడి జిల్లా పరిధిలో పలు ప్రాంతాల్లో అకాల వర్షం కురుస్తోంది. దాంతో అన్నదాతలు ఆందోళనలో పడ్డారు. వరి, పత్తి పంట మళ్ళీ తడుస్తుండటంతో.. రైతుల బాధ వర్ణనాతీతం. సకాలంలో ధాన్యం కొనుగోలు చేయడంలో అధికార యంత్రాంగం వైఫల్యంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. పలు ఐకేపీ, పీయేసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. ఇప్పటికే మెంథా తుఫాన్ ఎఫెక్టుతో ఇబ్బందులు పడ్డ రైతులను.. ప్రస్తుత వర్షాలు మరింత భయపెడుతున్నాయి. వలిగొండ, బీబీనగర్, పోచంపల్లి, బోనగిరి మండలాల్లో ధాన్యం తడవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

# తులం బంగారం వదిలేయండి పొన్నానికి షాకిచ్చిన ఓటర్లు

హైదరాబాద్, నవంబర్ 4, కప్పుడు ఎన్నికల్లో నిలబడే అభ్యర్థులు ప్రజా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చేవారు.. కానీ ఇప్పుడు సమస్యల పరిష్కారాన్ని పక్కనపెడుతున్నారు. అసలు సమస్యను ప్రస్తావించడానికి కూడా నాయకులు ఒప్పుకోవడం లేదు. కేవలం సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వస్తున్నారు.

ఒకరకంగా చెప్పాలంటే ప్రజలను సోమరిపోతులను చేస్తున్నారు. ఉచితంగా బియ్యం.. ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం.. ఉచితంగా విద్యుత్తు.. ఉచితంగా గ్యాస్.. పింఛన్లు పంపిణీ చేస్తూ రాష్ట్ర ఖజానాలను దివాలా తీయిస్తున్నారు.

దీంతో బడ్జెట్ మొత్తం అప్పులకు.. వడ్డీ చెల్లింపులకు.. సంక్షేమ పథకాలకు మాత్రమే సరిపోతుంది. దీర్ఘకాలిక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే డబ్బులు లేకపోవడంతో సమస్యలు ఎక్కడికక్కడే పేరుకు పోతున్నాయి.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఈ పార్టీ ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చింది. అందులో ప్రధానమైనది కళ్యాణ లక్ష్మి పథకం లో భాగంగా ఆడవాళ్లకు లక్ష రూపాయలు చెక్కుతో పాటు, తులం బంగారం కూడా ఇస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ.. ఇప్పటివరకు కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ప్రభుత్వం తులం బంగారం ఇవ్వలేకపోయింది. కేవలం ప్రభుత్వం ద్వారా వచ్చే లక్ష రూపాయల చెక్కును మాత్రమే అందిస్తోంది. దీనిపై ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తోంది. అలవికాని హామీలు ఇచ్చి.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని ఆరోపిస్తోంది.ఇదే విషయాన్ని ఓ ప్రైవేట్ న్యూస్ ఛానల్ లో పనిచేసే సీనియర్ జర్నలిస్టు ప్రస్తావించారు. కాంగ్రెస్ పార్టీలో కీలక నాయకుడిగా.. తెలంగాణ ప్రభుత్వంలో కీలకమైన శాఖకు మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ ను ప్రశ్నించారు. దీనిపై పొన్నం ప్రభాకర్ నీళ్లు నమిలారు. బంగారం తులం ధర లక్ష రూపాయలకు మించి ఉండడంతో తాము ఆ హామీని అమలు చేయలేకపోతున్నామని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఇప్పుడంటే తులం బంగారం ధర లక్షకి మించి ఉంది. కానీ సరిగా రెండు సంవత్సరాల క్రితం బంగారం ధర ఈ స్థాయిలో లేదు. అయినప్పటికీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగా కాంగ్రెస్ ప్రభుత్వం బంగారాన్ని ఇవ్వలేదు. దీంతో లబ్ధిదారుల్లో ఆగ్రహా వేషాలు వ్యక్తం అవుతున్నాయి. వాస్తవానికి కల్యాణ లక్ష్మికి ప్రతి ఏడాది బడ్జెట్ కేటాయింపులు ఉంటాయి.. వాటి ఆధారంగానే ఖర్చులు జరుగుతుంటాయి. వాటి గురించి తెలిసి కూడా కాంగ్రెస్ పార్టీ నాయకులు తులం బంగారం హామీ ఇవ్వడం విశేషం.

పైగా ఆ హామీని నిలబెట్టుకోలేక ఇప్పుడు నానా తంటాలు పడుతుండడం గమనార్హం. పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలను గులాబీ పార్టీ సోషల్ మీడియా విభాగం విపరీతంగా సర్కులేట్ చేస్తోంది. ఇది కాంగ్రెస్ పార్టీ నాయకుల అసలు ముఖచిత్రం అంటూ ఆరోపిస్తోంది.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం

## కూలీలకు రూ.600, విద్యార్థులకు రోజుకు రూ.1000

హైదరాబాద్, నవంబర్ 4, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంతో దినసరి కూలీల అడ్డాలు ఖాళీగా మారాయి. రాజకీయ పార్టీలు ప్రచారానికి, పోస్టర్ల అంటించడానికి దినసరి కూలీలను వినియోగించుకుంటున్నాయి. రోజుకు రూ. 400-800 వరకు చెల్లిస్తూ, భోజనం కూడా పెడుతుండటంతో కూలీలు ఎన్నికల ప్రచారానికే మొగ్గు చూపుతున్నారు. విద్యార్థులకు కూడా ఇంటింటి ప్రచారం, ఓటర్ల జాబితా పరిశీలన పనులకు గాను రూ. 1000 చొప్పున చెల్లిస్తున్నారు. దీంతో విద్యార్థులు, దినసరి కూలీలు ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.జూబ్లీహిల్స్లో ఉప ఎన్నికకు సమయం దగ్గర పడుతోంది. దీంతో పార్టీలన్ని ప్రచార కార్యక్రమాల్లో వేగం పెంచాయి. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం.. సభలు, సమావేశాలు నిర్వహించడం వంటి కార్యక్రమాలతో అన్ని పార్టీల నేతలు ఫుల్లు బిజీగా ఉన్నారు. ఉప ఎన్నిక నేపథ్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని కార్మికుల అడ్డాలు వెలవెలబోతున్నాయి. మొన్నటి వరకు ఉదయం 8 గంటల కల్లా కూలీలతో రద్దీగా ఉండే పలు ప్రాంతాలు.. గత కొన్ని రోజులుగా ఖాళీగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే..సాధారణ రోజుల్లో ఇక్కడ ఉదయం 8 గంటల వరకే కూలీలు వచ్చి.. పని ఇచ్చే వారి కోసం ఎదురు చూసేవారు. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచార కార్యక్రమాలు మొదలైన నాటి నుంచి పరిస్థితి మారింది. అడ్డాల మీద కూలీలే కనిపించడం లేదు. కారణం.. రాజకీయ పార్టీలు ప్రచార కార్యక్రమాల కోసం దినసరి కూలీలను వినియోగించుకోవడం. ఎన్నికల ప్రచారానికి వెళ్లే నాయకుల వెంట పెద్ద సంఖ్యలో జనాలు ఉండేలా పార్టీలు శ్రద్ధ పెడుతున్నాయి. అలానే పార్టీలు జెండాలు మోయడం కోసం.. పోస్టర్లు అంటిచే పనికి కూడా జనాలు అవసరం. వీటన్నింటి కోసం పార్టీలు దినసరి కూలీలను వినియోగించుకుంటున్నాయి. పైగా వారికి కూలీ డబ్బుతోపాటు భోజనం కూడా పెడుతుండటంతో..చాలా మంది కూలీలు అడ్డాల దగ్గరకు వెళ్లకుండా నేరుగా పార్టీ కార్యాలయాలకే వెళ్లిపోతున్నారు.ఉప ఎన్నిక నేపథ్యంలో.. నియోజకవర్గంలోప్రతి రోజు రెండు పూటలా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం ప్రచారానికి వచ్చిన వారికి రూ.400 నుంచి రూ.600 వరకు ఇస్తున్నారు. అలానే ఒక పూట ప్రచారంలో పాల్గొంటే రూ.200-రూ.300 వరకు కూలీ ఇస్తున్నారు. ఓ పార్టీ అభ్యర్థి అయితే ఏకంగా రోజుకు రూ.800 కూడా ఇస్తున్నట్టు తెలిసింది. అభ్యర్థి, పార్టీ నేతలు ప్రచార సమయంలో తమ వెంట 100 మందికి తగ్గకుండా జనం ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. కష్టపడి పని చేసే అవసరం లేకుండా.. ఇటు డబ్బుకి డబ్బు, అటు కడుపు నిండా భోజనం లభిస్తుండడంతో కూలీలూ ప్రచార పనికే మొగ్గు చూపుతున్నారు.దినసరి కూలీలను మాత్రమే కాక.. విద్యార్థులను కూడా ప్రచార కార్యక్రమాలకు వినియోగించుకుంటున్నారు.

ఇంటర్, డిగ్రీ విద్యార్థులనుకు పోలింగ్ బూత్ల వారీగా ఓటర్ లిస్ట్ ఇచ్చి ఇంటింటికి పంపి.. పరిశీలన చేసే పనిని అప్పగిస్తున్నాయి పార్టీలు. దీనిలో భాగంగా విద్యార్థులు తమకు కేటాయించిన బూత్లో ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి.. అక్కడ ఓటర్ ఉన్నాడా లేదా అని చెక్ చేసి.. వారి పేరుపై టిక్ చేసుకుంటున్నారు. అలానే మొబైల్ నంబర్ కూడా తీసుకుంటున్నారు. ఇందుకు గాను విద్యార్థులకు రోజుకు రూ.1000 చొప్పున పార్టీలు చెల్లిస్తున్నాయి.

# వరంగల్ భారీ వర్షం



వరంగల్ నగరంలో భారీ వర్షం కురుస్తోంది. ఈదురు గాలులతో కూడిన వాన కురుస్తోంది. నగరవ్యాప్తంగా సుమారు 30 నిమిషాల నుంచి వర్షం కురుస్తుంది. రహదారులు జలమయమయ్యాయి. వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏనుమముల వ్యవసాయ మార్కెట్లో పత్తి, మొక్కజొన్నలు తడిసి ముద్దయ్యాయి.

## రామయ్యకు వెండి గజవాహనం వితరణ

భద్రాద్రి కొత్తగూడెం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారికి హైద్రాబాద్ కు చెందిన ఎన్నారై శంకర్ నారాయణ,రాజ్యలక్ష్మి దంపతులు సుమారు 31 కేజీల వెండితో తయారుచేసిన 40 లక్షల రూపాయల విలువ గల వెండి గజ వాహనం ను ఆలయ ఈఓ దామోదర్ రావు చేతులమీదుగా ఆలయానికి అందచేసారు. దాతలు 2022 లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మొక్కు చెల్లించుకునే విధంగా మొక్కుకున్న మొక్కుకున్న వారు ఈరోజు ఆ గజవాహనాన్ని ఆలయానికి అందచేసారు.ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలకు ఉపయోగించే విధముగా ఈ గజ వాహనం ను ఆలయ అర్చకులు ఉపయోగించనున్నారు.

## ఐలం కాలనీలో పొన్నం ప్రచారం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా యూసుఫ్ గూడా డివిజన్ లోని ఐలంకాలని లో ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ డోర్ టూ డోర్ ప్రచారం చేసారు. డోర్ టూ డోర్ ప్రచారం లో భాగంగా ప్రజా పాలన ప్రభుత్వం లో అమలు చేస్తున్న సంక్షేమం అభివృద్ధి ఏఐసీసీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్,మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రజలకు వివరించారు. నవీన్ యాదవ్ విద్యావంతుడు స్థానికుడు నిత్యం ప్రజల్లో ఉండే మనిషి జూబ్లీహిల్స్ అభివృద్ధికి పని చేస్తారని నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. మహిళలను , వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేసారు.

### జగన్ పర్యటన నేపథ్యంలో చెకోపోస్టుల ఏర్పాటు

విజయవాడ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నేడు గూడూరు మండలంలోని రామరాజుపాలెం గ్రామానికి పర్యటనకు రానుండగా పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. రామరాజు పాలెం వెళ్ళే మార్గం వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. అటుగా వెళ్ళే వారిని నిలువరించే ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ శ్రేణులు ర్యాలీగా వెళ్లడానికి అనుమతి లేదని పేర్కొన్నారు.

# తెలంగాణ ప్రజల కన్నీళ్లను అగ్నిధార గా మలిచి నిజాం పాలన మీదికి ఎక్కుపెట్టిన మహాకవి దాశరథి కృష్ణమాచార్య

### ఆయన దాశరథిగా సుప్రసిద్ధుడు.
### పద్యాన్ని పదునైన ఆయుధంగా చేసుకొని తెలంగాణ విముక్తి కోసం ఉద్యమించిన దాశరథి ప్రాతఃస్మరణీయుడు.

నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించి ఇప్పటి ఉద్యమానికీ ప్రేరణనందిస్తున్న కవి దాశరథి. దాశరథి కృష్ణమాచార్య 1925 జూలై 22న వరంగల్ జిల్లా గూడూరు గ్రామంలో జన్మించాడు. ప్రస్తుతం ఈ గ్రామం ఖమ్మం జిల్లాలో ఉంది. బాల్యం ఖమ్మం జిల్లా మధిరలో గడిచింది. ఉర్దూలో మెట్రిక్యులేషను, భోపాల్ విశ్వవిద్యాలయం నుండి ఇంటర్మీడియెట్, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు సాహిత్యంలో బిఎ చదివాడు. సంస్కృతం, ఆంగ్లం, ఉర్దూ భాషల్లో మంచి పండితుడు. చిన్నతనంలోనే పద్యం అల్లటంలో ప్రావీణ్యం సంపాదించాడు. హైదరాబాదు సంస్థానంలో నిజాం అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో పాలుపంచుకున్నాడు. ఉపాధ్యాయుడిగా, పంచాయితీ ఇన్స్పెక్టరుగా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేసాడు. సాహిత్యంలో దాశరథి అనేక ప్రక్రియల్లో కృషి చేసాడు. కథలు, నాటికలు, సినిమా పాటలు, కవితలు రాసాడు. నిజాం పాలనలో రకరకాల హింసలనుభవిస్తున్న తెలంగాణాను చూసి చలించిపోయాడు. పీడిత ప్రజల గొంతుగా మారి నినదించాడు. రైతుదే తెలంగాణము రైతుదే.ముసలి నక్కకు రాచరికంబు దక్కునే అని గర్జించాడు. దగాకోరు బటాచోరు రజాకారు పోషకుడవు, దిగిపొమ్మని జగత్తంత నగారాలు కొడుతున్నది, దిగిపోవోయ్, తెగిపోవోయ్ అని నిజామును సూటిగా గద్దిస్తూ రచనలు చేసాడు. నిరంకుశ నిజాము పాలన గురించి.. ఓ నిజాము పిశాచమా, కానరాడు నిన్ను బోలిన రాజు మాకెన్నడేని తీగలను తెంపి అగ్నిలో దింపినావు నా తెలంగాణ కోటి రతనాల వీణ ఎముకల్ మసిచేసి పొలాలు దున్ని భోషాణములన్ నవాబునకు స్వర్ణము నింపిన రైతుదే తెలంగాణము రైతుదే. ఆంధ్రమహాసభలో చైతన్యవంతమైన పాత్ర నిర్వహించి నిజాం ప్రభుత్వం చేత జైలు శిక్ష అనుభవించాడు. నిజామాబాదులోని ఇందూరు కోటలో ఆయన్ని మరో 150 మందితో ఖైదు చేసి ఉంచింది నిజాము ప్రభుత్వం. ఆయనతోపాటు ఖైదులో వట్టికోట ఆళ్వారుస్వామి కూడా ఉన్నాడు. పళ్ళు తోముకోవడానికిచ్చే బొగ్గుతో జైలు గోడల మీద పద్యాలు రాసి దెబ్బలు తిన్నాడు. మంచి ఉపన్యాసకుడు. భావప్రేరిత ప్రసంగాలతో ఊరూరా సాంస్కృతిక చైతన్యం రగిలించాడు. ఆంధ్ర సారస్వత పరిషత్తు నిర్మాతల్లో ఒకడు. 1953లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించి అధ్యక్షుడుగా జిల్లాల్లో సాహితీ చైతన్యాన్ని నిర్మించాడు. ఆంధ్రప్రదేశ్ ఆస్థాన కవిగా 1977 ఆగష్టు 15 నుండి 1983 వరకు పనిచేసాడు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతులు గెల్చుకున్నాడు. అనేక సినిమాలకు గీతాలు రచించి అభిమానుల్ని సంపాదించుకున్నాడు. మీర్జాగాలిబ్ ఉర్దూ గజళ్ళను తెలుగులోకి గాలిబ్ గీతాలు పేర అనువదించాడు. తల్లి మీద, తల్లి తెలంగాణ మీద ఆయన రచించిన పద్యాలు ఇప్పటికీ ఎందరికో ఉత్తేజాన్ని కలిగిస్తున్నాయి. 1987 నవంబరు 5 న దాశరథి మరణించాడు. చిత్ర పరిశ్రమకు దాశరథి ఆగమనం'ఇద్దరు మిత్రులు' చిత్రం ద్వారా సుప్రసిద్ధ గేయ రచయిత చిత్రపరిశ్రమకు పరిచయం అయ్యారు. ఆయనే దాశరథి. ఈ పరిచయానికి పూర్వం దాశరథి తాను తెలుగులోకి అనువదించిన గాలిబ్ గేయాలను అక్కినేని నాగేశ్వరరావుకు అంకితం చేశారు. ఆ సభకు బూర్గుల రామకృష్ణారావుగారు అధ్యక్షత వహించారు. ఆ గేయ సంపుటిని మధుసూదనరావు చదివారు. ఆ శైలి ఆయనకు బాగా నచ్చింది. మీరు సినిమాలకు పాటలు వ్రాయకూడదా? అన్నారు మధుసూదనరావు. అందుకు సమాధానంగా ''నాకు సంగీత పరిజ్ఞానం లేదు కదా ఎలా?" అన్నారు దాశరథి. "అదంతా మేం చూసుకుంటాం. మీరు వ్రాస్తారా ?" అన్నారు మధుసూదనరావు. ఒ.కె. అన్నారు దాశరథి. ఆ మర్నాడు మద్రాసు ప్రయాణమయ్యారు. తొలిసారిగా సంగీత దర్శకుడు ఎస్.రాజేశ్వరరావుతో మ్యూజిక్ సిట్టింగ్‌లో పాల్గొన్నారు దాశరథి. ట్యూన్‌కు రాస్తారా ? లేక మీరు రాస్తే నేను ట్యూన్ కట్టుకోవాలా? అనడిగారు రాజేశ్వరరావు. ట్యూన్‌కు రాయటమంటే ఏమిటి? ఆశ్చర్యంగా అడిగారు దాశరథి. అంటే 'నేను 'సరిగమలు' వ్రాసి ఇస్తే దాని ప్రకారం మీరు పదాలు వేయటం ఒక పద్ధతి. మీరు వ్రాస్తే దానికి నేను ట్యూన్ కట్టుకోవటం రెండవ పద్ధతి. ఈ రెంటిలో ఏది మీకు ఈజీ చెప్పండి' – అన్నారు రాజేశ్వరరావు. సరే మీరే ట్యూన్ ఇవ్వండి. రాస్తాను. ఛాయిస్ రాజేశ్వరరావు గారికే ఇచ్చారు దాశరథి. ట్యూన్ ఇచ్చి అలా తమలపాకు బిగిద్దామని వెళ్లారు రాజేశ్వరరావు. పది నిముషాల్లో తిరిగి వచ్చేసరికి 'రెడీ' అన్నారు దాశరథి. అప్పుడేనా? అని ఆశ్చర్యపోతూనే హార్మోనియంలో రాగాలాపన చేసి సరిచూసుకున్నారు రాజేశ్వరరావు. ఆయన ఆశ్చర్యానికి అంతులేదు. వెంటనే చరణాలకు ట్యూన్ ఇచ్చి ఇలా పక్కకు వెళ్లి మధుసూదనరావు చెవులో గుసగుసగా చెప్పారు. "అమ్మో ! ఈయన అఖండుడండీ. నేను ఇచ్చింది చాలా కష్టమైన ట్యూన్. పది నిముషాల్లో రాసి పడేసారంటే నమ్మండి" అంటూ తెగ మెచ్చుకున్నారు రాజేశ్వరరావు. ఈవిధంగా దాశరథి కలం నుండి జాలువారిన తొలి సినిమా పాట 'ఖుషీఖుషీగా నవ్వుతూ చెలాకి మాటలు రువ్వుతూ', 'పాడవేల రాధికా' అంటూ సాగింది. "ఖుషీ ఖుషీగా నవ్వుతూ" పాట ట్యూన్ ఒక ఇంగ్లీషు ఆల్బమ్ నుండి తీసుకున్నారు రాజేశ్వరరావు గారు. హైదరాబాద్‌లో ఉంటూ ఇక్కడి 'ఖవ్వాలి' పాటల తీరుతెన్నులు తెలిసిన వారు కావటంతో చిత్రంలోని ఒక ఖవ్వాలి పాటను కూడా ఆయనతో వ్రాయించారు. "నవ్వాలి నవ్వాలి నీ నవ్వులు నాకే ఇవ్వాలి" అన్న ఈ పాట "ఇద్దరు మిత్రులు" చిత్రంలోని తొలి పాట. అలా ఆయన వెండితెరపై గీతాలను శ్రోతలకు రుచి చూపించారు.



## భక్తిశ్రద్ధలతో నరసన్న తెప్పోత్సవం

కొత్తకొండ కార్తీకమాసం సందర్భంగా ప్రసిద్ధిగాంచిన కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తూర్పుగోదావరి జిల్లా అన్నవరం దత్తత దేవస్థానం కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా పూజలు నిర్వహించిన అనంతరం గ్రామోత్సవం జరిపారు. ముఖ్య అతిథులుగా రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ దంపతులు తోపాటు ఇతర నాయకులు అధికారులు పాల్గొన్నారు.తరువాత స్వామివారిని గ్రామంలో ఊరేగిస్తూ అనంతరం స్వామివారి కోనేరు వద్ద పూజలు నిర్వహించిన అనంతరం కోనేరులో పంటు మీద స్వామివారి తె ప్పోత్సవం నిర్వహించారు. ప్రాంగణమంతా గోవిందా గోవిందా అంటూ నరసింహ స్వామికి జై అంటూ భక్తులతో మారు మోగింది.

## తెలంగాణలో మరో రెండు బస్సు ప్రమాదాలు
## ప్రయాణికులకు తీవ్ర గాయాలు

హైదరాబాద్ కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణుకుంట బ్రిడ్జి వద్ద, ఉదయం 5 గంటలకు ముందు వెళ్తున్న ట్రాక్టర్ను వెనుక నుండి మెట్పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఘటనలో 15 మంది ప్రయాణికులకు తీవ్ర గాయలవ్వండతో వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. మరోవైపు నల్గొండ జిల్లా బుగ్గబావిగూడెం వద్ద, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ట్రాక్టర్ను ఢీకొట్టడంతో, తీవ్ర గాయాలపాలైన ట్రాక్టర్ లో ఉన్న నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.

## జూబ్లీ హిల్స్ లో కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బ్యానర్లు

హైదరాబాద్ ఉప ఎన్నికలు జరుగుతున్న జూబ్లీ హిల్స్ నియోజకవర్గం లో పలు చోట్ల మంగళవారం ఉదయం కాంగ్రెస్ కు వ్యతిరేకంగా బ్యానర్లు ప్రత్యక్షమయ్యాయి. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి కంటోన్మెంట్ ప్రజలం మోసపోయాం.. జూబ్లీహిల్స్ ప్రజలు మోసపోకండి అని బ్యానర్లలో పేర్కోన్నారు.

## వెలుగోడు పట్టణం లో 2వ రోజు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



వెలుగోడు పట్టణం లో 2వ రోజు ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ జరిగింది. పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో, అలాగే పేద విద్యార్థులకు ఉచిత వైద్యవిద్య అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో మాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి గారు ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోంది. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుతో, ప్రజల ఆరోగ్యం?విద్యను కాపాడే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మాజీ శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెలుగోడు పట్టణం వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారు
## తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని తెలంగాణ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఈ నెల 24వ తేదీ లోపు ఎన్నికల తేదీ ప్రకటించాలి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–ఇ ప్రకారం పంచాయతీల కాల పరిమితి ముగిసిన ఆరు నెలల్లో ఎన్నికలు నిర్వహించాలి. తాము బీసీ రిజర్వేషన్ల పట్ల మాత్రమే అభ్యంతరం తెలిపాం, ఎన్నికల నిర్వహణకు ఎలాంటి అభ్యంతరం తెలుపలేదు. బీసీ రిజర్వేషన్ గ్రామాలను పక్కనపెట్టి మిగతా గ్రామాలకు ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపిన ఎస్ఈసీ. అలా విభజించి నిర్వహించడం సరికాదని అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ నెల 24వ తేదీలోపు ఎన్నికల తేదీ ప్రకటించాలని తెలంగాణ ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

### వర్షార్పణం అయిన పంట

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద చెరువు నిండి అలుగు వెళ్లడంతో అలుగునీరు ఇండ్లలోకి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న 13 వ వార్డు వినాయక నగర్ కాలనీవాసులు..... గత నాలుగు రోజులుగా ఇండ్ల చుట్టూ నీరు చేరడం తో బయటికి రాని పరిస్థితిలో ఉండగా అధికారులు స్పందించక పోవడంతో తమ సొంత నిధులతో అలుగు వెళ్లే కాలువను వెడల్పు చేసి నీరు వెళ్లే విధంగా చేస్తున్నారు.... గత పాలకుల నిర్లక్ష్యమే తమ కాలనీ లోకి నీరు వస్తున్నాయని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం కారణంతోనే తమ ఇండ్లు మునుగుతున్నాయని, వరద నీటి లో విష సర్పాలు వస్తున్నాయని, ఇప్పటికైనా పాలకులు చౌటుప్పల్ అలుగు వెళ్లే కాలువను పెద్దగా చేయాలని కోరుతున్నారు.

## జిల్లా ఎస్పీ జన్మదిన వేడుకలు శుభాకాంక్షలు తెలిపిన అధికారులు



ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏలూరు పోలవరం నూజివీడు సబ్ డివిజన్లకు చెందిన పోలీసు అధికారులు సిబ్బంది జిల్లా ఎస్పీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఏలూరు పోలవరం నూజివీడు సబ్ డివిజన్లకు చెందిన పోలీసు అధికారులు సిబ్బంది జిల్లా ఎస్పీకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఆయనతో కేక్ కట్ చేయించారు.ఏలూరు డీఎస్పీ శ్రావణకుమార్, నూజివీడు డీఎస్పీ ప్రసాద్రావు, పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు, సిఐలు సుబ్బారావు అశోక్ కుమార్ ,కోటేశ్వరరావు, సత్యనారాయణ, మల్లేశ్వరరావు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు

## అంబర్పేట్ కిడ్నాప్ కేసులో 10 మంది అరెస్ట్

హైదరాబాద్ అంబర్పేట్ డీడీ కాలనీలో గత నెల 29వ తేదీన చోటుచేసుకున్న కిడ్నాప్ కేసును అంబర్పేట్ పోలీసులు ఛేదించారు. ఈ ఘటనలో పాలుపంచుకున్న 10 మంది నిందితులను అరెస్ట్ చేసినట్లు ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి తెలిపారు.మంత్రి శ్యామ్ అనే వ్యక్తిని కిడ్నాప్ చేసి రూ. 1.5 కోట్ల రూపాయలు డిమాండ్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. నిందితుల వద్ద నుంచి మూడు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, ఎనిమిది మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ఆరుగురు నిందితులు శ్యామ్ను అపహరించారని పోలీసులు గుర్తించారు. వారు రెంట్ కార్లలో ఈ నేరానికి పాల్పడినట్లు విచారణలో తేలింది.ప్రధాన నిందితురాలు మాధవీలత అమెరికాలో మంత్రి శ్యామ్తో వివాహం చేసుకొని మూడు సంవత్సరాల వ్యవధిలోనే విడాకులు పొందింది. గత మూడు సంవత్సరాలుగా ఆమె భర్తకు దూరంగా ఉంది. బాధితుడు శ్యామ్ తన పేరును 'అలి'గా మార్చుకొని ఫాతిమా అనే మహిళను రెండో వివాహం చేసుకున్నాడు. శ్యామ్ తండ్రి నుంచి వచ్చిన రూ.20 కోట్ల విలువైన ఆస్తిని విక్రయించినట్లు సమాచారం.ఈ గ్యాంగ్ ప్రధాన సూత్రధారి సాయి అనే వ్యక్తి రామనగర్ ప్రాంతానికి చెందినవాడని పోలీసులు తెలిపారు. మరో నిందితురాలు జీ.ప్రీతి లేడీ బౌన్సర్గా పనిచేస్తుండగా, ఎల్.సరిత అనే మరో మహిళ బాధితుడు ఉన్న అపార్ట్మెంట్లోనే ఘటనకు రెండు రోజుల ముందు నివసించి, అతని కదలికలపై నిఘా పెట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. బాధితుడిని చెర్లపల్లి ప్రాంతానికి తీసుకెళ్లి రెండు ప్రదేశాల్లో తిప్పుతూ రూ.30 లక్షలు డిమాండ్ చేసినట్లు విచారణలో తేలింది. బాధితుడు డబ్బులు సర్దుబాటు చేసుకోవడానికి తన స్నేహితుడికి ఫోన్ చేయగా, ఆ స్నేహితుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. శ్యామ్ తెలివిగా తప్పించుకుని పోలీసులకు వివరాలు తెలియజేశాడు.కేసు నమోదు చేసిన పోలీసులు 10 మందిని అరెస్ట్ చేశారు. కేసులో మిగిలిన నలుగురిని త్వరలో పట్టుకుంటామని డీసీపీ బాలస్వామి తెలిపారు.

## విశాఖపట్నంలో తెల్లవారుజామున భూప్రకంపనలు
## భయాందోళనకు గురైన స్థానికులు

విశాఖపట్నం, మంగళవారం తెల్లవారుజామున 4.24 నిమిషాలకు విశాఖపట్నం నగరాన్ని స్వల్ప భూకంపం వణికించింది. నగరంలోని పలు ప్రాంతాల్లో భూమి స్వల్పంగా కంపించడంతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. కొంతమంది నివాస ప్రాంతాల వారు భూకంపం అనిపించడంతో ఇళ్ల బయటకు పరుగులు తీశారు. ముఖ్యంగా మురళీనగర్, గాజువాక, మాధురవాడ, ఎంవిపి కాలనీ, గోపాలపట్నం ప్రాంతాల్లో తేలికపాటి వణుకులు నమోదయ్యాయని స్థానికులు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్పై 3.0 చుట్టుపక్కలగా నమోదై ఉండవచ్చని భూకంపశాఖ అంచనా వేస్తోంది. అధికారిక ధృవీకరణ కోసం నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ (ఔఆా) పరిశీలన ప్రారంభించింది.
భూకంపం తక్కువ తీవ్రతతోనే ఉన్నప్పటికీ, ప్రజల్లో ఒకింత ఆందోళన నెలకొంది. , కొందరు భయంతో ఇళ్ల బయటే రాత్రి గడిపినట్లు సమాచారం.
ప్రస్తుతం ఎలాంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వివరాలు లేవని అధికారులు తెలిపారు. అయినప్పటికీ, జాగ్రత్త చర్యలుగా ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# కరెంట్ షాక్ తో హోం గార్డ్ మృతి



వికారాబాద్ ఎస్పీ ఆఫీస్ లో పోలీస్ వెహికల్ కడుగుతుండగా కరెంట్ షాక్ వచ్చి హోంగార్డ్ శ్రీనివాస్ మృతి చెందాడు. . హోంగార్డ్ మృతి పట్ల వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి సంతాపం తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వివరాలు తెలుసుకున్నారు.

## భార్యను హతమార్చిన భర్త

యానాం స్థానిక బల్లవారి వీధిలో ఓ ఇంట్లో అద్దెకుంటున్న భార్య పెమ్మాడి దీనా(26)ను భర్త పెమ్మాడి నాని హత్య చేసాడు. దంపతులు గుత్తెనదీవికి చెందిన వీరు గత నాలుగు నెలలగా బల్లవారి వీధిలో అద్దెకు దిగారు. గత కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు నడుస్తోంది. దీనా వంటిపై తీవ్ర గాయాలను పోలీసులు గుర్తించారు. మృతదేహాన్ని యానాం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ భద్రపరచారు. భర్త నాని పరారీలో వున్నాడు. యానాం ఎస్పీ వరదరాజన్ సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

### రోడ్లకోసం రోడ్డెక్కిన తాండూరు ప్రజలు

వికారాబాద్ తాండూర్ పట్టణంలోని విలేమోన్ చౌరస్తాలో రోడ్డుపై తాండూర్ ప్రజలు బైఠాయించి నిరసన తెలిపారు. నిన్న చేవెళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదం నేపథ్యంలో ధర్నా కు దిగారు. కలెక్టర్ రావాలంటూ నినాదాలు చేసారు. తాండూర్ .. హైదరాబాద్ రోడ్లను బాగు చేయాలంటూ డిమాండ్ చేసారు. ఈ నేపధ్యంలో వాహనాలు రోడ్లపై నిలిచిపోయాయి. నిరసనలో పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు..ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2023 ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు విస్తరణకు అవసరమైన నిధులను మంజూరు చేసినప్పటికీ, ఎన్నికల అనంతరం కోర్టులో ఉన్న కేసులపై స్పందించకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేసిందని ఆయన విమర్శించారు.ప్రజల ప్రాణ భద్రతను పరిగణనలోకి తీసుకొని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకొని మళ్లీ ఎలాంటి ప్రమాదాలు జరగకముందే రోడ్ విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని పైలెట్ రోహిత్ రెడ్డి డిమాండ్ చేశారు.

## డివైడర్ ను ఢీకొన్న కారు వృద్ద దంపతులకు గాయాలు

సికింద్రాబాద్ మారేడుపల్లి లో రహదారి ప్రమాదం చోటు చేసుకుంది. వైద్య పరీక్షల నిమిత్తం కారులో ఆసుపత్రికి వెళ్తున్న వృద్ధ దంపతుల కారు ఒక్కసారిగా అదుపుతప్పి డివైడర్ ను ఢీ కొట్టింది. మహేంద్ర హిల్స్ కు చెందిన మారుతి, జయలక్ష్మి దంపతులు ఓ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్య పరీక్షల కోసం సికింద్రాబాద్ కు బయలుదేరారు. ఆహారం తీసుకోకుండా ఇంట్లో నుండి రావడంతో వాహనాన్ని నడుపుతున్న మారుతికి చక్కెర వచ్చి కళ్ళు తిరగడంతో బ్రేక్ వేయబోయి ఎక్స్ లెటర్ ను నొక్కడంతో ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో స్వల్ప గాయాలతో వృద్ధ దంపతులు బయటపడినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు. వెంటనే డివైడర్ను ఢీ కొట్టిన కారును రహదారిపై నుండి తప్పించి వారిని సురక్షితంగా ఆసుపత్రికి పంపినట్లు తెలిపారు. వాహనం నడుపుతుండగా కళ్ళు తిరగడంతోనే ఏం చేయాలో అర్థం కాని పరిస్థితులో ప్రమాదం జరిగిందని మారుతి చెప్పారు.

### జగన్ కాన్వాయ్ లో వాహనాల ఢీ

విజయవాడ వైసీపీ అధినేత జగన్ పర్యటనలో అపశ్రుతి చోటు చేసుకుంది. కృష్ణా జిల్లా ఉయ్యూరు మండలం గండి గుంట వద్ద జగన్ కాన్వాయ్లోని వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నా యి. ఈ క్రమంలో పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. దాంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

### నోటి, గర్భాశయ అనుమానిత క్యాన్సర్ కేసులు గుర్తించాలి

సి.బెళగల్ గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక ఆరోగ్య అధికారులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు సహకారంతో ప్రతిరోజు అంటువ్యాధులు కానీ సర్వేను (ఎన్సిడి 4.0) నిర్వహించాలని జిల్లా అసంక్రమిత వ్యాధుల కార్యనిర్వహణాధికారి డాక్టర్ ఎన్. మహేశ్వర ప్రసాద్ తెలిపారు. మంగళవారం సి.బెళగల్ మండలం పోలకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ఆశా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, మెప్మా సిబ్బంది సహకారంతో ప్రతిరోజు ఎన్సిడి సర్వే ను నాణ్యతతో స్క్రీనింగ్ నిర్వహించాలని తెలిపారు. స్క్రీనింగ్ చేసిన వారిలో నోటి, రొమ్ము మరియు గర్భాశయ అనుమానిత క్యాన్సర్ కేసులను గుర్తించాలని, సర్వే నాణ్యతతో నిర్వహించి లక్షణాలను జాగ్రత్తగా అడిగి, అనుమానత కేసులను నమోదు చేయాలని తెలిపారు. ఎన్సిడి సర్వే ను రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ , కర్నూలు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి వారానికి ఒకసారి సర్వే పురోగతిని సమీక్షిస్తారని తెలిపారు. అనంతరం ఉమ్మడి ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ ఫ్లోరోసిస్ నియంత్రణలో భాగంగా మండల పరిషత్ పాఠశాలలో మూడవ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు, గ్రామ ప్రజలకు ఫ్లోరోసిస్ వ్యాధులపై ప్రతి సంవత్సరం స్క్రీనింగ్ నిర్వహించాలని ఆరోగ్య కార్యకర్తలకు, సామాజిక ఆరోగ్య అధికారులకు తెలిపారు. గ్రామంలో ఫ్లోరోసిస్ అనుమానిత కేసులు ఉంటే వారికి వైద్య నిర్వాహణ తరపున కాల్షియం, విటమిన్ సి మరియు మల్టీ విటమిన్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేయాలని, ఫ్లోరిసిస్ వ్యాధిని మినరల్ వాటర్ తాగడం వలన, కాల్షియం ఉన్న పాలు, అలా పదార్థాలు, ఒక కూరలు, రాగులను పుల్లటి పండ్లను తినడం వల్ల ఫ్లోరోసిస్ తగ్గుతుందని పోలకల్ ప్రాథమిక వైద్యాధికారి శ్రావణి తెలిపారు.

## బైక్ నడుపుతున్న మైనర్ బాలుడికి "క్లాస్ ఇచ్చిన ఆర్డీఓ కె.మాధురి

ఎన్టీఆర్ జిల్లా ఆర్డీవో కె మాధురి బైక్ నడుపుతున్న మైనర్ బాలుడిని మందలించారు. తిరువూరు ఆర్డీఓ మాధురి కు బైక్ వేగంగా నడుపుతూ తోటమూల గ్రామంలో అమెకు బాలుడు తారస పడ్డాడు. వెంటనే తనకారు ఆపి బాలుడి వివరాలు సేకరించి మైనర్లు వాహనాలు నడపడం వలన జరిగే పరిమాణాలు వివరించారు. తెలిసి తెలియని డ్రైవింగ్ తో జరిగే మైనర్ ప్రమాదాలను సూచించారు. వెంటనే తల్లితండ్రులకు పిలిచి కౌన్సిలింగ్ ఇవ్వాలని తహసిల్దార్ ను ఆదేశించారు. అదే విధంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు మైనర్ల వాహనాల ఇవ్వడం వలన జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించాలన్నారు.

# సర్వే ల్యాండ్ శాఖ కార్యకలాపాలపై కలెక్టర్ సమీక్ష



సిద్దిపేట జిల్లా మరియు మండల సర్వే ల్యాండ్ శాఖ సంబంధించిన కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతీ అప్లికేషన్లు డిస్పోజల్ లో సర్వే అధికారుల పాత్ర కీలకం అని తెలిపారు. ఎఫ్ లైన్ పిటిషన్, ఆపిల్స్, డి మార్కెటింగ్ లు, ప్రజావాణి అప్లికేషన్స్ డిస్పోసెల్ ప్రక్రియ గూర్చి ఆరా తీసి గత కొంత కాలంగా పెండింగ్ పిటిషన్లు ఒక ప్రణాళిక ప్రకారం ఫీల్డ్ వెరిఫై చేసి యుద్ధ ప్రాతిపదకన డిస్పోసెల్ చెయ్యాలని ఆదేశించారు. ప్రతి నెల మండల సర్వేయర్ లు ఆయా తహసిల్దార్ కు టూర్ డైరీ లు సమర్పించాలనీ తెలిపారు. టిజిఐఐసి వాళ్లకు అందించిన ల్యాండ్ సర్వేయర్ శాఖలో పెండింగ్ అప్లికేషన్ డిస్పోసెల్ చేయాలి. గతంలోని జిల్లాకు సంబంధించిన సర్వే రికార్డులు అన్ని సేకరించుకుని భద్ర పరచుకోవాలనీ సర్వేల్యాండ్ ఏడి వినయ్ కుమార్ ను ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన అప్లికేషన్స్ ఫీల్డ్ వెరిఫై చేసి డిస్పోజల్ చెయ్యాలని తెలిపారు. కొత్తగా ఎంపికైన లైసెన్స్ సర్వేయర్ లను ఫీల్డ్ విసిట్ చేయించాలని మండల సర్వే అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. సర్వే శాఖపైన ఉన్న అపోహలు అన్ని తొలగిస్తూ శ్రద్ధగా ప్రతి అధికారి విధులు సక్రమంగా నిర్వహించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని సర్వే శాఖలో పెండింగ్ అప్లికేషన్లు డిసెంబర్ లోపు డిస్పోజల్ చెయ్యాలని ఆదేశించారు.

# ఆన్లైన్ బెట్టింగ్కు కానిస్టేబుల్ బలి సీపీ సజ్జనార్ వ్యాఖ్యలు



హైదరాబాద్ ఆన్లైన్ బెట్టింగ్కు కానిస్టేబుల్ ఆత్మహత్య ఘటనపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పందించారు. సంగారెడ్డి పీఎస్ లో విధులు నిర్వహిస్తున్న కొఠారి సందీప్ కుమార్ అనే కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్న సంగతి తెలిసిందే. సందీప్ ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్కు అలవాటుపడి నష్టం రావడంతో ఆత్మహత్య చేసున్నట్టు తెలుస్తోంది. కాగా ఈ ఘటనపై సీపీ సజ్జనార్ స్పందించారు. ఆన్లైన్ బెట్టింగ్ పై నలుగురికి అవగాహన కల్పించాల్సిన కానిస్టేబులే, దానికే వ్యసనపరుడై ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని అన్నారు. జీవితంలో ఒడిదొడుకులు సహజమని సమస్యకు ఆత్మహత్య పరిష్కారం కాదని తెలిపారు.

## తుళ్లూరు డీఎస్పీ కార్యాలయం ప్రారంభించిన హోంమంత్రి అనిత

అమరావతి హోం మంత్రి అనిత మంగళవారం నాడు తుళ్లూరు డీఎస్పీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ రైతుల త్యాగంతోనే రాజధాని నిర్మాణం జరుగుతోంది.. కేంద్ర సహకారంతో అమరావతి నిర్మాణం పూర్తిచేస్తాం. పోలీసులకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తాం.. పోలీసుల ఆరోగ్యానికి, భద్రతకు ప్రాధాన్యత ఇస్తాం. ప్రతిపక్షాల ఆరోపణలను ధీటుగా ఎదుర్కొంటాం.. పోలీసులపై తప్పుడు ప్రచారం చేయడం తగదు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులను సహించం.. పోలీసులకు నూతన సాంకేతిక పరిజ్ఞానం అందిస్తాం. 6,100 పోస్టులను భర్తీ చేస్తున్నామని అన్నారు.

## కారంపూడి వీరుల ఉత్సవాలను అధికారులు, ప్రజప్రతినిధులు, నాయకులు, ఆచారవంతుల సమన్వయంతో విజయవంతం చేయాలి

### గురజాలలో జరిగిన పల్నాటి ఉత్సవాల సమీక్షా సమావేశంలో ఆర్డిఓ వి. మురళికృష్ణ



కారంపూడి, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి వీరుల ఉత్సవాలను అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఆచారవంతుల సమన్వయంతో వీరుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని గురజాల రెవెన్యూ డివిజన్ అధికారి వి. మురళికృష్ణ అన్నారు. మంగళవారం గురజాలలోని ఆర్డిఓ కార్యాలయంలో నిర్వహించిన పల్నాటి వీరుల ఉత్సవాల ఏర్పాటు పై అధికారులు, ప్రజాప్రతినిధులతో జరిగిన సమీక్షా సమావేశం ఆర్డిఓ వి. మురళికృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆర్డిఓ మురళికృష్ణ మాట్లాడుతూ, ఈనెల 19 నుండి 23వ తేదీ వరకు జరిగే కారంపూడి వీరుల ఉత్సవాల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన కోరారు. అలాగే ఐదు రోజులు పాటు జరిగే ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా చూడాలంటూ అధికారులు, ప్రజాప్రతినిధులను ఈ సందర్భంగా అయన సూచించారు. అలాగే పోలీసువారు ఐదు రోజులపాటు జరిగే ఉత్సవాలకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వీరుల ఉత్సవాలకు వచ్చే భక్తులందరికీ సౌకర్యలు కల్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆర్డిఓ అధికారులను కోరారు. ముఖ్యంగా పారిశుద్ధ్య పనులపై పంచాయతీ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అంటువ్యాధులు ప్రాబలకుండా పంచాయతీ, హెల్త్ శాఖ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. శ్రీ సిమెంట్స్, శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం పల్నాటి ఉత్సవాలలో భాగస్వామ్యమై అధికారులకు సహకరించాలని ఈ సందర్భంగా ఆర్డిఓ వారిని కోరారు. ఈ సమీక్షా సమావేశంలో గురజాల ఇంచార్జి డిఎస్పి వెంకటరమణ, కారంపూడి తహసీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, కారంపూడి సిఐ టివి. శ్రీనివాసరావు, ఎంపీడిఓ గంట. శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ ఎంపీడిఓ కాసిన్య నాయక్, పిఠాధిపతి తరుణ్ చెన్నకేశవ్, పల్నాడు విరచారపీఠం నిర్వాహకులు బొగ్గవరపు. విజయ్ కుమార్, మండలలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, కారంపూడి, పేటసన్నేగండ్ల గ్రామాల, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, శ్రీ సిమెంట్స్, శ్రీ చక్ర సిమెంట్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## డీఎస్సీకి ఎంపికైన సచివాలయ ఉద్యోగులను తక్షణం రిలీవ్ చేయాలి.

డీఎస్సీకి ఎంపికైన సచివాలయ ఉద్యోగులను తక్షణం రిలీవ్ చేయాలి.

**–జిల్లా కలెక్టర్ కు యుటిఎఫ్ కడప జిల్లా శాఖ వినతి**



బద్వేలు మెగా డీఎస్సీ-2025 కు ఎంపికైన సచివాలయ ఉద్యోగులను తక్షణమే రిలీవ్ చేయుటకు చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ కడప జిల్లా శాఖ జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేసింది. సోమవారం సాయంత్రం కడపలోని జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా రెవెన్యూ అధికారి ఎం.విశ్వేశ్వర నాయుడును కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్ బాబు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పలువురు గ్రామ సచివాలయాలలో పంచాయితీ కార్యదర్శులుగా, వార్డ్ వెల్ఫేర్ అధికారులుగా పనిచేస్తూ మెగా డీఎస్సీ-2025 లో ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికయ్యారన్నారు.వారు ఉపాధ్యాయులుగా నియామకం పొంది నెల రోజులైనప్పటికీ సంబంధిత అధికారులు రిలీవింగ్ ఆర్డర్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. మెగా డీఎస్సీలో ఎంపికైన సచివాలయ ఉద్యోగులు ఉపాధ్యాయ నియామక పరీక్ష రాయకమునుపే నిబంధనల మేరకు సంబంధిత శాఖధిపతికి అనుమతి కొరకు దరఖాస్తు చేసుకుని, వారి అనుమతి పొందిన తర్వాతనే మెగా డీఎస్సీ పోటీ పరీక్షల్లో పాల్గొన్నారు. మెగా డీఎస్సీలో ర్యాంకులు సాధించి ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారన్నారు. ఉపాధ్యాయులుగా ఎంపికైన వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం2025 అక్టోబర్ 3 వ తేదీ నుండి 10వ తేదీ వరకు 8 రోజులపాటు శిక్షణ కూడా నిర్వహించిందని పేర్కొన్నారు. శిక్షణకు హాజరయ్యే సందర్భంలో కూడా వారు పనిచేస్తున్న సచివాలయ పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారికి అక్టోబర్ 2వ తేదీ తమను రిలీవ్ చేయాలని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారన్నారు. ఎంపీడీవోల ద్వారా కవరింగ్ లెటర్స్ తీసుకొని జిల్లా పంచాయతీ అధికారికి ఇచ్చారన్నారు. అయితే జిల్లా పంచాయతీ అధికారి జిల్లా కలెక్టర్ వారి దృష్టికి తీసుకొని వెళ్లి, వారి ఆదేశాల మేరకు రిలీవింగ్ ఆర్డర్స్ ఇస్తామని చెప్పారని తెలిపారు. కానీ ఇంతవరకు దానిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.దీంతో రిలీవింగ్ ఉత్తర్వులు రానందువల్ల గతంలో వారు పని చేసిన మండల కార్యాలయ అధికారులు అక్టోబర్ నెలకు సంబంధించి ఎన్ని రోజులకు జీతభత్యం చెల్లించవలెనో స్పష్టంగా తెలియదని పేర్కొంటూ వారు పనిచేసిన కాలానికి జీతాలు చెల్లించలేదన్నారు.అలాగే కొంతమందికి అరియర్ బిల్స్ కూడా పెండింగ్లో ఉన్నవని తెలియజేశారు. దీంతో సచివాలయ ఉద్యోగులుగా పనిచేస్తూ డీఎస్సీలో ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. వీరి సమస్యను తక్షణం పరిష్కరించేందుకు, వారికి రిలీవ్ ఉత్తర్వులు ఇప్పించేందుకు జిల్లా కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. .ఈ కార్యక్రమంలో జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు జిల్లా కార్యదర్శి ఎస్.ఏజాస్ అహ్మద్, జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తుల చంద్రశేఖర్, గాజులపల్లి గోపీనాథ్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# జిన్నింగ్ మిల్లర్లు లేవనెత్తిన డిమాండ్స్ ను సీసీఐ సిఎండి కి వివరించిన మంత్రి తుమ్మల

**– రైతులు, ప్రజాప్రతినిధుల విజప్తి మేరకు, మక్కల దిగుబడి అధికంగా ఉన్న నేపథ్యంలో కొనుగోలు పరిమితి ఎకరానికి 25 క్వింటాళ్లు పెంచి కొనుగోలు చేయాలని మార్క్ ఫెడ్ ఎండిని ఆదేశించిన మంత్రి తుమ్మల.**


**– ఎకరాకు 7 క్వింటాలు మాత్రమే పత్తి కొంటామనే నిబంధనను ఎత్తి వేయాలని, ఈ విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని సీసీఐ సిఎండి కి సూచించిన మంత్రి తుమ్మల**

**– తేమ శాతం స్లాట్ బుకింగ్ పై పత్తి రైతుల అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని సిఎండి దృష్టికి తీసుకెళ్లిన మంత్రి తుమ్మల**

**– రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రైతులకు భూసార పరీక్ష పత్రాలను పంపిణీ చేసిన మంత్రి తుమ్మల**

**– భూసార పరీక్ష చేయించుకోవడం ద్వారా భూమిలో పోషకాల శాతం తెలుస్తుంది – మంత్రి తుమ్మల**

**– రాష్ట్రవ్యాప్తంగా 1,55,000 భూసార పరీక్ష పత్రాల పంపిణీ**




ఈ సీజన్ లో మక్కల దిగుబడి ఎక్కువగా ఉంటుందని వ్యవసాయ శాఖ అంచనా వేయడంతో పాటు రైతులు, ప్రజా ప్రతినిధుల విజప్తి మేరకు మక్కల కొనుగోలు పరిమితిని ఎకరాకు18.5 క్వింటాళ్ల నుండి 25 క్వింటాళ్లకు పెంచాలని మార్క్ ఫెడ్ ఎండిని మంత్రి తుమ్మల ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా మక్కల కొనుగోలు కోసం 214 కొనుగోలు సెంటర్లు ప్రతిపాదించగా, 125 సెంటర్లు ప్రారంభించినట్లు తెలిపారు. మిగిలిన కొనుగోలు సెంటర్లను కూడా వెంటనే ప్రారంభించి, కొనుగోలు పరిమితిని 18.5 క్వింటాళ్ల నుండి 25 క్వింటాళ్లకు పెంచాలని అన్నారు. ఇప్పటివరకు 125 సెంటర్ల ద్వారా 23,131 మెట్రిక్ టన్నుల మక్కలను సేకరించినట్టు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం నుండి ఎలాంటి సహకారం అందకపోయిన, మార్కెట్ లో రైతుకు మద్దతు ధర లభించక పోవడంతో, మక్క రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వమే మక్కలను కొనుగోలు చేసేందుకు సిద్ధమయిందని ఈ సందర్భంగా మంత్రిగారు అన్నారు. మొత్తం 2500 కోట్ల ఖర్చుతో మక్కలను కొనేందుకు ఏర్పాట్లు చేసినట్లు మంత్రిగారు తెలియచేశారు.

జిన్నింగ్ మిల్లర్ల సమస్యలపై సీసీఐ సిఎండి లలిత్ కుమార్ గుప్తా తో ఫోన్ లో సంప్రదించిన మంత్రి తుమ్మల :

జిన్నింగ్ మిల్లర్ల సమస్యలు మరియు పత్తి కొనుగోళ్లలో ఎదురవుతున్న ఇబ్బందులపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు సీసీఐ సిఎండి శ్రీ లలిత్ కుమార్ గుప్తా గారితో ఈ రోజు ఫోన్ ద్వారా మాట్లాడారు.

కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (CCI) అవలంబిస్తున్న ఎల్1, ఎల్2, ఎల్3 అలాట్‌మెంట్ విధానం వలన కొనుగోళ్లు కొన్ని జిన్నింగ్ మిల్లులలో మాత్రమే జరుగుతున్నందున, అనేక జిన్నింగ్ మిల్లులు మూతపడే పరిస్థితులు నెలకొంటున్న దృష్ట్యా, అలాగే కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి కొనుగోళ్లలో ఎదురవుతున్న సాంకేతిక ఇబ్బందుల కారణంగా రైతులు మరియు మిల్లుదారులు ఇబ్బందులు పడుతున్నాయని తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు %జజ×% అధికారులకు తెలియజేసింది. ఈ సమస్యలు తక్షణమే పరిష్కరించబడకపోతే తేది 06-11-2025 గురువారం నుండి ప్రైవేట్ మరియు సిసిఐ పత్తి కొనుగోళ్లు నిరవధికంగా నిలిపివేయాలని నిర్ణయం తీసుకుంది.

ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ మరియు మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు సచివాలయంలో మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి గారు మాట్లాడుతూ %–% రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, రైతులు ఉత్పత్తి చేసిన పంటలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా కనీస మద్దతు ధర (MSP) వద్ద కొనుగోలు కార్యకలాపాలు సజావుగా సాగాలన్నారు.

అందుకోసం %జజ×% అవలంబిస్తున్న ఎల్1, ఎల్2, ఎల్3 అలాట్‌మెంట్ ఎత్తివేయాలని మరియు అన్ని నోటిఫైడ్ జిన్నింగ్ మిల్లులలో కొనుగోళ్లను రెండు రోజులలో ప్రారంభించాలని CCI CMD గారిని ఫోన్ ద్వారా మంత్రిగారు కోరారు. దీనికి CCI CMD సానుకూలంగా స్పందించారు.

అలాగే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు ప్రక్రియలు సవ్యంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి గారు తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి గారికి సూచించారు.

రైతులు తేమ శాతం మరియు స్లాట్ బుకింగ్ వంటి అంశాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని మంత్రి గారు సిఎండి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా తేమశాతం 12 కు పైగా ఉంటుందని, దీనిని సీసీఐ వారు కొనకపోవడంతో, రైతులకు బహిరంగ మార్కెట్లో మంచి ధర రాకపోవడంతో నష్టపోతున్నారని అన్నారు. రైతులు సంవత్సరమంతా శ్రమించి పత్తి పండిస్తారు. కేవలం తేమ శాతం కారణంగా వారి పత్తి కొనకుండా వారిని ఇబ్బందులకు గురి చేయవద్దని మంత్రి గారు స్పష్టం చేశారు.

ముఖ్యంగా "ఎకరాకు 7 క్వింటాల వరకు మాత్రమే కొనుగోలు" అనే పరిమితి అభ్యంతరకరమని, ఈ నిబంధనను ఎత్తివేయడం అత్యవసరమని పేర్కొన్నారు. ఈ అంశాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లి తగిన సవరణలు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి గారు సిఎండి గారిని కోరారు. సీసీఐ కొత్త నిబంధనలు మరియు జిన్నింగ్ మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కేంద్ర మంత్రులు శ్రీ బండి సంజయ్ గారు మరియు శ్రీ కిషన్ రెడ్డి గారు చొరవ తీసుకోవాలని మంత్రి గారు లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు. "రైతాంగానికి సహాయం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కూడా సానుకూల నిర్ణయాలు తీసుకుంటుందనే నమ్మకం నాకు ఉంది" అని మంత్రి గారు తెలిపారు.

భూసార పరీక్ష పత్రాల పంపిణీః

ప్రతి మంగళవారం నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా, ఈ రోజు జరిగిన రైతునేస్తం కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు soil health & fertility స్కీం కింద భూసార పరీక్ష పత్రాల పంపిణీ (soil health card) కార్యక్రమాన్ని ప్రారంభించారు. నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల నుండి వచ్చిన రైతులకు భూసార పరీక్ష పత్రాలను అందచేశారు.

ఈ సందర్భముగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి రైతు భూసార పరీక్ష చేయించుకోవడం వలన వారి భూములలో ఎంత శాతం పోషకాలు ఉన్నాయో తెలుస్తాయని, తద్వారా పంటల సాగుకు అనుకూలంగా ఎంత మోతాదులో ఎరువులు అవసరం అవుతుందో తెలుసుకునే వీలు కలుగుతుందని అన్నారు. భూసార పరీక్షలను చేయించుకోవడం ద్వారా ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన పెరిగి, ఎరువులపై రైతులు చేసే ఖర్చు తగ్గడమే కాకుండా భూమి యొక్క ఆరోగ్యం కూడా కాపాడినట్లు అవుతుందని తెలియజేసారు.

ఈ సంవత్సరానికి గాను జిల్లాకు ఒక మండలం చొప్పున మొత్తం 32 మండలాలకు చెందిన రైతులకు ఈ భూసార పరీక్ష పత్రాలను అందించడానికి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మొత్తం 155000 భూసార పరీక్ష పత్రాలను అందచేశామని, ఈ పత్రాలను ఉపయోగించుకొని 12 పారామీటర్స్ పైన మట్టి నమూనా పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు. భూసార పరీక్ష పత్ర ఫలితాల ద్వారా ఎరువులు వాడుకునే విధానం గురించి వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలు తెలియజేస్తారని అన్నారు.

అదే విధంగా సాటిలైట్ టెక్నాలజీ తో మట్టి పరీక్షలు చేసే కంపెనీలు తో ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్లు, అవి ఇంకా ప్రయోగ దశల్లో వున్నట్లు, ఆ టెక్నాలజీ అందుబాటులోకి రాగానే ఇక్కడ కూడా అదే పద్ధతిలో రాష్ట్ర మంతా ఒకే సారి మట్టి పరీక్షలు చేయించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని తెలియజేశారు.

అదే విధముగా నీటి వసతి కలిగిన ప్రతి రైతు వరి, పత్తి పంటల బదులు ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టాలని, ఈ పంటల ద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చని, ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం మొక్కలు, డ్రిప్, అంతర పంటల సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నదని, ఆయిల్ పామ్ లో అంతర పంటలుగా కోకో, మిరియాలు, వక్క, సాగు చేయడం వలన ఒకే భూమిలో ఎక్కువ రకాలైన పంటల సాగు చేసి, అధిక ఆదాయం పొందవచ్చునని తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డైరక్టర్ బి. గోపి, ఉద్యాన శాఖ డైరక్టర్ శ్రీమతి యాస్మిన్ బాషా, మార్కెటింగ్ శాఖ డైరక్టర్ శ్రీమతి లక్ష్మి బాయి, మరియు వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, మార్కెటింగ్ శాఖ ఉన్నత్తాధికారులు, రైతులు పాల్గొన్నారు.

## గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ ఈనెల 7న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాతవాహన యూనివర్సిటీ స్నాత్సకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీకిరణ్, నగర పాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, పోలీసు, వైద్య, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. గవర్నర్ పర్యటనలో ప్రోటోకాల్ పాటిస్తూ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బందోబస్తు కార్యక్రమాలకు సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను మెడికల్ టీం, 108,104 ,ప్రత్యేక డాక్టర్ల బృందం ఏర్పాటు చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, అలాగే డయాస్ ఇతర ఏర్పాట్లు ఆర్అండ్ బీ అధికారులు చూడాలని , తాగునీరు, శానిటేషన్, ఫాగింగ్ వంటి ఏర్పాట్లు చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు .ఈ సందర్భంగా ఏర్పాటు చేసే స్టాళ్లు, సాసృతిక కార్యక్రమాల గురించి పలు సూచనలు చేశారు.యూనివర్సిటీలో పూర్తిస్థాయిలో భద్రత ఉంటుందని..ఐడెంటిటీ కార్డులు ఉన్నవారిని మాత్రమే లోని కి అనుమతి ఇస్తామని గేటు వద్ద తనిఖీ కోసం యూనివర్సిటీ తరఫున సిబ్బందిని ఏర్పాటు చేయాలని కోరారు. గవర్నర్ కార్యక్రమానికి హాజరయ్యే వారి పేర్ల జాబితాను ముందే సమర్పించాలన్నారు. యూనివర్సిటీ వీసీ ఉమేష్ కుమార్ మాట్లాడారు. ఈనెల 7న ఉదయం శాతవాహన యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ముఖ్య అతిథిగా గవర్నర్ పాల్గొంటారన్నారు. ఉదయం 10 గంటల వరకు చేరుకుంటారన్నారు. మరో అతిథి ప్రొఫెసర్ బీ.జే రావు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు గోల్డ్ మెడల్, పీహెచ్ డీ పట్టాలు ప్రదానం చేస్తారన్నారు. అనంతరం గవర్నర్ ప్రసంగం ఉంటుందన్నారు. పలు కార్యక్రమాల అనంతరం సెమినార్ హాల్ ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో డీఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, డిసిపి వెంకటరామిరెడ్డి, ఏసీపీలు పోలీసు, వైద్య, విద్య , రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్ తదితర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నిర్దిష్టమైన లక్ష్యం, ప్రణాళిక, స్ఫూర్తివంతమైన ఆలోచనలతో దేన్నైనా సాధించగలం

**ఆర్మీ మేజర్ కందుకూరి భరత్ వంశీ**

జగిత్యాల :చదువుతోపాటు నిర్దిష్టమైన లక్ష్యం, ప్రణాళిక, స్ఫూర్తివంతమైన ఆలోచనలు ఉన్నప్పుడు దేన్నైనా సాధించగలమని, అదే ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని ఆర్మీ మేజర్ కందుకూరి భరత్ వంశీ అన్నారు. మంగళవారం జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల విద్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.విద్యాలయం ప్రిన్సిపల్ దుర్సెటి మంగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్మీ మేజర్ కందుకూరి భరత్ వంశీ తో పాటు ఆయన తండ్రి, మండల పంచాయతీ అధికారి కందుకూరి రవిబాబు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేజర్ భరత్ వంశీ మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల నుంచి నేర్చుకున్న అభ్యాసంతో పాటు చదువు, దాంతో భవిష్యత్తు వైపు ఒక నిర్మాణాత్మకమైన ప్రణాళిక, నిర్దిష్టమైన లక్ష్యం, స్ఫూర్తివంతమైన ఆలోచనలతో తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని అన్నారు.అంతేకాకుండా విద్యతో పాటు దేశం పట్ల అంకితమైన ప్రేమ, సంస్కృతి వైపు ఆలోచనలు ఉండాలన్నారు. అంతేకాకుండా దేశం కోసం పాటుపడే ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ విభాగాల పట్ల, ఆర్మీలో చేరడం పట్ల అవగాహన పెంచుకోవాలని అన్నారు. విద్యార్థి దశలోనే ఉన్నత భావాలను పెంచుకుంటూ, సెల్ఫ్ రెస్పెక్ట్ సెల్ఫ్ మోటివేషన్, సెల్ఫ్ ఇన్స్పిరేషన్ తో పాటు భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి లాంటి త్యాగధనులను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.

## తెలంగాణలో భయాందోళనకు గురిచేస్తున్న బస్సు ప్రమాదాలు

**×కరీంనగర్ జిల్లాలో మరో బస్సు ప్రమాదం..**

**×ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు**

**×నల్గొండ జిల్లాలో ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు**

**×తాండూరు వద్ద సిమెంట్ లారీని ఢీకొన్న కర్ణాటక ఆర్టీసి బస్సు**

హైదరాబాద్ నవంబర్ 4 ;తెలంగాణలో ఆర్టీసి బస్సు ప్రమాదాలు తీవ్ర భయాందోళనకు గురిచేస్తున్నాయి. రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల మండలం, మిర్జాగూడ గేటు సమీపంలో సోమవారం ఉదయం జరిగిన బస్సు ప్రమాదంలో 19మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన మరవకముందే రాష్ట్రంలో మరో రెండు బస్సులు ప్రమాదలు చోటుచేసుకున్నాయి. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట బ్రిడ్జ్ వద్ద ఆర్టీసి బస్సు ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 15 మంది ప్రయాణికులకు తీవ్రగాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స కోసం కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. మెట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు.. హైదరాబాద్ నుంచి కరీంనగర్ వెళ్తుండగా మంగళవారం తెల్లవారుజామున 5 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. కాగా నల్గొండ జిల్లా, వేములపల్లి మండలంలోని బుగ్గబావిగూడెం వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు ట్రాక్టర్‌ను ఢీకొట్టడంది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ లో ప్రయాణిస్తున్న నలుగురు కూలీలకు తీవ్ర గాయాలైనట్లు తెలుస్తోంది. కాగా వికారాబాద్ జిల్లా తాండూరు వద్ద మరో కర్ణాటక ఆర్టీసి బస్సుకు ప్రమాదం జరిగింది. కరణ్ కోట్ సమీపంలో ఎదురుగా వస్తున్న సిమెంట్ లారీని కర్ణాటక ఆర్టీసి బస్సు ఢీకొంది. గుల్బర్గా నుంచి తాండూరు వైపు వస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది.

## ప్రజా భద్రత విషయంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

కాకినాడ ప్రజల భద్రత, నేరాల నియంత్రణలో, శాంతిభద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల పాత్ర ఎనలేనిదని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయంలో కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సి.యస్.ఆర్ కింద 96 సీసీ కెమెరాలు, 94 హెల్మెట్స్ లను జిల్లా ఎస్పీకి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల భద్రతలో సీసీ కెమెరాల పాత్ర గుర్తించి, వాటిని ఏర్పాటు చేసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని కోరారు. పబ్లిక్, ప్రైవేటు స్థలాల్లో వాటి ఏర్పాటుతో దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా నియంత్రించవచ్చన్నారు. సీసీ కెమెరాల ఫుటేజీలతో కేసు దర్యాప్తు సులభం అవుతుందన్నారు. వ్యాపార కేంద్రాలు, పాఠశాలలు, విద్యాలయాలు, ఆసుపత్రులు, ముఖ్య కూడళ్లల్లో, అపార్టుమెంట్లు వద్ద ఏర్పాటు చేయడం వల్ల ప్రజల భద్రతకు భరోసా లభిస్తుందన్నారు.సీనియర్ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ కె. జగన్నాథన్ మాట్లాడారు. పోలీస్ శాఖ సీసీ కెమెరాలు, హెల్మెట్లు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ డి పిఓ మనిషా దేవరాజ్ పాటేల్,ఎస్. బి డి ఎస్ పి సత్యనారాయణ,సీనియర్ జనరల్ మేనేజర్ హెచ్ఆర్ పద్మనాభం, సాయి కృష్ణ చీఫ్ సెక్యూరిటీ ఆప్స్ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఏ.ఓ మల్లేష్ కుమార్

సి.బెళగల్ రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో 10 పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ అన్నారు. మంగళవారం సి.బెళగల్ రైతు సేవా కేంద్రం 2 పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ కుమార్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో పత్తి సాగు చేసినటువంటి రైతులు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అమ్మదలుచుకున్నవారు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రం ఇన్చార్జి వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ఒక ఎకరంనకు పది క్వింటాల ప్రకారం పత్తిని కొనుగోలు చేయడం జరుగుతుందని, అందులో భాగంగా నవంబర్ చివరి తేదీ లోపు 60 శాతం పత్తిని, డిసెంబర్ 1వ తేదీ నుండి మిగిలిన పత్తిని కొనుగోలు చేస్తారని రైతులకు తెలిపారు. పత్తికి మద్దతు ద్వారా 8010 నుండి 8100 రూపాయల వరకు ఉందని, పత్తిలో 8 నుండి 12 శాతం కన్నా తేమ ఎక్కువగా ఉన్నట్లయితే ఆ పత్తిని కొనుగోలు చేయడం జరగదని తెలిపారు. రైతులు కపాస్ కిసాన్ యాప్ నందు స్లాట్ బుక్ చేసుకునే అవకాశం ఉందని తెలిపారు. కావున స్లాట్ బుక్ చేసుకోవాల్సిన రైతులు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రం ఇన్చార్జిని సంప్రదించవలసిందిగా తెలిపారు.

# ఆదిలాబాద్ జిల్లా అన్ని రంగాల్లో ముందుండాలి

## జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**జిల్లా యువత చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు.

మంగళవారం స్థానిక జడ్పీ సమావేశ మందిరంలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాలు కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

కార్యక్రమంలో ముందుగా విద్యార్థులు, యువత, కళాకారులు ఆకర్షణీయమైన సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ఆదిలాబాద్ జిల్లా అన్ని రంగాల్లో ముందుండాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. విద్యార్థి దశలోనే మంచి మార్గంలో నడవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. అందుకే జిల్లాలో ఆరోగ్య పాఠశాల కార్యక్రమంను ప్రారంభించామని, ఆరోగ్యంగా ఉంటేనే విద్యలో, జీవితంలో విజయం సాధించవచ్చని అన్నారు. ఉన్నత విద్యాపరంగా విద్యార్థులు ఐఐటీ, నీట్, జెఈ లాంటి జాతీయ స్థాయి పోటీలకు సిద్ధం కావాలని సూచించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వంవారి స్టార్ 50, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ పథకాలు అమలులో ఉన్నాయని తెలిపారు. ఈ అవకాశాలను విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలు, సంప్రదాయ కళల పట్ల యువతకు అవగాహన కల్పించాలన్నారు. గుస్సాడీ నృత్యానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కళాకారులు పొందిన పద్మశ్రీ పురస్కారం మన గర్వకారణమని తెలిపారు. అలాగే మహువ లడ్డుకి ఇటీవల లభించిన జాతీయ స్థాయి గుర్తింపు, ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావన మన జిల్లాకు ప్రత్యేక గౌరవం తీసుకొచ్చాయని కలెక్టర్ గుర్తుచేశారు. మారుమూల ప్రాంతాల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ స్టాళ్లను కలెక్టర్ సందర్శించి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా బిసి సంక్షేమ అధికారి రాజలింగు, డివైఎస్ఓ శ్రీనివాస్, అధికారులు, విద్యార్థులు, యువత, పోషకులు, కవులు, కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా

## కొనుగోలు కేంద్రాలు



**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోళ్లపై జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో పత్తి కొనుగోళ్లు సజావుగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజార్షి షా తెలిపారు.

మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన సీసీఐ, జిన్నింగ్ మిల్లుల యజమానులు, మార్కెటింగ్, వ్యవసాయ, రవాణా, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో పత్తి కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోని జిన్నింగ్ మిల్లులు నవంబర్ 6వ తేదీ నుండి నిరవధికంగా మూసివేయనున్నట్లు తెలంగాణా కాటన్ జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ ప్రకటించిన నేపథ్యంలో, జిల్లా స్థాయిలో పరిస్థితులను సమీక్షించామని తెలిపారు. సీసీఐ వారు జిన్నింగ్ మిల్లులకు జాబ్ వర్క్ కేటాయింపును %ా1, ా%2 విధానంలో నిర్వహించడం పట్ల మిల్లుల యజమానులు అభ్యంతరం వ్యక్తం చేశారని, ఈ అంశంపై జిల్లా స్థాయి కమిటీ చర్చించి అభిప్రాయాలను రాష్ట్ర స్థాయికి నివేదించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ముంబాయి) స్థాయిలో తీసుకునే తుది నిర్ణయం ప్రకారం పత్తి కొనుగోళ్లు కొనసాగుతాయని తెలిపారు. రైతుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని కొనుగో లు ప్రక్రియ ఎటువంటి అంతరాయం లేకుండా జరిగేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే సీసీఐ వారు నవంబర్ 3వ తేదీ నుండి ఎకరాకు పత్తి కొనుగోలు పరిమితిని 11.74 క్వింటాళ్ల నుంచి 7 క్వింటాళ్లకు తగ్గించినట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి మార్కెటింగ్ శాఖ నిర్ణయం వచ్చిన తరువాత, సాఫ్ట్‌వేర్‌లో ఎకరానికి 7 క్వింటాళ్లకు మించి దిగుబడి ఉన్న రైతుల పత్తి కొనుగోళ్లు సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారి (%ూజుూ%) ధృవీకరణతోనే అనుమతిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని పత్తి మార్కెట్‌యార్డుల్లో కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని, తగిన రవాణా, అగ్నిమాపక, భద్రతా చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రైతులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా కొనుగోలు కేంద్రాల వద్ద తాగునీరు, విశ్రాంతి ఏర్పాట్లు, పారదర్శకతకు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, అదనపు ఎస్పీ సురేందర్ రావు, మార్కెటింగ్ అధికారి గజానన్, జిన్నింగ్ మిల్లుల యజమానులు, అధికారులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా యువజన ఉత్సవాలు విజయవంతం










**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం, నవంబర్ 4:**జిల్లా యువజన మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు%-%2026 ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా పరిధిలోని వివిధ ప్రభుత్వ విద్యాసంస్థల నుంచి సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పెయింటింగ్, కవితా రచన, కథ రచన, సైన్స్ మేళా, ఫోక్ డాన్స్, ఫోక్ సాంగ్ వంటి విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్లు అందజేశారు. ముఖ్య అతిథులుగా జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి హరిప్రియ, అదనపు కలెక్టర్ శ్రీమతి రాధిక గుప్తా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమాన్ని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి దామోదర్ రెడ్డి పర్యవేక్షించారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

## జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి రాధిక గుప్తా




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 4:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు బిట్స్ పిలాని సంయుక్తంగా ప్రగతి (ప్రోగ్రామ్ ఫర్ రూరల్ అడ్వాన్స్‌మెంట్ గ్రోత్ అండ్ ట్రాన్స్‌ఫర్మేషన్ త్రూ ఇన్నోవేషన్ సెంటర్) ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలోని 50 మంది ఔత్సాహిక మహిళలకు ఒకరోజు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించబడింది. మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి రాధిక గుప్తా మరియు బిట్స్ పిలాని డీన్ యోగీశ్వరి, జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది.




మహిళల కోసం ఏర్పాటు చేయబడిన ఈ శిక్షణ కార్యక్రమంలో, ప్రస్తుత సమాజంలో మహిళలు వ్యాపార అభివృద్ధిలో ఎదుర్కొంటున్న సవాళ్లు, వాటిని అధిగమించే మార్గాలు, బ్యాంకుల ద్వారా రుణాలు పొందే విధానం, మరియు పొందిన రుణాలను సద్వినియోగం చేసుకుంటూ విజయవంతమైన పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి అవసరమైన మెలకువలు వివరించబడ్డాయి. బిట్స్ పిలాని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ ఫైనాన్స్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి రాధిక గుప్తా మాట్లాడుతూ, జిల్లాలోని మహిళలందరూ మంచి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారు నిర్వహించే వ్యాపారానికి ఒక ప్రత్యేక బ్రాండింగ్ ఉండాలని, మరియు ఆ ఉత్పత్తులు మంచి నాణ్యతతో ఉండాలని ఉద్ఘాటించారు. వ్యాపార అభివృద్ధి ద్వారా సమాజానికి కూడా మేలు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలను జిల్లాలోని ఇతర మహిళలతో పంచుకొని వారికి కూడా మెలకువలు తెలియజేయాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ సాంబశివరావు, బిట్స్ డీన్ శ్రీమతి యోగేశ్వరి, డైరెక్టర్ సౌమ్య ముఖర్జీ, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ ఋషి కుమార్, ప్రొఫెసర్ సెంటర్ హెడ్ స్వాతి అలోక్, రిసోర్స్ పర్సన్ శ్రీ మహేష్ విశ్వనాథ్ (జనరల్ మేనేజర్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్), ఎస్.బి.ఐ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, డాక్టర్ వసుమతి (అసిస్టెంట్ ప్రొఫెసర్), ఎస్.బి.ఐ సుబ్రహ్మణ్యం, మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎకనామిక్స్ పూర్వ ఆర్.బి.ఐ ఆంధ్ర బ్యాంక్ నుండి నిపుణులు శిక్షణ అందించారు.

# నెత్తిన బోనంతో బద్ది పోచమ్మ ఆలయానికి బారులు తీరిన భక్తులు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన బద్దిపోచమ్మ ఆలయానికి మంగళవారం రోజున భక్తుల తాకిడి పెరిగింది. సోమవారం రోజున శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామిని దర్శనం చేసుకున్న భక్తులు ఆనవాయితీ ప్రకారం మంగళవారం రోజున బద్ది పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించడం సాంప్రదాయంగా వస్తుంది. అందులో భాగంగా భక్తులు వేకువజాము నుండి బద్దిపోచమ్మ అమ్మవారికి నైవేద్యం తయారు చేసుకొని నెత్తిన బోనంతో కుటుంబ సమేతంగా డప్పు చప్పుల మధ్య లయబద్ధంగా నృత్యాలు చేస్తూ భారీ ఊరేగింపుల మధ్య బద్ది పోచమ్మ ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించి భక్తులు తమ తమ మొక్కులను చెల్లించుకున్నారు. భక్తులు బోనాలు సమర్పించడానికి సుమారుగా రెండు గంటల సమయం పట్టింది. బద్ది పోచమ్మ ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ పరిసర ప్రాంతాలు సందడిగా మారినాయి. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేసినారు.

# వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి కోటి 80 లక్షలతో ఆధునిక పరికరాలు అందజేత.

## కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అపూర్వ సేవ.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** మంగళవారం రోజున వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో వైద్య సేవలకు కొత్త ఊపిరి పోసిన కరీంనగర్ పార్లమెంటు సభ్యుడు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్. వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రికి అత్యాధునిక వైద్య పరికరాలను ఆయన అందజేశారు. ఒక కోటి 80 లక్షల రూపాయల విలువైన పరికరాలు అందుబాటులోకి రావడంతో, ప్రజా వైద్య సేవల ప్రమాణం మరింత పెరుగు పడనుంది.

వేములవాడ ఆసుపత్రికి అందించిన ఆధునిక పరికరాలు.

ఈసీజీ యంత్రాలు బి2, మల్టీపార మానిటర్లుబి5, ఆపరేషన్ థియేటర్ పెద్ద ఆటో క్లేవ్‌బి1, దయా ధరణి యంత్రం బి1 డబుల్ డోమ్ ఎల్ఈడి ఓటి లైట్‌బి1, అనస్తీసియా వర్క్ స్టేషన్‌బి2, పిండ పర్యవేక్షణ పరికరాలుబి2, ఈ ఎన్ టి శస్త్ర చికిత్స మైక్రోస్కోప్‌బి1, మృత దేహ భద్రపరచు క్యాబినెట్‌బి1, ఎమర్జెన్సీ రికవరీ ట్రాలీలుబి2, 3 సీటర్ కుర్చీలు-20, ఈ ఎన్ టి హెడ్ లైట్‌బి1 చిరంజీవి పంపు యూనిట్లు బి3, తదితర పరికరాలు రోగులకు మేలు, వైద్య సేవలో నూతన దశ ప్రారంభం.

క్లినికల్ సక్షన్ ఆపరేటస్ బి35,

ఈ పరికరాల లభ్యతతో వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో సేవలు మరింత సమర్థవంతంగా మారనున్నాయి. ముఖ్యంగా ఆపరేషన్ థియేటర్, అత్యవసర విభాగం, మరియు ప్రసూతి సేవల విభాగాల్లో చికిత్స నాణ్యత గణనీయంగా పెరుగుతుందని వైద్య సిబ్బంది తెలిపారు.

స్థానిక ప్రజలు, రోగులు, మరియు వైద్యులు కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల ఆయన చూపిన చొరవను ప్రాంతీయ అభివృద్ధి దిశగా మరొక ముందడుగుగా పేర్కొన్నారు.

సాధారణ ప్రజలు ఆరోగ్యం కోసం, ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేయాలన్న బండి సంజయ్ సంకల్పం ఈ కార్యక్రమం తో స్పష్టమవుతుంది అని బిజెపి మాజీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాపరామకృష్ణ అభిప్రాయపడ్డారు.

## విద్యుత్ శాఖలో అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలి

## (వి ఈ డబ్ల్యూ )విద్యుత్ విలేజ్ వర్కర్లకు పాత సర్వీస్ కలపాలి



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 4 (ప్రజాబలం)** ఖమ్మం ప్రస్తుత లైన్ ఇన్స్పెక్టర్ (పాత విలేజ్ విద్యుత్ ఎలక్ట్రిసిటీ వర్కర్) కొర్లపాటి కోటేశ్వరరావు ఉద్యోగ విరమణ సభలో TGUEEU-CITU రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్ డిమాండ్ చేసినారు విద్యుత్ శాఖలో అతి తక్కువమంది ఉద్యోగులు ఉన్నారని మీరి అందరికీ పెన్షన్ జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు వి ఈ డబ్ల్యూ లు అనేక సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాల్లో విలేజ్ వర్కర్లు గా సేవలు చేశారని ,వారు ఇప్పుడు రిటైర్ అయిన తర్వాత ఎలాంటి పెన్షన్ మెడికల్ సౌకర్యాలు లేవని కానీ కొంతమంది విలేజ్ వర్కర్లుకు ఈ సౌకర్యాలు ఉన్నాయని ,ఒకే సంస్థలో పనిచేసే వారికి రెండు విధాలు ఉండటం అన్యాయమని 2004 వరకు ప్రభుత్వ సంస్థలలో పెన్షన్ అమలు చేశారని, అది కూడా తెలంగాణలో చేయ లేదని,కావున పాత విలేజ్ వర్కర్ల సర్వీసులను పరిగణలోకి తీసుకోవాలని అందరికీ పెన్షన్ ,మెడికల్ సౌకర్యాలు ఇవ్వాలని విలేజ్ వర్కర్లు రాష్ట్రం మొత్తం మీద అతి తక్కువ మంది ఉన్నారని వీరికి పెన్షన్ మెడికల్ సౌకర్యాలు అమలు చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ప్రసాద్ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గౌరవ డివిజనల్ ఇంజనీర్ ఎన్. రామారావు, గారు ఖమ్మం, ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించి దంపతులను సన్మానించినారు,అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్లు వై రమేష్ బాలాజీ రాందాస్, యాదగిరి కేటీపీఎస్ డి ఈ మంగీలాల్ లు ఐ ఎన్ టి యు సి 327 కంపెనీ నాయకులు యం. శ్రీనివాసరావు జిల్లా అధ్యక్షులు రవికుమార్ సత్యనారాయణ 1104 నాయకులు సీతారామయ్య,స్. వెంకటేశ్వర్లు ఎస్ వి ఖమ్మం మార్కెట్ చైర్మన్ వెంకటాయపాలెం మాజీ సర్పంచ్ పలువురు ప్రజా ప్రతినిధులు బంధువులు అధిక సంఖ్యలో విలేజ్ వర్కర్లు హాజరైనారు వీరిలో దొడ్డ వెంకటి వెంకటరావు షరీఫ్ మరిదాసు శ్రీనివాసరావు సత్తుపల్లి రూరల్ ఖమ్మం టౌన్ మధిర భద్రాద్రి కొత్తగూడెం నుండి హాజరైనారు ఈ సందర్భంగా విలేజ్ వర్కర్లు సంస్థలో పూర్వ ఏపీఎస్ఈబి లో ఎక్కువ కృషి చేసి సంస్థకి మంచి పేరు తెచ్చి పెట్టారని ,అందులో పని చేసిన కొర్లపాటి .కోటేశ్వరరావు పలు ప్రాంతాలలో పనిచేసి ప్రజల అధికారుల మన్న నలను పొందారని పేర్కొన్నారు చింతకాని విద్యుత్ ఏ ఈ శ్రీధర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నడిచినది చింతకాని స్టాఫ్ అందరు వీరి ఇరువురి దంపతు లను ఘనంగా సన్మానించినారు. యూనియన్ నాయకులు, స్థానిక విద్యుత్ సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు

## బీహార్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్స్ నడిపే వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు

## నిజమైన స్థానికుల లబ్ధిదారులకు మొండి చేయి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 4 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా,:** అందోల్– జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని, 6,వ,వార్డుకు చెందిన మ్యాతరి ఎల్లమ్మ, భర్త/ రాజయ్య, గత 50 సంవత్సరాల నుండి, కుమ్మరిగూడెం,గ్రామంలో నివసిస్తున్నారు, వారికి ఒక కొడుకు,కూతురు, ఇక్కడే పుట్టి పెరిగారు, కొడుకు పెళ్లి చేశాడు,ఇల్లులేక కిరాయి ఇంట్లో ఉంటున్నారు, గత (బిఆర్ఎస్ )ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదు, ఇప్పుడు ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంలో, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదు, అంటే మేము అర్హులం కామా, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అని చెప్పి, ఇల్లు ఉన్నవారికి ఇల్లు మంజూరు చేశారు, నాలాంటి ఇల్లు లేని నిరుపేదల పరిస్థితి ఏమిటి, ఏ ఒక్క అధికారి కూడా పట్టించుకోవడం లేదు, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఇల్లు ఇస్తామని చెప్పి, ఇప్పుడు ఇల్లు అడిగితే, చూద్దాంలే చేద్దాంలే అని, మాయమాటలు చెప్పుకుంటూ, తప్పించుకుంటున్నారు, రాబోయే మున్సిపల్ ఎలక్షన్లో, మా దగ్గరకు ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు, తగిన గుణపాఠం చెబుతామని రాజయ్య, తన ఆవేదన వ్యక్తపరిచారు..

## చినుకు పడితే రోడ్డు ఛిద్రమే

## అష్టకష్టాలు పడుతున్న వాహనదారులు పాదాచారులు

## పట్టించుకోని ప్రభుత్వ యంత్రాంగం







**వేములవాడ అక్టోబర్ -04 (ప్రజా బలం దినపత్రిక)** వేములవాడ పట్టణంలోని చెక్కపల్లి చౌరస్తా తెలంగాణ తల్లి విగ్రహం వద్దనుండి కోరుట్ల వెళ్ళే ప్రధాన రహదారిపై చినుకు పడితే చాలు రోడ్డు ఛిద్రమే అన్న చందంగా తయారయింది.ఈ రోడ్డున వెళ్ళే వాహనదారులు పాదాచారులు ఇబ్బందులకు గురవుతూ ప్రయాణాలు కొనసాగించాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ చెరువులను తలపించేలా రోడ్లకు ఇరువైపులా నీరు నిలిచి రోడ్డు దెబ్బతింటుంది. దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయాల్సిన ఆర్ అండ్ బి అధికారులు వాటి వైపు కన్నెత్తి చూడకపోవడంతో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బి అధికారులు స్పందించి పట్టణంలోని అంతర్గత రోడ్లకు మరమ్మత్తులు చేపట్టి, వాహనదారుల పాదాచారుల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నారు

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోఆర్డినేషన్ కమిటీ సమావేశం –

## కాంగ్రెస్ గెలుపు లక్ష్యంగా ఐక్యతా ప్రదర్శన.







**ప్రజాబలం:హైదరాబాద్:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ నవీన్ యాదవ్ ఘన విజయం సాధించేందుకు కీలకమైన కోఆర్డినేషన్ కమిటీ సమావేశం గాంధీ భవన్‌లో జరిగింది.కమిటీ చైర్ పర్సన్ హైదరాబాద్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, చైర్ పర్సన్ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించబడింది.

సమావేశంలో పాల్గొన్న కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు.

ఏడు, డివిజన్ల ఇంఛార్జిలు, చైర్మన్‌లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అందరూ ఏకమై "నవీన్ యాదవ్ గెలుపు – కాంగ్రెస్ గెలుపు" అనే ఏకైక లక్ష్యంతో కట్టుబడి పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌పై అపారమైన నమ్మకం ఉంచారు. ఈ నమ్మకాన్ని కాపాడుకుంటూ, ప్రతి డివిజన్‌లో సమన్వయంతో పనిచేసి, నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నదే మా సంకల్పం" అని స్పష్టం చేశారు.మాజీ ఎమ్మెల్యే శ్రీ అనిల్ మాట్లాడుతూ, "ప్రతి కార్యకర్తా, నాయకుడు ఒక్కొక్కరు ఒక్కో డివిజన్‌లో బూత్ లెవెల్ వరకు చురుకుగా పనిచేయాలి. ఐక్యత, సమన్వయం, క్రమశిక్షణ – ఇవే మన విజయ సూత్రాలు" అని పిలుపునిచ్చారు.

# నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉండాలి

### నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్

### నాయి బ్రాహ్మణుల ప్రతి షాపుకి రేట్ల పట్టిక, ఐడి కార్డులు పంపిణీ



**ఖమ్మం నవంబర్ 04 (ప్రజాబలం బ్యూరో)** తరతరాలుగా సమాజ సేవే లక్ష్యంగా కులవృత్తిని నమ్ముకుని పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక గుర్తింపు గౌరవం ఉండాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక నగర అధ్యక్షులు యలమందల జగదీష్ అన్నారు. ఖమ్మం నగరంతో పాటు ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని నాయి బ్రాహ్మణులకు తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన ఐడి కార్డులతో పాటు రేట్ల పట్టికను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ మాట్లాడుతూ.. నాయి బ్రాహ్మణులు తమ కులవృత్తిని కాపాడుకుంటూ సమాజంలో గౌరవంగా ఉండేందుకు ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనాదిగా వస్తున్న కులవృత్తిని సమాజ సేవలో భాగంగా జీవనోపాధి కొరకు మాత్రమే నాయి బ్రాహ్మణులు పనిచేస్తున్నారని



స్పష్టం చేశారు. కానీ ఆర్థిక సంపాదనే ధ్యేయంగా కొన్ని కార్పొరేట్ శక్తులు నాయి బ్రాహ్మణుల చేతుల్లో ఉన్నటువంటి కులవృత్తులను కొల్లగొట్టి, వ్యాపారం ఎవరైనా ఎక్కడైనా చేయవచ్చు అనే కుటిల బుద్ధితో వ్యాపారాలు చేసేందుకు ప్రయత్నం చేస్తున్నాయని వాటన్నింటినీ ఎదుర్కోవటానికి నాయి బ్రాహ్మణులు సిద్ధంగా ఉండాలని గుర్తు చేశారు. కార్పోరేట్ శక్తులు చేసేది వ్యాపార దృక్పథమే కానీ సమాజానికి మేలు చేసేదిగా ఉండదని, ప్రజలు కూడా గమనించాలని పేర్కొన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి కార్యాన్ని



కూడా స్వయాన ఇంటికి వెళ్లి సేవలు అందిస్తారని అందుకే నాయి బ్రాహ్మణులకు సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో ఉన్న నాయి బ్రాహ్మణ సోదరులందరికీ షాపు షాపుకి రేట్ల పట్టిక, షాపులలో పనిచేసే వారికి యలమందల జగదీష్ తన సొంత ఖర్చులతో ఏర్పాటుచేసిన సంఘ ఐడీ కార్డ్స్ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా నగర అధ్యక్షులు యలమందల జగదీష్ ను సంఘ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నంద్యాల నరసింహారావు, నగర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాసరావు, సంఘ సభ్యులు, నగర ఉపాధ్యక్షులు శ్రీరాముల విజయ్, నగర సహాయ కార్యదర్శి సురభి సందీప్, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి, వరంగల్ క్రాస్ రోడ్డు అధ్యక్షులు మాదాపూర్ సైదులు, ప్రధాన కార్యదర్శి శ్రీరాముల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## టిటిడి కళ్యాణ మండపంలో చేనేత హస్తకళ భారీ సేల్

### సుమారు నెలరోజుల పాటు జరుగుతున్నదని వెల్లడించడం నిర్వాహకులు







**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 4 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల టిటిడి దేవస్థానం పరిధిలో గల కళ్యాణ మండపంలో సుమారు నెలరోజుపాటుచేనేత హస్తకళ ప్రదర్శన మరియు అమ్మకాలు జరుగుతాయని నిరాహుకుడు వినోద్ తెలిపారు ఖమ్మం జిల్లాలో కని విరిగిన రీతిలో చేనేత ప్రదర్శన ఉంటుందని ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించు కోవాలని నిర్వాహకుడు తెలిపారు ఈ ప్రదర్శనలో పట్టు చీరలు ఫ్యాన్సీ చీరలు డిజైనర్ చీరలు పోచంపల్లి డ్రెస్ మెటీరియల్ చుడిదార్స్ హరియాన బెడ్ కవర్స్ క్యూస్షన్ కవర్స్ డోర్ కర్టెన్స్ ఒరిస్సా పెయింటింగ్ హ్యాండీ క్యాఫ్ట్ వస్తువులు సరసమైన ధరకులు లభించని నిర్వాహకులు తెలిపారు అంతేకాకుండా మసాలాలు ఫుడ్ ఐటమ్స్ కీ చైన్స్ లేడీస్ ఆర్మెట్స్ గృహోపకారా వస్తువులు లభించునని తెలిపారు ఈ కార్యక్రమంలో స్టాల్స్ నిర్వాకులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

– ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు బాపురావు

– ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే వజ్రోత్సవ సంబరాలు




**కరీంనగర్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 4**జర్నలిస్టు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్ డబ్ల్యూజె జాతీయ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు.ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్( ఐఎఫ్ డబ్ల్యూజె) 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ లోని ఫెడరేషన్ కార్యాలయంలో మంగళవారం వజ్రోత్సవ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ గత 75 సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలపై చేస్తున్న పోరాటాలను, సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ముందుగా జాతీయ అధ్యక్షుడు కామ్రేడ్ డాక్టర్ కె. విక్రమ్ రావుకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాపురావు మాట్లాడుతూ... ఐఎఫ్ డబ్ల్యూజే దేశంలోనే తొలి జర్నలిస్టు యూనియన్ అని 1950 అక్టోబర్ 28న ట్రేడ్ యూనియన్ గా ఏర్పడిందన్నారు. దేశవ్యాపితంగా 30 వేలకు పైగా జర్నలిస్టులు సభ్యులుగా ఉన్నారని తెలిపారు. దేశంలోనే 28 రాష్ట్రాల తో పాటు శ్రీలంక, నేపాల్, భూటాన్ లోని జర్నలిస్టుల సంఘాలతో సంబంధాలు కలిగి జర్నలిస్టుల సమస్యలపై అంతర్జాతీయ స్థాయిలో కూడా పోరాటాలు చేస్తున్నదని పేర్కొన్నారు. జర్నలిస్టుల శ్రేయస్సు కోసం ఐఎఫ్ డబ్ల్యూజె కొన్ని ప్రధాన డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వం పై ఒత్తిడి చేస్తూ వస్తున్నదన్నారు. అందులో ముఖ్యంగా జర్నలిస్ట్ ప్రొటెక్షన్ యాక్ట్ తక్షణం అమలు చేయాలి. జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలు అమలు చేయాలి. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలి. దేశవ్యాప్తంగా జర్నలిస్టుల ఐక్యతను కొనసాగిస్తూ కనీస వేతనం కోసం వేజ్ బోర్డు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో జర్నలిస్టులకు ప్రభుత్వం హెల్త్ కార్డులను అందించి అన్ని కార్పొరేట్ ప్రైవేట్ ఆసుపత్రులలో పని చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గత సంవత్సరంన్నర కాలంగా అక్రిడేషన్లను పొడిగించడం సరికాదన్నారు. వెంటనే నూతన అక్రిడిటేషన్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నరేందుల ప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు గాదె కరుణాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు,కొమ్ము గణేష్,సురేష్,సహాయ కార్యదర్శి కిరణ్, నాయకులు శంకర్ రెడ్డి, సతీష్,జీవన్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

### మంచిర్యాల డిసిపి భాస్కర్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 04** : ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మంచిర్యాల డిసిపి ఎగ్గిడి భాస్కర్ అన్నారు. లక్షెట్టిపేట పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనివాస గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమానికి డిసిపి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ... పోలీసులు పనిచేస్తున్నది ప్రజల రక్షణ కోసమే అని అన్నారు.నిత్యం మన ప్రాంతాల్లో వాహనాలపై వెళ్తున్న వారు వివిధ ప్రమాదాలకు గురై చనిపోతున్నారని అలా వాళ్లు చనిపోవడంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఇట్టి ప్రమాదాలకు కారణాలు కేవలం మనం ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడమే అన్న విషయం మనం ప్రతి ఒక్కరం గుర్తుంచుకోవాలని మనమే కాకుండా మన వాళ్లకు కూడా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన పెంచాలని అన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకూడదని ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పోలీసులు ప్రజల రక్షణ కోసం ప్రజల కుటుంబాల సంతోషం ఉండాలని ఎన్నో విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొన్ని ప్రమాదాల్లో గాయపడ్డ వాళ్లని చనిపోయిన వాళ్ళని చూస్తే మనసు చలించిపోతుందని అలాంటి ప్రమాదాలకు నిర్లక్ష్యం మనం రూల్స్ పాటించకపోవడం అన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్క డ్రైవర్ గాని ప్రతి ఒక్క వాహనదారుడు గాని తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.బైక్ నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని కారు నడిపి సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని స్కూల్ పిల్లలను జాగ్రత్తగా డ్రైవర్లు తీసుకుపోవడం చేయాలని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని రాష్ డ్రైవింగ్ నేరంగా భావించాలని అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ వాహన పత్రాలను సరిచూసుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే వాహనం నడపరాదన్నారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని వాహనదారులతో డ్రైవర్లతో ప్రమాణం చేయించారు. అనంతరం కొంతమందికి హెల్మెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ప్రకాష్, లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి,లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ ఎస్సై-2రామయ్య, దండేపల్లి ఎస్సై తహసియుద్దీన్, జన్నారం ఎస్సై అనూష తోపాటు పోలీస్ సిబ్బంది,రవాణా శాఖ అధికారులు, వాహనదారులు డ్రైవర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్ మెకానిక్ మృతి





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ నవంబర్ 04 :** మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట పట్టణంలోని ఆంధ్ర బోర్ కు చెందిన బైక్ మెకానిక్ ఎర్రోజుల సత్యనారాయణ అనే 50 సంవత్సరాల వ్యక్తి బాత్రూంలో కాలుజారిపడి మృతి చెందాడు.మృతుడు గత నెల 30వ తారీఖున ఇంట్లో బాత్రూంలోకి వెళ్ళగా బాత్రూంలో బీపీ ఎక్కువ అయి కాలుజారి బాత్రూంలో పడిపోగా కుటుంబ సభ్యులు గమనించి లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యుల పరీక్షించి తలలో బ్లడ్ క్లాట్ అయిందని వైద్యం కోసం కరీంనగర్ రిఫర్ చేయగా కుటుంబ సభ్యులు కరీంనగర్లోని ప్రతిమ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయించగా చికిత్స పొందుతూ ఈ రోజు ఉదయం చనిపోయాడు. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని అన్న ఎర్రోజుల శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు ఏఎస్ఐ సుధాకర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ తెలుపారు.

## మత్స్యకారులకు ఉపాధి కోసం చేప పిల్లల పంపిణీ

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 04** :మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండలం గుల్లకోట ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య,జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్,మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 380 చెరువులు/రిజర్వాయర్లు ఉన్నాయని,వీటిలో 369 సీజనల్ చెరువులలో 115.65 లక్షల 35-40 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలు,5 పేరినియల్,6 రిజర్వాయర్లలో 108.28 లక్షల 80- 100 మిల్లీమీటర్ల సైజు గల చేప పిల్లలను వదలడం కొరకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల నియోజకవర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడం జరుగుతుందని, 15 నుండి 20 రోజులలో కార్యక్రమాన్ని పూర్తిచేసే విధంగా రూట్ మ్యాప్ తయారుచేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గుల్లకోట ప్రాంతంలో మంగళవారం రోజున 24 లక్షల 42 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు.చేపలపై ఆధారపడిన మత్స్య సొసైటీలు, మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని,జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలను నడిపించేందుకు ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి,మార్చి 2026 నాటికి చేప పిల్లలు వృద్ధి చెందుతాయని, దాదాపు 1 వేయి మంది చేపలు పట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.అనంతరం గుల్లకోటలో లక్ష్మీ ప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని తెలిపారు. జిల్లాలో 345 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు,సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని,సన్న రకం వడ్లకు గత సంవత్సరం మాదిరిగా మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు.ప్రతి కొనుగోలు కేంద్రానికి 20 టార్పాలిన్ కవర్లను అందించడం జరిగిందని,ఎవరికైనా రానట్లయితే మార్కెటింగ్ అధికారుల సమన్వయంతో టార్పాలిన్ కవర్లను పొందాలని,అకాల వర్షాల నుండి ధాన్యం తడవకుండా కాపాడాలని తెలిపారు. ఒకవేళ ధాన్యం తడిచినట్లైతే వెంటనే తమకు సమాచారం అందించాలని, డ్రయ్యర్స్,క్లీనర్స్ సరిపడా అందుబాటులో ఉన్నాయని, వాటిని వినియోగించి ధాన్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని, కొనుగోలు కేంద్రాలలో త్రాగునీరు,నీడ మౌలిక వసతులు కల్పించడంతో పాటు ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు,ప్యాడి క్లీనర్లు,గోనె సంచులు, టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎండీ ఆరిఫ్, మండల అధ్యక్షుడు పింగిలి రమేష్,ఆర్ టి ఇ నెంబర్ అంకతి శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## సీఐ వేధింపులు.. మహిళ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం...

భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం పట్టణంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ అఖిల సీఐ జయశ్రీ వేధింపులు తట్టుకోలేక శుక్రవారం ఇంట్లో టాబ్లెట్లు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆసుపత్రికి తరలించగా చికిత్స అనంతరం కుటుంబీకులతో సీఐ తనను అంటరానివారిగా చూస్తున్నారని, తనతో మాట్లాడిన లేదా తాను ఎవరితోనైనా మాట్లాడిన బెదిరిస్తున్నారని ఆరోపించారు. దీంతో సోమవారం ఎక్సైజ్ ఆఫీస్ వద్ద ఆమె కుటుంబీకులు ధర్న చేపట్టారు..

# గడ్డి మందు తాగి హాస్టల్ విద్యార్థుల ఆత్మహత్యాయత్నం





హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 4 జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన జమ్మికుంట పట్టణంలో కలకలం రేకెత్తించింది. జమ్మికుంట పట్టణంలోని ఎస్వి పాఠశాల విద్యార్థులు హాస్టల్ లో ఉంటూ చదువుకుంటున్నారని అయితే విద్యార్థులు హాస్టల్ నుండి బయటికి వెళ్లి ధూమపానం సేవిస్తున్నారని సమాచారంతో సోమవారం ఉపాధ్యాయులు, రామ్ చరణ్ మరియు చరణ్ లను మందలించి వారి తల్లిదండ్రులు తీసుకురావాలని చెప్పారు. దీంతో భయపడిన విద్యార్థులు సోమవారం రాత్రి 12 గంటలకు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న స్కూల్ యాజమాన్యం హుటాహుటిన పట్టణంలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కు తరలించి విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారని సమాచారం. యాజమాన్యం నిర్లక్ష్యం వలన విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని విద్యార్థి సంఘాలు పాఠశాల ముందు బైఠాయించి నిరసన తెలిపారు.

# విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులుగా కట్ట నాగభూషణాచారి





హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి నవంబర్ 04, హుజురాబాద్ నియోజకవర్గం 2026-2028 సంవత్సరం నూతన విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక సమావేశము జమ్మికుంట చాణిక్య డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేశారు. జిల్లా వోపా ఎన్నికల అధికారిగా వేములవాడ మధుసూదనా చారి, ముఖ్య అతిథులుగా జిల్లా వోపా అధ్యక్షులు గద్దె సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి శంకరయ్య, గాలిపెల్లి బ్రహ్మాచారి, లింగన్నపేట సత్యం హాజరైనారు. ఈ సమావేశంలో వోపా హుజురాబాద్ నియోజకవర్గం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా అధ్యక్షులుగా కట్ట నాగభూషణాచారి, ప్రధాన కార్యదర్శిగా మునిగంటి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ విజయగిరి తులసిదాసు, ఉపాధ్యక్షులుగా, మామిడోజు సదానందచారి, తాటికొండ భద్రాచారి, కార్యదర్శులుగా వడ్లూరు సత్యనారాయణ, పెద్దప్యాట ఇందుమూర్తి, ఆర్థిక కార్యదర్శిగా శ్రీరంగు ప్రశాంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తాటికొండ శ్రీనివాస్, సలహాదారులుగా చిట్టిమల్ల మల్లికార్జున్, కట్ట రాజావీరాచారి, ప్రత్యేక ఆహ్వానితులుగా రాంపల్లి రాజయ్య, శ్రీరామోజు సందీప్, కార్యవర్గ సభ్యులుగా, మునిగంటి సుధాకర్, మామిడోజు సత్యనారాయణ, ముత్తోజు బిక్షపతి, కలికోట జయప్రకాష్, విజయగిరి ఈశ్వరయ్య, పెద్దప్యాట సతీష్, ముడుపు రాజేష్, వల్లముపట్ల ఈశ్వరయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హుజురాబాద్ వోపా నియోజకవర్గం అధ్యక్షులు కట్ట నాగభూషణ చారి మాట్లాడుతూ, నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్క సభ్యుడికి, జిల్లా నాయకులకు, అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# భక్తుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 04 : రెండవ అన్నవరంగా పేరుగాంచిన జిల్లాలోని దండేపల్లి మండలం గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం ఆలయ ఈ.ఓ.శ్రీనివాస్ తో కలిసి సత్యనారాయణ స్వామిని దర్శించుకుని కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో చేపట్టిన ఏర్పాటులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి దాదాపు 1 లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు బందోబస్తు,త్రాగునీరు, భారీకేడ్లు,ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తులకు అవసరమైన పూజా స్థలం, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. అనంతరం మండలంలోని ద్వారక గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో చేపట్టిన షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాలను సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజన నిర్వహణ, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పాఠశాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు ఉన్నందున విద్యార్థుల సంఖ్య పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ... పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలు,విద్యా బోధన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలుగకుండా పత్తి కొనుగోలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 04 : రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో అధికారులు,జిన్నింగ్ మిల్లుల యజమానులతో పత్తి కొనుగోలు ప్రక్రియ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియ రైతులకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వం సి సి ఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. 2025-26 సంవత్సరంలో మద్దతు ధర క్రింద సి.సి.ఐ. కు పత్తి విక్రయించేందుకు ప్రభుత్వం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ లో రైతులు తమ వివరాలు నమోదు చేసుకుని,పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈసారి ఎల్ 1,ఎల్ 2, ఎల్ 3 స్థాయిలలో స్లాట్ బుకింగ్ జరుగుతుందని,ఎల్ 1 లో 75 శాతం స్లాట్ బుకింగ్ తర్వాత ఎల్ 2 ఓపెన్ అవుతుందని, ఎల్ 2 లో 75 శాతం స్లాట్ బుకింగ్ తర్వాత ఎల్ 3 ఓపెన్ అవుతుందని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం,ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుండి పత్తి కొనుగోలు చేయాలని సూచించారు. లక్షెట్టిపేట,బెల్లంపల్లి/తాండూర్ ప్రాంతాలలో కొనుగోలు కేంద్రాలు త్వరగా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాల లోనికి అనుమతించకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ,జిల్లా మార్కెటింగ్ అధికారి షహబుద్దీన్,విద్యుత్ శాఖ అధికారి ఉత్తమ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బెంబేటి దేవన్న కు నివాళులర్పిస్తూ స్థూపం వద్ద సిపిఐ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు రెడ్డి మల్ల ప్రకాశం జెండా ఆవిష్కరణ



ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ నవంబర్ 04 : మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండలంలోని చందారం గ్రామంలోని భూమికోసం,భుక్తి కోసం,ఈ దేశ విముక్తి కోసం అసమాన త్యాగాలు చేసిన అమర యోధులకు వీరవనితలకు వినమ్రంగ విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ పిలుపులో భాగంగా నవంబర్ 1నుండి 9 వరకు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం రోజున సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో చెందారం గ్రామంలో కామ్రేడ్ బెంబేటి దేవన్న కు నివాళులర్పిస్తూ స్థూపం వద్ద సిపిఐ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రెడ్డి మల్ల ప్రకాశం జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఏ.లాల్ కుమార్ మాట్లాడుతూ...పీడిత ప్రజల కోసం అనేకమంది విప్లవకారులు తమ అ మూల్యమైన ప్రాణాలను త్యాగం చేసి,ఈ దేశంలో ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్రం రావాలని కలలుగన్న రాజ్యం కోసం ప్రజలను మమేకం చేస్తూ ప్రజలలో భాగస్వాములు అవుతూ,ప్రజల్లో నోట్లో నాలుకల్లా మెదలవలసిన బాధ్యత మన అందరి పైన ఉంది. ఈ రోజులో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కూడా ఒకే తాను గుడ్డలు. ఈ రోజులో ప్రజలు అనేక అవస్థలతో ఇబ్బంది పడుతున్న పరిస్థితి కనపడుతుంది. ఒకవైపు తుఫానుల వల్ల తడిసిన పంటలతో ఇబ్బంది పడతా ఉన్నారు,మరోవైపు ప్రభుత్వాలు మాటలతో కోటలు కడుతున్నారు. చేతలు మాత్రం గడప దాటటం లేదు. ఇలాంటి తరుణంలో విప్లవ కమ్యూనిస్టు ల పైన గురు తెరగని బాధ్యత ఉంటుంది. అమరవీరుని స్మరించడం అంటేనే పేద ప్రజల సమస్యల పరిష్కారంలో అగ్రభాగంలో నిలబడ్డప్పుడు మాత్రమే అమరవీరుల త్యాగాలను స్మరించిన వాళ్ళంఅవుతాము, త్యాగాలకు స్ఫూర్తితో ఈ దేశంలో స్వేచ్ఛ, స్వతంత్రం కోసం అందరం ఐక్యమైనప్పుడు మాత్రమే నిజమైన నివాలి అర్పిస్తున్న వాళ్ళమవుతామని తెలపడం జరిగింది.

ఇంకా ఈ కార్యక్రమంలో ఎ ఐ కెఎమ్ ఎస్ ఉపాధ్యక్షులు దొండ ప్రభాకర్,ఐఎఫ్ టి యు జిల్లా నాయకులు శంకరి సత్యం,అరుణోదయ జిల్లా నాయకులు రెబ్బనపల్లి కిష్టన్న, నాయకులు దేవ స్వామి,భూమయ్య, శారద,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# యువ ఉపాధ్యాయుడి కృషితో విద్యార్థికి బంగారు భవిష్యత్తు

## ప్రధానోపాధ్యాయులు బి,అశోక్



ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 04 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా,: వట్టిపల్లి మండలంలోని దరఖాస్తుపల్లి ప్రాథమిక పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థి మంతూరి కార్తీక్,(%ా/శీ% మంతూరి అంజయ్య,రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికై గర్వకారణంగా నిలిచాడు. మారుమూల గ్రామమైన దరఖాస్తుపల్లి నుండి మండల స్థాయిలో ప్రథమంగా ఎంపికైన కార్తీక్, ఆపై జిల్లా స్థాయిని దాటి రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబర్చాడు. దీంతో 2025%-%26 విద్యా సంవత్సరానికి హనుమకొండ, క్రీడా పాఠశాలలో సీటు సంపాదించాడు. ఈ విజయానికి యువ ఉపాధ్యాయుడు బి. అశోక్, నిరంతర శ్రద్ధ, కృషి ప్రధాన కారణమని గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, గ్రామ యువకులు ప్రశంసించారు.

మండల విద్యాధికారి రంజిత్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్ ప్రమాణాలు పెరుగుతున్నాయి. క్రీడా ప్రోత్సాహం కూడా సమానంగా అందుతోంది. అశోక్ , లత,మేడం చేసిన కృషి ప్రశంసనీయమైనదని అని అభినందించారు. గ్రామస్థులు విద్యార్థి కార్తీక్, విజయాన్ని సంబరంగా జరుపుకున్నారు. చిన్నారిలో ఉన్న ప్రతిభను గుర్తించి, దాన్ని తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల కృషి మరువరానిది అని పలువురు,అభిప్రాయపడ్డారు

# మంత్రి అజారుద్దీన్ కు శాఖల కేటాయింపు

హైదరాబాద్ఇటీవల మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అజారుద్దీన్ కు శాఖలు కేటాయించారు. మైనార్టీ వెల్ఫేర్ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ కేటాయించారు. ఇప్పటివరకు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో ఉంది. సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ అజారుద్దీన్ కు కేటాయించారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com